ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 14, 2002

11శా. స. VII స. వాల్యూం -- III నంబరు -- 4

శకసంవత్సరము - **1923**, ఫాల్గుణం - **23**

## THURSDAY, THE 14th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- III No. - 4**

23 - PHALGUN , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : పదహారవరోజు )**

**గురువారము, మార్చి 14, 2002**

**సభ ఉ. గం. 8.30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి స్టేట్‌మెంట్
(గౌ.ముఖ్యమంత్రిగారు 15.3.2002 నాడు 'గృహమిత్ర' పథకావన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా)

7. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యంత ప్రజాప్రాముఖ్యం గల విషయములు
1. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్షరర్లకు వేతనాలు చెల్లించకపోవడాన్ని గురించి
2. టెక్కలి పట్టణంలో ప్రధానమైన ప్రభుత్వ భూమి కబ్జాను గురించి.

8. 2002-2003వ సం .పు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) డిమాండ్స్‌పై చర్చ (ఆరవరోజు)
అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం
అభ్యర్థన నెం . XLVIII (48) – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XLVI (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ
అభ్యర్థన నెం . XLVII (47) – మధ్యతరహా నీటి పారుదల
అభ్యర్థన నెం . XLIX (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

------

## సభా కార్యక్రమము

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):– మేడమ్ మున్సిపాల్టీల్లో ఆస్థి పన్నును 300 పర్సెంట్ వరకు పెంచేశారు.....

శ్రీ ఎన్. దివాకర్‌రావు (లక్సెట్టిపేట):- ఒకవైపు మంచినీటి పన్ను, మరొక వైపు ఆస్థి పన్ను విపరీతంగా పెంచేస్తున్నారు. ......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు లేచి నిలబడి ఆస్థి పన్నును తగ్గించాలని డిమాండ్ చేయసాగారు)

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- మున్సిపాల్టీలకు మేము స్వయం ప్రతిపత్తి ఇస్తున్నామని చెబుతూనే పన్నులు పెంచమని మీరు కమీషనర్లను ఆదేశిస్తున్నారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- ఇంటి అద్దె కన్నా మూడింతలు పన్ను పెంచారమ్మా !

శ్రీ వి. వేంకటేశ్వరరావు (కొత్తగూడెం):- ఇంటి అద్దె కన్నా ఇంటి పన్ను ఎక్కువగా ఉంది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు **' మున్సిపాల్టీల్లో పెంచనున్న ఆస్థి పన్నును వెంటనే ఉపసంహరించుకోవాలి', ' పన్ను పెంపు కాదిది వెన్ను విరుపు '** అని వ్రాయబడిన ప్లేకార్డులను ప్రదర్శించారు )

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఒకవైపు స్థానిక సంస్థలకు స్వయం పరిపాలన అంటూ మరో వైపు ఆస్థి పన్నును 300 శాతం వరకు పెంచకపోతే కమీషనర్ల మీద చర్య తీసుకొంటామని ఆదేశిస్తున్నారు. దయచేసి ఇందులో ప్రభుత్వ జోక్యం వద్దు . వాళ్ల అవసరం మేరకు వాళ్లనే నిర్ణయం తీసుకోమనండి. ఇక్కడి నుండి ఆదేశాలు జారీ చేసి 300 పర్సెంట్ పెంచేయండి, మా ప్రభుత్వం దివాళా తీసింది, మేము మీకు సహాయం చేయమంటూ చెప్పడం భావ్యం కాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- ప్రభుత్వం మున్సిపాల్టీలకు విడుదల చేయవలసిన నిధులను వెంటనే విడుదల చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- ఫారూఖ్ సాబ్, మీ నంద్యాల మున్సిపాల్టీ సంగతేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- హౌజ్ నడుస్తున్నపుడు హౌజ్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి.

(కాంగ్రెస్ మరియు సి.పి.ఐ. ఎం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- రాజ్యాంగ సవరణల్ని మీరు నీరుగారుస్తున్నారు. మున్సిపాల్టీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని రాజ్యాంగం సూచించింది. అయినా కూడ ప్రభుత్వం జోక్యం చేసుకొని పన్నులు విపరీతంగా పెంచేయమని ఆదేశిస్తున్నది. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా .

శ్రీ నోముల నర్సింహయ్య :- హౌజ్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : - ఆస్థి పన్ను పెంచమంటూ ప్రభుత్వం మెమో నంబర్ 244/8/పిసి 1, 10-1-2002ను జారీ చేసింది.

( శ్రీ టి . జీవన్‌రెడ్డి గజిట్ నోటిఫికేషన్‌ను చూపించారు )

(శ్రీ గద్దె బాబూరావు నుండి అంతరాయం)

గరీబోడు చిన్న ఇల్లు కట్టుకుంటే, ఆ ఇల్లు అమ్మి, ఇంటి పన్ను కట్ట మని ప్రభుత్వం చెపుతున్నది. ప్రజల మీద 300 కోట్ల రూ.లు భారం వేస్తున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య :- తూర్పు గోదావరి జిల్లాలో 300 శాతం పెంచారు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- ఎన్నికల ముందు పన్నులు పెంచమని చెప్పి, ఎన్నికలయ్యాక పన్నులు పెంచే కార్యక్రమం తప్ప ఇంకొకటి లేదు.

( పెంచిన ఆస్థి పన్నును తగ్గించాలి, మున్సిపాల్టీల్లో ప్రభుత్వ జోక్యం తగ్గాలి, మున్సిపాల్టీల్లో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం ఉపసంహరించుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యులు నినాదాలిచ్చారు )

శ్రీ నోముల నర్సింహయ్య :- శాసనసభను పరిగణనలోకి తీసుకొని పన్నులు వేయాలి. ఈ ప్రభుత్వానికి శాసనసభ మీద నమ్మకం లేదు.

ఉ.8.40

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః- సదుపాయాలు లేకుండా పన్నులు పెంచారు.

శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ)ః- మేడమ్ స్పీకర్, తమరు జోక్యం చేసుకోవాలి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి ః- ఇది గాక మళ్లీ ప్రొఫెషనల్ టాక్సు. తోపుడు బండి పెట్టుకున్న వాడు కూడా వృత్తి పన్ను కట్టాలి. అమ్మా, మీకు మునిసిపాలిటీ ఉందా? ఉంటే తెలిసేది. మీకు మునిసిపాలిటీ లేదు.

(At that juncture the Members of the Congress Party raised slogans 'People want withdrawal')

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhar Reddy and others regarding indiscriminate hike in the property tax in all the Municipalities of the State and another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding indiscriminate hike in the property tax and other taxes in all the Municipalities of the State have been dis-allowed.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః- ముందు నేను చెప్పేది వినండి. దయచేసి వినండి. మీరు ఇంకొక ఫాంలో వస్తే పర్మిట్ చేస్తాను. అడ్మిట్ చేస్తాను. Please come in another form. I will admit.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః- రాదండీ.

మేడమ్ స్పీకర్ ః– ఎందుకు రాదండీ? నేను చెప్పాను కదా ఇంకొక ఫాంలో రండి అడ్మిట్ చేస్తాను. I will allow definitely.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు)ః– ఈ రోజు ఇవ్వండమ్మా.

( సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి, జి. చిన్నారెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, ఎన్. వరదరాజులురెడ్డి, జె. రామమోహనరావు, కె. వెంకటరెడ్డి తదితర కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి అందరూ గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ ః– రేపు అడ్మిట్ చేస్తాను. మీరు వినాలి. రెగ్యులర్ అజెండా ఉంది. నేను చెప్పేది వినరు.

(అంతరాయం)

ఒక్కరోజే కదా! ఈవాళే డిస్‌కషన్ అంటే ఎట్లా? రేపు నేను ఎలవ్ చేస్తాను. It is not correct. కూర్చోండి. జీవన్‌రెడ్డి గారూ, మీరు సీనియర్ మెంబర్. ఎట్లాగండీ? You cannot behave like that.

(పోడియం వద్దకు వెళ్లిన సభ్యులందరూ తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు, ఇతర మెంబర్సు ఎడ్జర్నుమెంటు మోషన్సు ఇచ్చారు. మాకు అభ్యంతరం లేదు. అయితే, రేపు పోస్టు చేస్తామన్నారు. ఇన్‌ఫర్మేషను గేదర్ చేయాలి. రేపు పోస్టు చేస్తే, We are ready to answer.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః– మూడు వందల కోట్ల భారం వేసి, మా వద్ద ఇన్ఫర్మేషను లేదంటే ఎట్లా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల)ః– మేడమ్ స్పీకర్...

మేడమ్ స్పీకర్ ః– రేపు ఎలవ్ చేస్తాను కదా? సబ్జెక్ట్‌లోకి వెడితే ఎట్లాగండీ?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా, I am not going into the subject. మంత్రి గారు జీరో అవర్ కాగానే రెడీ అన్నారు నాతో ఇప్పుడే. ఆ విషయం రామకృష్ణుడు గారికి తెలియదేమో. దయచేసి జీరో అవర్ కాగానే ఇవ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు ః– అధ్యక్షా, నాకు తెలుసా తెలియదా అన్నది కాదు పాయింటు. ఎడ్జర్నుమెంటు మోషన్సు డిసెలవ్ చేశారు. రేపటికి వేస్తామని అన్నారు. రేపటికి రెడీగా ఉంటాము. టైము కావాలి. ఈవేళ వేసి, ఈవేళే కావాలంటే ఎట్లా? It is not a good tradition. We are ready to answer tomorrow.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– రేపు జీరో అవర్ తర్వాత అర్ధగంట చర్చ. ఓ.కె.

MADAM SPEAKER: In the beginning itself I have told. Let us now go to Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## కందుకూరు నియోజక వర్గంలోని వి.ఆర్. కోట ఆనకట్ట పథకం క్రింద సప్లయి ఛానళ్లు

ప్రశ్న నెం. 147(4211)

సర్వశ్రీ డి. శివరాం(కందుకూరు), కె. కోటేశ్వరరావు(మధిర) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. కందుకూరు నియోజక వర్గంలోని వి.ఆర్. కోట ఆనకట్ట పథకం కింద అత్తాకోడళ్ల చెరువులు అనే రెండు చెరువులకు ఒకే సరఫరా కాలువ మాత్రమే ఉన్నందున శాంతి భద్రతల సమస్య ఎదురవుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. మరో సరఫరా కాలువను సమకూర్చడానికి ఏదేని ప్రతిపాదన ఉందా?
ఇ. అయితే, ఆ కాలువను ఎప్పుడు ప్రారంభిస్తారు?

**భారీ మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి) :–**

అ. అవునండీ.
ఆ,ఇ. అవునండీ, ఈ విషయం పరిశీలనలో ఉంది.

డా. డి. శివరాం :– అధ్యక్షా, '' అవునండీ, పరిశీలనలో ఉంది '' అనే మాటలు మీ స్థానంలో 1979లో మా నాన్నగారు కొండయ్య చౌదరి గారున్నప్పటి నుంచి ఇదే సమాధానం వస్తోంది. అప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం ఉంది. మా నాన్న గారు కాంగ్రెసు ప్రభుత్వంలో ఉన్నారు. ఇలాంటి ఆన్సర్సు రాకుండా చూడాలని మా కోరిక.

ఇది రమారమి 20 గ్రామాలకు సంబంధించినది. ఈ రెండు ట్యాంక్సు మధ్య 50 –60 ఏళ్లుగా ప్రాబ్లెమ్సు వస్తున్నాయి. ఉ. 8.50

మరొక సప్లయి ఛానల్‌ను ఇస్తే రమారమి వెయ్యి ఎకరాలు అతి తక్కువ ధరలో ఆయకట్టులోకి వస్తుంది. దానిలో రమారమి 500 ఎకరాలు ఎస్‌సి కాంపొనెంటులో మొత్తం చిన్నారెడ్డి పాలెం అనే గ్రామంలో ఉంది. ఈ ఆయకట్టులో చాలా పేద వారున్నారు. పెద్ద ఎక్కువ ఖర్చు కాదు. మంత్రి గారు చెబుతున్నారు పరిశీలనలో ఉందని. పర్టిక్యులర్స్ అన్నీ వారి వద్దకు వచ్చాయో లేదో తెలియదు. డిపార్టుమెంటుకు వచ్చింది. Total investigations have been completed నాకు తెలిసింది. దయచేసి, 'ఎవేడెనింగ్' అనను గానీ తప్పనిసరిగా మంత్రి గారు టేకప్ చేస్తారని ఆశిస్తూ, అప్పుడే మా హృదయాలు శాంతిస్తాయి అని కోరుకుంటున్నాను.

30 ఏళ్ల నుంచి ఉన్న ప్రాబ్లెం. 7 సంవత్సరాల నుంచి నేనడుగుతున్నాను. మంత్రి గారు వెంటనే డబ్బు శాంక్షను చేసేలా చూడాలని కోరుతున్నాను. ప్రాక్టికల్‌గా ఆన్సర్ ఇప్పించండి. ఇందులో ఎస్‌సి కాంపొనెంటు చాలా ఉంది. ఈనాడు ఈ ప్రభుత్వం అణగారిన వర్గాలకు ఎక్కువ అవకాశాలు ఇస్తున్నదని చెబుతున్నందున ముందుకు వచ్చి చేయాలి. చాలా తక్కువ రేటులో అవుతుంది. 10 కిలోమీటర్లు ఉంది.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, వి.ఆర్. కోట ఆనకట్ట ద్వారా మాచవరం, మోపాడు ఫీడర్ ఛానల్ ఉంది. మాచవరం ట్యాంకు నిండేక మోపాడు ట్యాంకు నిండుతుంది. రైతులకు ఇబ్బంది కలుగుతోంది కాబట్టి, మోపాడుకు ప్రత్యేకంగా ఫీడర్ ఛానల్ కావాలని గౌరవ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైడ్రాలజీ స్టడీ కూడా కంప్లీట్ చేశారు. హైడ్రాలజీ స్టడీ రిపోర్టు వచ్చింది. హైడ్రాలజీ పర్మిట్ చేస్తే తప్పకుండా సెపరేట్ ఫీడర్ ఛానల్ మోపాడుకు నిర్మాణం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేది, ఈ వి.ఆర్. కోట ఆనకట్ట పథకం కింద అత్తాకోడళ్ల పేరు మీద చెరువులున్నాయా? అత్త చెరువు ముందు నిండుతుందా? కోడలు చెరువు ముందు నిండుతుందా? ఫీడర్ ఛానల్ దేని నుంచి వెడుతుంది? అత్తా కోడలు చెరువులు దగ్గరగా ఉండటం వల్ల శాంతిభద్రతల సమస్య రావడం సహజం. ఈ శాంతి భద్రతల సమస్య రాకుండా ఉండటానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ కడియం శ్రీహరి :- మాచవరం, మోపాడు అనే రెండు చెరువులు ఉన్నాయి. వీటికి అత్తా, కోడలు అనే పేర్లున్నాయి. బాబూరావు గారడిగిన ప్రశ్నలో సబ్‌స్టాన్సు లేనందున దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు.

## ప్రతి నియోజక వర్గంలోనూ సి.డి.ఒ.ను నియమించుట

ప్రశ్న నెం . 148(4252 )

**Dr. G. Chinna Reddy (Wanaparthy), Sri Bajireddy Goverdhan(Armoor), Sri Younis Sultan(Khammam) and Sri N. Varadarajulu Reddy** Will the Minister for Revenue be pleased to state:

a) Whether there is any proposal with the Government to alter the existing Revenue System in the State;
b) If so, the changes to be proposed in the system;
c) Whether there is any proposal to appoint a C.D.O. to each Assembly Constituency by abolishing the post of Revenue Divisional officer; and

d) If so, the details thereon?

**MINISTER FOR REVENUE, RELIEF AND REHABILITATION (SRI P. ASHOK GAJAPATHI RAJU )**

a & b) No, Madam. However, orders were issued by the Government in Panchayat Raj & Rural Development Department, creating a Panchayat Secretary post at the village level who will maintain the village records and village accounts. He is also responsible for safe-custody of Government property.
c) There is no proposal to appoint a C.D.O. to each Assembly Constituency by abolishing the post of RDO.
d) Does not arise.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రశ్న మొదట్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారిస్తారని ఉంది. తర్వాత దాన్ని కొట్టి వేసి, రెవెన్యూ మంత్రి గారి పేరు రాశారు. ఇద్దరు మంత్రులూ సమాధానం చెబితే ఈ ప్రశ్నకు పూర్తి న్యాయం చేసినవాళ్లవుతారు. మంత్రి గారు చెప్పేదానిని బట్టి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెవెన్యూ వ్యవస్థను మార్చడానికి ప్రతిపాదన ఉందా అంటే లేదని అన్నారు.

నేను తమ ద్వారా కోరేది, రెవెన్యూ వ్యవస్థ లేనపుడు రాష్ట్రంలో ఉండే వి.ఎ.ఓ. వ్యవస్థ కొనసాగుతుందా? మాకున్న సమాచారం ప్రకారం ఈ రాష్ట్రంలో ఉండే గ్రామాలలో వి.ఎ.ఓ. వ్యవస్థను రద్దు చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో పూర్తిగా 21,936 పంచాయతీలు ఉంటే, వి.ఎ.ఓ. వ్యవస్థను రద్దు చేసి గ్రామ కార్యదర్శులను 14 వేల మందిని అపాయింట్ చేయడం జరిగింది. ఇందులో బాధ్యతలు స్వీకరించిన వారు కేవలం 12,781 మాత్రమే. ఇంకా దాదాపు 9 వేల గ్రామాలలో గ్రామ కార్యదర్శులు లేరు.

నేను కోరేది, గతంలో రాజు గారు సమాధానాలు చాలా చక్కగా చెప్పేవారు. ఇప్పుడు పూర్తిగా యాగ్రెసివ్‌గా ఉన్నారు. లేదు అని తప్పించుకుంటున్నారు. క్లియర్‌గా కనిపిస్తోంది.

రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా మార్చాలని ప్రభుత్వం చూస్తోంది. ఆ వ్యవస్థ ఉంటే మంత్రి గారుంటారు, రెవెన్యూ వ్యవస్థ లేకపోతే మంత్రి గారుండరు. గ్రామాలలో రెవెన్యూ రికార్డ్సు రాసేవాళ్లు, శిస్తు వసూలు చేసే వాళ్లు, జనన మరణాలు చూసే వాళ్లు, అగ్నిప్రమాదాలు చూసే వాళ్లు వీరందరినీ తీసివేసి పంచాయతీకి అప్పజెబుతున్నారు.

నేను కోరేది, ఈ రెవెన్యూ వ్యవస్థను మార్చాలని ప్రయత్నం జరుగుతోందనే అపోహ ప్రజలలో ఉంది. ఆర్డీవో గారుండరు, ఏప్రిల్ నుంచి సిడిఓ వస్తారని అనుకుంటున్నారు. అసెంబ్లీకి చెప్పకుండా చేసే అలవాటు మీకుంది.

ఈ వి.ఎ.ఓ.లు కంటిన్యూ అవుతారా లేదా? వి.ఎ.ఓ.లు లేకపోతే రెవెన్యూ వ్యవస్థ ఉన్నట్లా? గ్రామ కార్యదర్శులు లేని గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the question for clarity, I would like to read out.

a) Whether there is any proposal with the Government to alter the existing Revenue System in the State;
b) If so, the changes to be proposed in the system;

The answer to a & b is "No Madam". However, orders were issued by the Government in Panchayat Raj & Rural Development Department, creating a Panchayat Secretary post at the village level who will maintain the village records and village accounts. He is also responsible for safe-custody of Government property.

Now, in this, whether the post of part time VAO is abolished or not means, what is this? What does it mean?

DR. G. CHINNA REDDY: Yes, it does mean.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Yes, it has been abolished. I think the interpretation is slightly changed. Anyway that is a separate one. Again, there is a question that is there any proposal to appoint a C.D.O. to each Assembly Constituency by abolishing the post of R.D.O.? Answer to this question is that there is no such proposal with the Government.

డా.ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- క్లారిఫికేషన్ అధ్యక్షా. మంత్రి గారు సమాధానం చెప్పారు. There is no proposal to appoint a C.D.O. to each Assembly Constituency by abolishing the post of R.D.O. నేను మంత్రి గారిని ~~ఈ~~ఇంకొక రకంగా అడుగుతున్నాను. పూర్తిగా క్లారిటీ కోసమే.

ఆర్డీవో ను కేన్సిల్ చేయకుండా సిడిఓలను అపాయింటు చేస్తున్నారా? ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులోనూ అపాయింటు చేస్తున్నారా?

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am not entitled to speculation while the Hon'ble Member is free for speculation.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- మేడమ్ స్పీకర్. స్పెక్యులేషన్ అంటున్నారు. నేను స్పెక్యులేట్ చేయడం లేదు. ప్రభుత్వం తరపున మంత్రి గారు సమాధానం చెబుతున్నారు కాబట్టి శాసనసభ్యులకు పూర్తి క్లారిటీ కావాలంటే మా మెంబరు ఆర్డీఓ వ్యవస్థను కేన్సిల్ చేస్తారా, సిడిఓను వేస్తారా అని అడిగేరు. ఆర్డీవో పోస్టు ఉంటుంది అంటారు గానీ సిడిఓ గురించి చెప్పడం లేదు.
ఉ . 9 . 00

సిడివోను వేస్తున్నారా లేదా ? క్లారిటీ కావాలి కదండీ నేను స్పెక్యులేట్ చేయడంలేదు . సిడివో పోస్టులు ప్రతిపక్షాలు పెట్టడంలేదు . పత్రికలలో వచ్చింది . ప్రభుత్వం తరపునుండి ఎక్కడనుండో లీకేజ్ వస్తే పత్రికలకు అందివుండాలి . దీనికి క్లారిటీ ఇవ్వండి . దీనికి సమాధానం నేను కాదంటే మీ పంచాయతీరాజ్ మంత్రిగారయినా సరే చెప్పండి .

SRI P. ASHOKGAJAPATHI RAJU: Well the newspapers are entitled to speculations. Now the question is whether the C.D.O. is going to appoint to each Assembly Constituency by abolishing the post of R.D.O.? To this, I said that there is no such proposal with the Government.

శ్రీ జె రత్నాకర రావు (బుగ్గారం): మేడమ్, గ్రామీణ ప్రాంతాలలో విలేజ్ అసిస్టెంట్ పోస్టులు కొత్తగా వేశారు . ఇందులో చాలాపోస్టులు ఖాళీగా వున్నాయి . అధికారులు లేకున్నా, ఆర్‌డివో లేకున్నా నడుస్తుంది కానీ గ్రామాలలో పటేల్,

పట్వారీ వ్యవస్థను రద్దు చేసి వేశారు . ఇప్పుడు దాదాపు సగం గ్రామాలలో విలేజ్ అసిస్టెంట్స్ లేరు . గ్రామాల్లోని ప్రజలకు ఏపని చేసుకోవాలన్నా, లోన్లు తీసుకోవాలన్నా కూడా వాళ్ల సంతకం అవసరం కాబట్టి ఇమీడియయట్‌గా భర్తీ చేయాలని కోరుతున్నాను .

డా జి ఉమ (తెనాలి): అధ్యక్షా, రెవిన్యూ వ్యవస్థలో గౌరవ మంత్రిగారు ఎటువంటి మార్పులు చేయడంలేదని అంటున్నారు . గ్రామాలలో, గ్రామ కార్యదర్శులను నియమించుకోడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న అధికారులను ఉపయోగించుకున్నాము . పెద్ద పెద్ద పట్టణాల్లో ఉదాహరణకు తెనాలి పట్టణంలోని రెవిన్యూ అధికారులు గ్రామాలకు తరలి వెళ్లిపోవడం వలన రెండు లక్షల జనాభా వున్న తెనాలి మునిసిపాలిటీలో ఒక్క ఆర్ ఐ ద్వారా అని కార్యక్రమాలు గానీ, జాబితాను తీసుకుని రావలసిన పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది కాబట్టి అక్కడ ఉన్న ఖాళీలను భర్తీ చేస్తారా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు: మేడమ్, తెనాలి మునిసిపాలిటీలో ఖాళీగా వున్న పోస్టులు ఏమిటి అనేది క్లారిఫై చేయాలి . According to the strategy of the Government, Village Secretaries will be appointed to all the villages in the state and all the villages accounts and records will have to be handed over to them. Already, the Government has issued necessary orders to this effect.

## గ్రామ కార్యదర్శులకు రికార్డులను స్వాధీన పరచుట

ప్రశ్న నెం . 149(4464)

సర్వశ్రీ గెద్దె బాబూరావు, రమేష్‌రాథోడ్ (ఖానాపూర్)- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. గ్రామ కార్యదర్శులకు కొంతమంది గ్రామ అధికారులు రికార్డులను ఇంకా అందజేయని విషయం వాస్తవమేనా ?
బి . అయితే, దానిపై తీసుకున్న చర్య ఏమిటి ?

**పంచాయంతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి శ్రీనివాస రెడ్డి )**

అ. అవునండీ .
ఆ. రికార్డులను అందజేయడం కోసం తక్షణమే చర్య తీసుకోవలసిందిగా జిల్లా అధికారవర్గానికి ఆదేశాలను జారీ చేయడమయింది .

శ్రీ గద్దె బాబూ రావు ః అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని అడిగేది, గ్రామాధికారులను గ్రామ కార్యదర్శులుగా రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమందిని నియమించడం జరిగింది ? అసిస్టెంట్ కార్యదర్శులుగా ఎంతమందిని నియమించారు ?

రికార్డులు స్వాధీనం చేయని గ్రామాలు ఎన్ని ? ఎప్పటిలోగా వారికి హ్యాండెడ్ ఓవర్ చేసి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పి శ్రీనివాస రెడ్డి ః అధ్యక్షా, నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీలలో గ్రామ కార్యదర్శుల వ్యవస్థను ఇంట్రడ్యూస్ చేశారు . మొత్తం 20,624 నోటిఫైడ్ గ్రామపంచాయతీలలో 12,788 మంది డ్యూటీలో చేరారు . ఇందులో వివో క్యాడర్ గ్రామ కార్యదర్శులు 7,439 మంది డ్యూటీలో చేరారు . మిగతా విడివో గ్రేడ్ II మొత్తం 12,788 . రికార్డుల అప్పగింత ఇంతవరకు 2,423 గ్రామపంచాయతీలలో అప్పగించడం జరిగింది . మిగతా అప్పగించే కార్యక్రమానికే ఇటీవలే చీఫ్ సెక్రటరీగారు ఆదేశాలు నారీచేశారు . త్వరలోనే మిగతా కార్యదర్శులకు రెవిన్యూ రికార్డులు అందజేయడం జరుగుతుంది .

శ్రీ టి జీవన్‌రెడ్డి ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రాష్ట్రంలోని 21 మే గ్రామ సచివాలయాలకుగాను 14 వేల మందికి పోస్టింగ్ ఇస్తే, 12 వేల మంది జాయిన్ అయినట్లుగా చెప్పారు . జాయిన్ కానివారు ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే పంపు మెకానిక్స్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే లష్కర్స్ వంటి వాళ్లకు, ఇతరులకు ఇవ్వడంవలన కన్సరన్డ్ డిపార్ట్‌మెంట్స్ రిలీవ్ చేయక జాయిన్ కాకపోవడం జరిగింది . ఇదే పంచాయతీ రాజ్ వ్యవస్థలో దశాబ్దకాలం నుండి పనిచేస్తున్న పార్ట్‌టైం క్లర్క్స్, వారినే కారోబార్లు అని కూడా అంటాము . మొదటినుండి గ్రామపంచాయతీ వ్యవస్థలో పనిచేస్తున్నారు . వారిని నియామకం చేయాలని ప్రభుత్వానికి అర్జీ పెట్టడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తే పి ఏ టి వారు దీనిపై పార్ట్‌టైం కర్క్స్ ఎవరయితే 10వ తరగతి పాసై వున్నారో, వారంతా అర్హులు కాబట్టి వారికి ఇవ్వాలని ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వడం కూడా జరిగింది . ఇప్పుడు దాదాపు 8 వేల పోస్టులు ఖాళీగా వున్నాయి . ఇదే పంచాయతీరాజ్ వ్యవస్థలో పనిచేసిన గ్రామపంచాయతి కారోబార్లను నియమాకం చేస్తే మన సమస్య పరిష్కారం అవుతుంది . గడచిన రెండు మాసాల నుండి మీరు నియామకం చేసిన కార్యదర్శులకు కనీసం వేతనాలు చెల్లించడంలేదు . వారు త్రిశంకుస్వర్గంలో వున్నారు . మీరు ఏమి చేయదలచుకున్నారు, ఏమి చేస్తున్నారో మీకు అర్థం కావడంలేదు, సామాన్య గ్రామీణ ప్రజానీకానికి అర్థ్ధ కావడంలేదు . గ్రామ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి ఈ కారోబార్లను వినియోగించుకుని వారికి వేతనాలు చెల్లించడం అనేది సమస్య కాకుండా వారు గ్రామాలలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ కె అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) ః అధ్యక్షా, ప్రజలకు చేరువలో ప్రభుత్వం ఉండాలని, ఒకడుగు ముందుకువేసి వ్యవస్థను మార్పుచేసింది . ఇందులో కొన్ని లోటుపాట్లు ఉన్న విషయం జరుగుతోంది . మీద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేది, గ్రామ సచివాలయాలు ఏర్పాటుచేశాము, రికార్డులు అందరికీ అప్పగించలేదు . రికార్డులు

అప్పగించుకున్నా భద్రపరచడానికి చాలా గ్రామ పంచాయతీలలో కార్యాలయాలు లేవు . దీనికి టైం బౌండ్ ప్రోగ్రాం తీసుకుని రాష్ట్రంలోని అని గ్రామపంచాయతీలకు పూర్తిస్థాయిలో టెలిఫోన్ సౌకర్యం తో సహా గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఏదయినా ఆలోచన చేస్తుందా ? అదనపు కార్యదర్శులు చాలామంది ఉన్నారు . క్వాలిఫికేషన్ లేకపోవడం వలన కారదర్శులు ఉన్నచోట ఇద్దరు వ్యక్తులను అపాయింట్ చేయడం జరిగింది . చాలా గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు లేరు కాబట్టి చాలాచోట్ల క్వాలిఫికేషన్ లేని వర్క్‌చార్జ్‌డ్ వారిని అందరినీ తీసుకుంటున్నాము . ఒక్కొక్క గ్రామ పంచాయతీకి ఒకే కార్యదర్శి ఉండేవిధంగా అదనపు కార్యదర్శిని వేరే గ్రామపంచాయతీకి అప్పగించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, గ్రామ కార్యదర్శుల నియామకం విషయంలో మొదటినుండీ నాయొక్క అభిప్రాయం వెలిబుచ్చుతూ వచ్చాను . వ్యవస్థ మార్పు వలన సమస్యలు వస్తాయి . ఎక్స్‌పరిమెంటల్‌గా చేయాలని చెబితే ఒకేసారి చేస్తూ వచ్చారు . ఈరోజు వాళ్లెవరికీ జీతాలు రావడంలేదు . రికార్డులు అప్పగించలేదు . పోస్టులలో జాయిన్ అయినవారికి ఎకౌంట్లు, చెక్‌బుక్స్ అప్పగించలేదు . వారికి గ్రామ పంచాయతీల ఇన్‌కం తెలియని పరిస్థితి ఉంది . ప్రాక్టికల్‌గా గ్రామాలలో ఉండే వ్యవస్థ కుంటుపడుతున్నది కాబట్టి చిన్నాభిన్నం అయే పరిస్థితి లో ఉంటే కూడా ఇంకా చేయడంలేదు, ఇనస్ట్రక్షన్స్ ఇస్తున్నాము అని చెప్పడం సరైనది కాదు . ముందే చెప్పాను . ఒక్కొక్క జిల్లాలో ఒక గ్రామాన్ని ఎక్స్‌పరిమెంటల్‌గా తీసుకుని చేస్తే ఇందులో తప్పులు సరిచేసుకుని పొండి అంటే, అది కాదు మేము ఒకేసారి చేస్తామని పెద్దఎత్తున చేశారు .

ఉ.9.10

అధ్యక్షా, రికార్డులను ఎప్పుడు ఇప్పిస్తారు? తహసిల్స్ నుంచి మండలాల వ్యవస్థ ఫార్మ్ అయినప్పుడు కొన్ని రికార్డులు గల్లంతయ్యాయి. ఈ రోజు మళ్లీ కొన్ని గల్లంతయ్యే పరిస్థితులున్నాయి. వాటిని ఎట్లా కాపాడతారు, ఎప్పుడు కాపాడతారు? వీరికి వేతనాలు రావడం లేదు. వేతనాలను బ్యాంక్ నుంచి ఇస్తున్నామని చెబుతున్నారు. వారేమో ఆశ పడుతున్నారు. కాని అసలు రావడమే లేదు. ఏ రకంగా చేస్తారు, ఎప్పటిలోగా చేస్తారు? చెక్ బుక్స్ కాని, అకౌంట్స్ కాని, ఆ కార్యక్రమాలను ఎప్పటిలోగా చేస్తారు?

Smt. R.SOBHA (Madanapally) : Madam Speaker, first of all, I would like to welcome the set up of establishment of Village Secretariats at Gram Panchayat levels. It is a remarkable change in the governance of the State Government. Madam Speaker, many of the Gram Panchayat Secretaries are not fully aware of the duties to be discharged. Therefore, I would like to know from the Hon'ble Minister as to whether there is any thinking on the part of the Government to conduct group training camps so that the village Gram Panchayat Secretaries will be fully aware of their duties and it would be helpful for them in the discharge of their duties.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, మంత్రిగారిని ఒక్క విషయం స్పష్టం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. 8000 పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు సంబంధించి హైకోర్టు ఒక సూచన చేసింది. గ్రామ సేవకులలో అర్హులైన వారు వున్నారు. ఆ వెలుగులో వీరిని ఫిలప్ చేయడానికి సిద్ధంగా వున్నారా? ఎందుకంటే సచివులు లేని సచివాలయం అయింది. ఇది చేయడం వల్ల కొంత ఉపయోగం వుంటుంది. ప్రభుత్వం ఆ ఆలోచనలో వుందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈ రోజు గ్రామ సెక్రటరీలు గ్రామాలలో జనన మరణాలను రిజిస్టర్ చేయడం లేదు. దానికి కారణం డి.ఎం. అండ్ హెచ్.ఒ. వారు రికార్డ్స్ హాండోవర్ చేయడం లేదు. దానితోపాటుగా ఎం.డి.ఒ. కార్యాలయాలకు, ఎం.ఆర్.ఒ. కార్యాలయాలకు సరియైన సమన్వయం లేక తగిన విధంగా గ్రామాలలో సెక్రటరీలు సహకరించక, రికార్డులు సరిగా హాండోవర్ చేయకపోవడం వల్ల ఇబ్బంది అవుతోంది. దానిని సరి దిద్దే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? అదే విధంగా వారికి రిజిస్టర్స్ ఏ విధంగా మెయిన్టెయిన్ చేయాలో తెలియదు కాబట్టి ట్రైనింగ్ సెంటర్స్ కూడా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా అచ్చన్నాయుడు గారు చెప్పినట్లు గ్రామాలలో కార్యాలయాలు లేకపోవడం వల్ల అద్దె భవనాలలో పెట్టుకోవలసి వస్తోంది, అందుచేత సెక్యూరిటీ లేకుండా పోతోంది. కాబట్టి గ్రామాలలో కార్యాలయాలు ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్) : అధ్యక్షా, మెజారిటీ గ్రామాలలో గ్రామ కార్యదర్శి పోస్టులు ఫిల్ కాలేదు. అందువల్ల ప్రక్కన వున్న గ్రామాలలో వుండే కార్యదర్శులను ఇన్‌ఛార్జ్‌గా నియమించడం జరుగుతోంది. ఆ కార్యదర్శులు ఆ గ్రామంలో న్యాయం చేయలేకపోతున్నారు, ఈ గ్రామంలో న్యాయం చేయలేకపోతున్నారు. దీనివల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కాబట్టి అర్హులైన రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను, కారోబాలను, విలేజ్ సర్వెంట్స్‌ను ఈ వేకెన్సీలలో ఫిలప్ చేయడం జరుగుతుందా?

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ పి.చలపతి రావు (యలమంచిలి): అధ్యక్షా, ఒక్కొక్క గ్రామానికి కార్యదర్శి, ఉప కార్యదర్శి అని రెండు పోస్టులు వుంటున్నాయి. ఒక్కొక్క గ్రామంలో అసలు ఒక కార్యదర్శి కూడా లేకుండా వుండడం జరుగుతోంది. ఎవరైతే అసిస్టెంట్ సెక్రటరీలుగా వుంటున్నారో, వారిని తక్కువ జనాభా గల పంచాయతీలకు కార్యదర్శిగా నియమించి రికార్డ్ అసిస్టెంట్ స్కేల్స్‌ను ఇచ్చే అవకాశాలు వున్నాయా?

శ్రీ పి.వెంకటేశ్వర రావు(ముదినేపల్లి) : అధ్యక్షా, గ్రామ పంచాయతీలకు కార్యాలయాలు లేకపోవడంవల్ల కార్యాలయాలను పంచాయతీల ప్రెసిడెంట్స్ ఇళ్లలో పెడుతున్నారు. అందువల్ల ప్రెసిడెంట్ అపోజిషన్ వారికి ప్రెసిడెంట్ ఇళ్లకు వెళ్లడంలో ఇబ్బంది ఏర్పడుతోంది. గ్రామ పంచాయతీలకు కార్యాలయాలు లేని చోట్ల దానికి సంబంధించిన బ్యాంకు బిల్డింగ్‌లో కాని, లేక ఇతర ప్రభుత్వ భవనాలలో కాని కార్యాలయాలను ఏర్పాటు చేయాలి. ఇక రెండో విషయం ఏమిటంటే, కృష్ణా జిల్లాలో 972 పోస్టులు వుంటే, అందులో 150 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇప్పుడు ఖరీఫ్ సీజన్ అయిపోయింది. నీటి తీరువాను కలెక్ట్ చేయడంలోనూ, రాబోయే సీజన్‌లో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ వారు పనులు చేపట్టడంలోనూ ఇబ్బంది కరంగా వుంటోంది కాబట్టి వాటి గురించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు వేతనాల గురించి అడిగారు. గ్రామ కార్యదర్శులుగా నియమించబడిన వ్యక్తులు ఏ క్యాడర్‌నుంచి వచ్చినా, వారికి అందరికీ ట్రెజరీస్ నుంచి పేమెంట్స్ ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నెల రోజుల క్రిందట గ్యాప్ ఏర్పడిన మాట వాస్తవం. ఇప్పుడు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారికి చెల్లించవలసిన వేతనాలు ఇప్పటికే కొన్ని జిల్లాలలో చెల్లించారు, వెంటనే మిగతా జిల్లాలలో కూడా చెల్లించడం జరుగుతుంది.

అలాగే, పార్ట్ టైమ్ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్‌లో క్వాలిఫైడ్ పీపుల్ గురించి అడిగారు. దానికి సంబంధించి ఎ.పి.ఎ.టి. వారు ఒక డైరక్షన్ ఇచ్చారు. ప్రభుత్వం దానిపై కోర్టుకు వెళ్లింది, విషయం కోర్టులో వుంది కాబట్టి కోర్టు నిర్ణయం ప్రకటించే వరకు సబ్ జుడిస్ అవుతుంది కాబట్టి చర్చించడం బాగుండదు. వారి వాదనలు వారికి వున్నాయి, ప్రభుత్వ వాదనలు ప్రభుత్వానికి వున్నాయి. ఆ విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

అలాగే అచ్చన్నాయుడు గారు పంచాయతీ కార్యాలయాలు లేకపోవడం వల్ల ఇబ్బంది ఏర్పడుతోందని అన్నారు. మొట్టమొదటగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజాస్వామ్య వ్యవస్థను స్ట్రెంగ్తెన్ చేసే కార్యక్రమంలో భాగంగా, ప్రజలకు మెరుగైన సేవలను, అన్ని సేవలను ఒకే చోట అందించే విధంగా ఈ పంచాయతీరాజ్ కార్యదర్శుల వ్యవస్థను మనం ప్రారంభించుకున్నాము. ఇది ఒక మంచి వ్యవస్థ, హర్షించదగ్గ వ్యవస్థ. కొత్త వ్యవస్థ కాబట్టి ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు వుండవచ్చు. మొత్తం 21,943 గ్రామ పంచాయతీలలో 12,000 పైచిలుకు గ్రామ పంచాయతీలకు భవనాలు వున్నాయి. భవనాలు లేని చోట్ల సంబంధిత ప్రజా ప్రతినిధులకు, గ్రామ పంచాయతీ సర్‌పంచ్‌లకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. వారికి వచ్చే ఎస్.జి.ఆర్.పై. నిధుల నుంచి, ఇతర నిధుల నుంచి భవనాల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చి గ్రామ సచివాలయ కార్యాలయాలను కట్టుకోమని చెప్పడం జరిగింది.

అదే కాకుండా రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి అందజేయబడిన చావిడీలు, అదర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లను ఆక్యుపై చేసుకుని, వాటిని కార్యాలయాలుగా స్వీకరించి, అందులో ఫంక్షన్ చేయమని చెప్పడం జరిగింది. అలాగే పార్ట్ టైమ్ అసిస్టెంట్స్ గురించి అన్నారు. ఇక్కడ గ్రామ కార్యదర్శులుగా నియమించబడిన వి.ఎ.ఒ.లు ఎవరైతే వున్నారో, వారిని గ్రామ కార్యదర్శులుగా నియమించిన తరువాత అన్‌క్వాలిఫైడ్ వి.ఎ.ఒ. లు – అంటే, ఎస్.ఎస్.సి. పాస్ కాని వ్యక్తులు ఎవరైతే ఆప్షన్ ఇవ్వలేదో, వారిని పార్ట్ టైమ్ అసిస్టెంట్స్‌గా నియమించాము. వారు గ్రామ కార్యదర్శుల అధీనంలో అసిస్టెంట్స్‌గా పని చేస్తారు.

ఇంద్రసేనా రెడ్డిగారు ఒక విషయం అడిగారు. ఇది కొత్త వ్యవస్థ. 21,943 గ్రామ పంచాయతీలలో ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు వున్నాయేమో కాని, జాయినింగ్ ఆర్డర్స్ తీసుకున్న వారందరూ జాయిన్ అయిపోయారు. వారికి ఒక జాబ్ ఛార్ట్ ఇచ్చాము. దాని ప్రకారంగా వారు విధులను స్వీకరించడం జరిగింది. ఎక్కడా కూడా పెద్దగా సవరించలేనంతగా లోపాలు లేవని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను. అలాగే వేతనాల గురించి అడిగారు. వేతనాలు ఆల్‌రెడీ ఇచ్చేసాము, మిగిలిన ఇవ్వని వారికి వెంటనే ఇవ్వడం జరుగుతుంది. అలాగే వారు రికార్డ్స్ గురించి అడిగారు. 2343 గ్రామ పంచాయతీలలో రికార్డ్స్ అప్పజెప్పారు, మిగతా చోట్ల కూడా అప్పజెప్పమని స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగింది.

శోభ గారు వారికి ట్రైనింగ్ ఇస్తారా అని అడిగారు. అది వాస్తవమైన విషయం. వి.ఎ.ఒ.లు, వి.డి.ఒ.లు ఇలా అనేక డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ నుంచి ఎంప్లాయీస్‌ను రీ–డిప్లాయ్‌మెంట్ చేసాము కాబట్టి గ్రామ పంచాయతీ వ్యవస్థలో వున్న డిఫరెంట్ ఫంక్షన్స్ గురించి వారికి అవగాహన లేకపోవడం వల్ల డివిజనల్ స్థాయిలో వారికి ట్రైనింగ్ క్లాసెస్ చేపడుతున్నాము. ఆల్‌రెడీ ట్రైనింగ్ క్లాసెస్ స్టార్ట్ అయ్యాయి. వారికి అందరికీ పగడ్బందీగా ట్రైనింగ్ ఇచ్చి, గ్రామ కార్యదర్శిగా వారికి అప్పజెప్పిన జాబ్ ఛార్ట్ ప్రకారం పూర్తి అవగాహన కలిగే విధంగా ట్రైనింగ్ స్టార్ట్ చేస్తున్నాము. అలాగే నోముల నర్సింహయ్య గారు రిజర్వేషన్ల గురించి అడిగారు. వి.ఎ.ఒ. వ్యవస్థ వున్నపుడు ఖాళీ అయిన దాంట్లో 20 % విలేజ్ సర్వెంట్స్‌తో నింపేవారు. ఈ రోజున విలేజ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్స్ విలేజ్ సెక్రటరీలు అయ్యారు. ఆ విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చుని డిస్కస్ చేసింది. 20 % గతంలో వి.ఎ.ఒ. లను సర్‌పంచెస్ నియమించేవారు. వి.ఎ.ఒ.లను గ్రామ కార్యదర్శులుగా ఎపాయింట్ చేసిన తరువాత వచ్చిన ఖాళీలలో 20 శాతాన్ని విలేజ్ సర్వెంట్స్‌ను తీసుకోవడానికి క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించడం జరిగింది.
ఉ.9.20

అదేవిధంగా, శోభానాగిరెడ్డిగారు జననమరణాల గురించి చెప్పినట్లు, రిజిష్టర్స్ ఈ జాబ్ చార్ట్‌లో ఉంటాయి. ఎప్పుడయితే కార్యదర్శులంతా నియమించబడ్డారో అక్కడ వారందరిని జననమరణాల రిజిష్టర్స్‌నిమెయిన్‌టైన్ చేయమని స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. యండివో, యంఆర్‌వోలగురించి అడిగారు. అక్కడ సమన్వయ లోపం ఏమీ లేదు. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కి సంబంధించిన దానిలో యండివో బాధ్యత వహిస్తారు. రెగ్యులేటివ్ ఫంక్షన్ దానిలో యంఆర్‌వో చూసుకుంటున్నారు.

ఏ ఛానల్కి, ఆ ఛానల్ ఓపెన్గా ఉంది. యంఆర్వో, యండివోలు ఇతర డిపార్ట్మెంట్స్కి, ఈ కార్యదర్శి ఏ డిపార్ట్మెంట్కి సంబంధించిన అంశం ఉంటే ఆ డిపార్ట్మెంట్కి సంబంధించి ఆ కార్యక్రమాలు చేస్తారు. అదే విధంగా, ఇన్ఛార్జ్ అరేంజ్మెంట్ గురించి సునితా లక్ష్మారెడ్డి అడిగారు. ఎక్కడయితే జాయిన్ కాలేదో దాదాపు ఏడువేల పైచిలుకు ఆ ప్రక్కనున్న కార్యదర్శిని ఇన్ఛార్జ్గా పెట్టాము. త్వరలో ఏడువేలపైచిలుకు ఇతర డిపార్ట్మెంట్లలో రీఎంప్లాయెమెంట్ చేసుకొని మిగతా ఏడువేల గ్రామ కార్యదర్శులను నియమించడం జరుగుతుంది. చలపతిరావుగారు కార్యదర్శి, ఉపకార్యదర్శి గురించి చెప్పారు. కార్యదర్శి నియమించబడ్డారు, వివివోలు క్వాలిఫై కానివారున్నారు. వారిని పార్ట్టైమ్ అసిస్టెంట్స్గా పిలుస్తాము తప్ప వారికి ప్రత్యేకంగా గ్రామపంచాయితీ అప్పచెప్పడానికి వీలు లేదు. వారు ఆప్షన్ కూడా ఇవ్వలేదు కాబట్టి ఆప్షన్ ఇవ్వని విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ని ఆ గ్రామంలోనే పార్ట్టైమ్ అసిస్టెంట్స్గా నియమించాము.

MADAM SPEAKER: Question No.150(4136) is postponed at the request of the Member.

## హైదరాబాదు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పత్రాలు గల్లంతు

ప్రశ్న నెం **.151 (3808-G)**

Dr.Y.S.Rajasekhara Reddy, Sri P.Shanker Rao(Shadnagar) , Sri D.Sridhar Babu(Manthani) and K.Venkata Reddy Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that number of volumes of Registration Department and (62) sealed will deeds worth crores of rupees were missed in year 1988 in the Office of the District Registrar of Registration and Stamps Department, Hyderabad.

b) whether it is also a fact that the then Deputy Inspector General of Registration and Stamps Department and the Anti Corruption Bureau have given adverse reports against the then District Registrar; and

c) If so, the action by the Government in this regard?

**MINISTER FOR REVENUE, (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) No Madam.

No volumes are missing. However, the District Registrar, Hyderabad has reported that out of the 62 opened sealed coveres reportedly missing, the present position is as follows.

| | |
|---|---|
| Un-opened | 1 |
| Withdrawn | 16 |
| Sent to Court | 19 |
| Opened/available | 11 |
| TOTAL | 47 |

Two Book - V Volumes (Vol.No.5 & 10) were sent to Court.

Steps are being taken to trace the remaining (15) opened sealed covers.

b) The then Deputy Inspector General of Registration and Stamps, Hyderabad Range, Hyderabad in his enquiry report has held the then District Registrar, Hyderabad, the then two Joint Sub-Registrars-I

as responsible for the missing of opened sealed covers. The Anti Corruption Bureau has not conducted any enquiry in the matter.

c) Action is being taken to trace the missing opened sealed covers. If they are not traced within a period of one month from now, necessary disciplinary action will be taken against the persons held responsible.

డా.పి. శంకరరావుః మంత్రిగారు సమాధానం చెబుతూ, 15 సీల్డ్ కవర్స్ మిస్సింగ్అని అన్నారు. దానిలోనే తెలుస్తుంది ప్రభుత్వానికి ఉన్న ట్రాన్స్‌పరెన్సీ. ఇది ఏ సంవత్సరంలో మిస్ అయినాయి, ఏ స్టెప్స్ తీసుకున్నారు, అదే విధంగా డిఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, హైదరాబాద్ రేంజ్ ఎంక్వయిరీ చేసి అప్పటి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, హైదరాబాద్, ఇద్దరుజాయింట్ రిజిస్ట్రార్స్ రెస్పాన్సిబుల్అని అన్నారు. 1988 నుండి ఈ కథ జరుగుతోంది. 14 సంవత్సరాలు అయిన తరువాత కూడా వారి మీద ఏమి చర్యలు తీసుకోలేదు. అదే విధంగా ఆంటికరప్షన్‌కి రెఫర్ చేయలేదని చెబుతున్నారు. కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిన తరువాత ముగ్గురు అధికారులు రెస్పాన్సిబుల్అని చెప్పిన తరువాత కూడా వారి మీద చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పిరెన్సీఅని మాట్లాడుతుంది. అధికారులను ప్రొటెక్ట్ చేస్తూ కరప్టడ్ అధికారులను ప్రొటెక్ట్‌చేసే విధంగా వీరు చేస్తున్న చర్యలు ఈ విధంగా ఉంటే ఎలా? ఈ విషయంలో స్పెసిఫిక్‌గా చెప్పాలి . ఎప్పుడూ ట్రాన్స్‌పరెన్సీ గురించి మాట్లాడుతూ ఉంటారు. ప్రభుత్వం ఏదోచేస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. షుమారు 14 సంవత్సరాలు అయింది. ఇంతవరకూ వారు తప్పు చేశారనీ, నేరస్థులని ప్రూవ్ అయిందని మంత్రిగారు చెప్పారు అయినా కూడా చర్యలు తీసుకోవడంలోజాప్యం చేయడం ఏమిటి? కారణాలు ఏమిటో దయచేసి చెప్పమనండి.

శ్రీ పి. అశోక గజపతిరాజుః కుంభకోణాలని అన్నారు, ఎలా కుంభకోణాలవుతాయి I have still to understand. No corrupt officer will ever be protected. Yes, In my answer it is mentioned that the open sealed covers are missing. These 15 documents which are open sealed covers, are recorded in the registers and the originals are supposed to be in safe custody. There has been an aberration. They are not traced. Efforts are being made to trace them. If they are not traced, action is bound to be initiated. There is no loss to the Government and the people and the original documents summoned by the court are given to the court. They are not given to the next person. Only certified copies are given. There is no loss anywhere in the open sealed covers.

డా. పి. శంకరరావుః ఆల్‌రెడి ఎంక్వయిరి రిపోర్ట్‌లో కూడా హైదరాబాద్ రిజిస్ట్రార్, అదే విధంగా ఇద్దరు జాయింట్ రిజిస్ట్రార్స్ రెస్పాన్సిబుల్అని చెప్పారు. షుమారు 14 సంవత్సరాలు అయింది. ఎందుకు చర్యలు తీసుకోలేదు. స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. వారిని ఎందుకు ప్రొటెక్ట్ చేయాలని అనుకుంటున్నారు. దీని గురించి చెప్పమని అంటే ఏదో చెబితే ఎలా? అవునా, లేదా స్పెసిఫిక్‌గా చెప్పమనండి. ఎందుకు వారిని ప్రొటెక్ట్ చేయాలని అనుకుంటున్నారు.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్)ః మంత్రిగారి జవాబులో కాంట్రాడిక్షన్ ఉంది. ఒక ప్రక్క no volumes are missing. However, the District Registrar, Hyderabad has reported that out of the 62 opened sealed covers reportedly missing, the present position is as follows.

Two Book - V Volumes (Vol.No.5 & 10) were sent to Court. Steps are being taken to trace the remaining (15) opened sealed covers.

ఒక ప్రక్కన నో వాల్యుమ్స్ మిస్సింగ్అని అంటున్నారు. స్టేట్‌మెంట్‌లో 47 మిస్సింగ్అని అంటున్నారు. మంత్రిగారిని తమ ద్వారా కోరేదేమంటే why the Government is trying to protect them? ఎవరయితే తప్పు చేశారో, మీరు ఇన్‌డైరెక్ట్‌గా చెబుతున్నారు. In the meanwhile, is the Government going to suspend the concerned authorities who are involved in this case. లేదు, వారిని ప్రొటెక్ట్ చేయాలంటే ప్రొటెక్ట్ చేస్తున్నామని చెప్పమనండి. At least, let us know as to what action they are going to initiate against them.

SRI P.ASHOK GAJAPATHI RAJU: There is no need for the Government to protect anybody. There are 15 open sealed covers which are not traceable. Definitely, there are some people responsible for it. There is no doubt about it. Nobody is going to protect them. Efforts are being made to trace them. If they succeed, fine. If they do not succeed, they will face the consequences of it. That's it.

డా. పి. శంకరరావు: 14 సంవత్సరాలు అయింది. వీరి జవాబులోఏమి చెబుతున్నారంటే Action is being taken to trace the missing open sealed covers. If they are not traced within a period of one month from now, necessary disciplinary action will be taken against the persons held responsible. ఆల్‌రెడి 14 సంవత్సరాలు అయింది. అప్పటి నుండి చర్యలు తీసుకోకుండా మేము ప్రశ్న వేసిన తరువాత ఒక నెలలో యాక్షన్ తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ట్రాన్స్‌పరెన్సీ ఇదేనా?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Somehow, I cannot understand what transparency has got to do with it. I have informed the House that we are making an effort to trace them. If they are not traced within one month, definitely action will be taken. That is what I have told in my written answer. There is no loss to the Government. No corrupt person is going to be protected. These are opened sealed covers. So, the contents are also recorded in the Register.

MADAM SPEAKER: Now, it is 9.30 a.m. From now onwards, single supplementaries.

ఉ.9.30

## తారకరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీటి సరఫరా

ప్రశ్న నెం.152(4375)

శ్రీ డి. బాలవర్ధనరావు(గన్నవరం) – గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. తారకరామా ఎత్తిపోతల సాగునీటి పథకం ద్వారా కృష్ణా జిల్లాకు చెందిన నాలుగు నియోజక వర్గాలలోని ఎగువ భూమి ప్రాంతాలకు సాగునీటిని అందించేందు కోసం నీటిని సరఫరా చేయాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

ఆ. అయితే, ప్రస్తుతం ఇవి ఏ దశలో వున్నాయి ?

ఇ. దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

**శ్రీ కడియం శ్రీహరి:-**

అ. అవునండి.

ఆ. కుడి ప్రధాన కాలువ 0.00 కి.మీ. నుండి 6.25 కి.మీ ల వరకు త్రవ్వకం కోసం పథకం మొదటి దశను రూ.5.00 కోట్ల అంచనా వ్యయంతో జనవరి, 2000 నుండి చేపట్టడం జరిగింది. ఆ పనులు పురోగతిలో వున్నాయి.

ఇ. ఈ పథకాన్ని 3 సంవత్సరాల కాలంలో పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ డి.బాలవర్ధనరావు :- అధ్యక్షా, కృష్ణా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మెట్ట ప్రాంతములో ఉన్న భూములను స్థిరీకరించడానికి విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌లో వాడుకొని తిరిగి వచ్చే వాటర్‌ని ఉపయోగించుకోవడం జరిగింది. 1996లో రూ.55 కోట్లు కేటాయించడం జరిగింది. రైట్ కెనాల్ క్రింద 13వేల ఎకరాలు, లెఫ్ట్ కెనాల్ క్రింద 42వేల ఎకరాలు ఉంది. కానీ, లెఫ్ట్ కెనాల్ పని ఇంతవరకు మొదలు పెట్టలేదు. 1999వ సంవత్సరంలో రూ.5 కోట్లు కేటాయించారు. నాబార్డులోని ఎ.ఐ.డి.ఎఫ్.కి దీనిని పంపించారు. అయితే, నాబార్డు దీనిని మంజూరు చేసిందా ? లేదా ? చెప్పండి. ఆ నాలుగు నియోజకవర్గాల ప్రజలు సాగు, త్రాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. గత సంవత్సరం నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా ఈనాటికే నీరు వచ్చింది. నేడు ఇంతవరకు రాలేదు. మెట్ట ప్రాంత రైతులు ఇబ్బంది పడుతున్నారు. విజన్ 2020లో 2005వ సంవత్సరానికి ఈ పథకం పూర్తి చేయడానికి నిర్ణయించడం జరిగింది. ఎప్పటిలోపు పూర్తిచేస్తారు. నాబార్డు ఋణం ఇవ్వడానికి ఒప్పుకొన్నారా? లేదా?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, కృష్ణా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన 8 మండలాలలోని 64 గ్రామాలకు సాగునీరు అందించడానికి పథకం రూపొందించడం జరిగింది. అందులో 56వేల ఎకరాలకు సాగునీరందించాలని ప్రణాళిక తయారుచేశాము. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద 44,349 వేల ఎకరాలఆయకట్టు ఉంది. ట్యాంకుల క్రింద దాదాపు 11,651 ఎకరాలు ఉంది. మొత్తం 56వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని అంచనావేయడం జరిగింది. ఒరిజినల్ కాస్ట్ రూ.55 కోట్లు కాగా, రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ.160 కోట్లకి వచ్చింది. దీనికి సంబంధించిన ఎస్టిమేట్స్‌ని ఎ.ఐ.డి.పి. నాబార్డుకి పంపించడం జరిగింది. నాబార్డు వారు వాటర్ అలకేషన్ లేదని ఆ ప్రపోజల్స్‌ని వెనక్కి పంపించారు. మేము డీటేల్డ్‌గా హైడ్రాలజీ నిమిత్తం స్టడీ చేసి వాటర్ అలకేషన్ గురించి ఆలోచించి తిరిగి ప్రపోజల్స్‌ని నాబార్డుకి పెట్టి సాంక్షన్ తెచ్చుకొంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.బాలవర్ధనరావు :- నాబార్డులోని ఎ.ఐ.డి.ఎఫ్.కి దీనిని పంపించారు. నాబార్డు దీనిని మంజూరు చేసిందా? లేదా ? చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి:- నాబార్డు వారు ప్రపోజల్స్ తిరిగి వెనక్కి పంపించారు. వాటర్ అలకేషన్‌కి సంబంధించి పర్టిక్యులర్స్‌తో తిరిగి రీ సబ్మిట్ చేయాలని వారన్నారు. దీనిపైన చర్యలు తీసుకొంటున్నామని తెలియజేస్తున్నాను.

Madam Speaker : Question No.153(4152) is postponed at the request of the Member.

## ఎస్.సి.ల ఆర్థికాభివృద్ధికి పథకాలు

ప్రశ్న నెం .154(3811 – ఎస్)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి (కోదాడ)– గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలోని 36 జనావాసాలు త్రాగునీటిలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, సదరు ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యను ఎదుర్కొడానికి త్రాగునీటికోసం మదర్‌మ్ రిజర్వాయరును నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?
ఇ. అయితే, ఎప్పటికి చేపట్టి పూర్తిచేస్తారు ?

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ః-

అ. 1993 సర్వే ప్రకారం కోదాడ ప్రాంతంల్పో నాణ్యత లోపించిన జనవాసాలను గుర్తించడమయింది. వీటిలో 36 జనావాసాలలో ఫ్లోరైడ్ సమస్య ఉన్నది. 5 జనావాసాలు చవుడు ప్రాంతాలు. దరిమిలా, బోరుబావులు వనరుగా ఈ జనావాసాలకు త్రాగునీటిని సమకూర్చడమయింది. ఈ వనరును సురక్షిత వనరుగా గుర్తించడమయింది.
ఆ. నాగార్జున సాగర్ ఎడమకాలువ ద్వారా నీరు అదే మదరమ్ ఎం.ఐ. చెరువు, వాయిల్ సింగారం ఎమ్.ఐ. చెరువు వనరులుగా నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలోని 36 జనావాసాలకు త్రాగునీటిని సమకూర్చడం కోసం రూ.16.60 కోట్ల అంచనా వ్యయంతో ఒక ప్రాజెక్టు నివేదికను రూపొందించడమయింది.
ఇ. ఆ ప్రాజెక్టు పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు జవాబు ప్రకారంగా 1993లో సర్వే జరిగింది. ఈ 36 గ్రామాలలో సుమారు 80 వేల జనాభా ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఫ్లోరైడ్ వల్ల ఎముకలు, పళ్లకి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. ఫ్లోరైడ్ ప్రాంతంలో మంచి నీటిని సరఫరా చేయాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజక్టు అండర్ ఎగ్జామినేషన్ అని కాకుండా తప్పకుండా మంత్రిగారు ఈ సంవత్సరమే టేకప్ చేయాలని కోరుతున్నాను. ఈ ప్రాజక్టు విషయమై డి.డి.ఆర్.సి. లోనూ, ముఖ్య మంత్రి గార్ని కలిసినప్పుడు చెపితే, తప్పకుండా టేకప్ చేస్తామని హామీ ఇచ్చారు. I would like to request the Hon'ble Minister to kindly come up with time schedule, in view of the seriousness of the flouride problem in this area.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, నల్గొండ జిల్లాలో 604 అత్యధికంగా ఫ్లోరైడ్ ఉన్న గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా చేసే కార్యక్రమంలో భాగంగా ఈ మధ్య రూ.147 కోట్లతో ఒక ప్రాజక్టు ప్రారంభించాము. అందులో మొదటి విడతగా రూ. 30 కోట్లను నాబార్డు నుంచి మంజూరు తీసుకొన్నాము. వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను. కోదాడ నియోజకవర్గంలోని 36 గ్రామాలలో, 1993 లో ఎట్లా ఉంది, ఇప్పుడేవిధంగా ఉంది అన్నది సర్వే చేయిస్తున్నాము. ఫ్లోరైడ్ రహితంగా ఉంటే అక్కడ చేయాల్సిన పని లేదు. లేటెస్ట్ సర్వే ప్రకారం ఫ్లోరైడ్ ఉంటే ఆ గ్రామాలకు తప్పకుండా రక్షిత మంచినీటి సరఫరా అందజేస్తామని తెలియజేస్తున్నాను.

## అటవీశాఖ వారి వాటర్ షెడ్ కార్యక్రమాలు

ప్రశ్న నెం. 155(4296)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) - గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రి గారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. వాటర్ షెడ్ కార్యక్రమాలను అటవీ శాఖ నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ. నీటిని ఇప్పటివరకు ఏ ఖాతా పద్దుల క్రింద నిర్వహిస్తున్నారు?

**అటవీ శాఖ మంత్రి ( శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు )**

అ. అవునండి.
ఆ. ఖాతా పద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి ః

(1) 2406 – అఢవుల పెంపకం, వన్యప్రాణులు
01 – అడవుల పెంపకం
101 – నీటి సంరక్షణ అభివృద్ధి, పునరుత్పత్తి ఎస్.ఐ.పి –ఎన్–ఆర్ఐడిఎఫ్
ఎస్.హెచ్ –19
170 – చిన్నతరహా పనులు.

(2) 2406 –అడవుల పెంపకం, వన్యప్రాణులు
01 – అడవుల పెంపకం
101 – నీటి సంరక్షణ అభివృద్ధి, పునరుత్పత్తి.
20 – ఐ.ఎఇపి క్రింద కొట్టివేసిన అడవుల అటవీ అభివృద్ధి
170 – చిన్నతరహాపనులు

(3) 2402 – భూసార, నీటి సంరక్షణ
102 – భూసార సంరక్షణ
04 – మాచ్ ఖండ్ బేసిన్‌లో అడవుల పెంపకం

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు :– అధ్యక్షా, వాటర్ షెడ ప్రోగ్రామ్ ద్వారా గానీ, నీరు మీరు ప్రోగ్రామ్ ద్వారా కానీ రాష్ట్రములో ఇంతవరకు ఎన్ని చెక్‌డ్యామ్‌లను నిర్మాణం చేశారు? రాక్‌ఫాల్ డ్యామ్ లను చేపట్టారు. కంటూర్ ట్రెంచస్ ఎన్ని చేపట్టారు. ఈ పనుల నిమిత్తం రాష్ట్రం మొత్తం మీద ఎంత సొమ్ము ఖర్చు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో ఎంత సొమ్ము ఖర్చు చేశారు. ఈ నీరు–మీరు, వాటర్ షెడ్ కార్యక్రమాలను 2002–03వ సంవత్సరం వరకు కొనసాగిస్తారా? కొనసాగిస్తే బడ్జెటులో సొమ్ము కేటాయించారా? నీటి వల్ల భూగర్భ జలాలు పెరిగాయా? మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :– అధ్యక్షా, మన రాష్ట్రములో నీటి నిలువ పెంచాలన్న ఉద్ధేశ్యముతో, మన రాష్ట్ర ప్రభుత్వం 'వాటర్ కన్జర్వేషన్ మిషన్'ని ఏర్పాటు చేసింది. ఈ మిషన్‌కి మన ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నీరు – మీరు కార్యక్రమాన్ని రూరల్ డెవలప్‌మంట్, ఇరిగేషన్, మరియు ఫారెస్ట్ శాఖలు అమలు చేయడం జరుగుతోంది.
ఉ.9.40

మరి మా డిపార్ట్‌మెంట్ ద్వారా కాంటూర్ ట్రెంచెస్ , చెక్ డ్యామ్స్, పెర్క్యులేషన్ ట్యాంక్స్ , బాక్స్ లింక్ మొదలైన గల్లీ ప్లగ్స్ కూడా కార్యక్రమంలో భాగంగా చేయడం జరుగుతోంది. ఈ నీరు – మీరు కార్యక్రమం మే, 2000 సంవత్సరంలో

ప్రారంభించడం జరిగింది. మే, 2002 వరకు కొనసాగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నా. ఇంతవరకు ఇందులో మూడు దశలుగా పని పూర్తి చేయడం జరిగింది నాలుగవ దశ పని జరుగుతూ ఉందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి నాబార్డ్ నుంచి ఆర్‌డిఫ్ –5 మరియు 6 నుంచి కూడా నిధులు కేటాయించడం జరిగింది . నాల్గవ దశ కార్యక్రమానికి ఆర్‌డిఎఫ్ – 7 నుంచి నిధులు కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా ఇప్పటి వరకు ఫేజ్ 1,2,3 ఫేజ్ 4 ల కొరకు రూ 350.90 లక్షలు సిఎమ్‌పి కాంటూర్ ట్రెంచెస్ ఫిల్ చేయడం జరిగింది . 4,498 చెక్ డ్యామ్స్ నిర్మాణం చేయడం జరిగింది. అదే విధంగా 2 ,53,353 రాక్ ఫిల్ డ్యామ్స్ పూర్తి చేయడం జరిగింది. 2,201 పర్క్యులేషన్ డ్యామ్స్ పూర్తి చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు మా డిపార్ట్‌మెంట్ ద్వారా రూ. 178.70 కోట్లు దీని కోసం కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు ఈ నాల్గు దశలలో అంటే మే , 2000 నుంచి మే, 2002 వరకు రూ. 10.47 కోట్లు కేటాయించడం జరిగిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని 2002-03 కు కూడా వర్తింప చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## స్టేట్ హోంమ్స్‌లో వ్యర్థంగా ఉన్న యంత్రాలు

ప్రశ్న నెం . వ156 (3998)

డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ. స్టేట్ హోమ్స్‌లో మహిళల కోసం లక్షల రూపాయల ఖర్చు చేసి కొనుగోలు చేసిన మిషనరీ ఒకసారి కూడా ఉపయోగించకుండా నిరుపయోగంగా వున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే , ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మహిళా అభ్యుదయ, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి ఎస్.సరస్వతి ):–**

అ. లేదండీ
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. కె. లక్ష్మణ్ :– అధ్యక్షా, స్టేట్ హోమ్స్ ప్రధానంగా అనాథలైన మహిళలను చేరదీసి వారికి విద్య , ఉపాధి రంగాలలో అవకాశం కల్పించి స్వయం సమృద్ధిని సాధించేందుకు ఏవయితే ట్రేడ్స్‌లో శిక్షణ యిస్తున్నారో వాటికోసం కొనుగోలు చేసిన యంత్రాంగం పూర్తిగా ఉపయోగంలో లేక పోవడం మూలంగా లక్షలాది రూపాయలు వృధా అవుతున్నాయా అని అడిగితే మంత్రి గారు ' లేదు ' అన్నారు. వాస్తవంగా ఎన్ని ఫీల్డ్స్‌లో, ఆ స్టేట్ హోమ్స్‌లో ఉన్న మహిళలకు శిక్షణ ఇస్తున్నారు? వారికి శిక్షణ ఇవ్వడానికి కావలసిన ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించారా? నియమిస్తే ఎంతమందిని నియమించారు ? వారు ఎన్ని ఫీల్డ్స్‌లో మహిళలకు శిక్షణ ఇస్తున్నారు? ఆ విధంగా ఎంతమంది ఆయా కోర్సులలో తర్ఫీదు పొందారు? ఆ విషయాలకు మంత్రి గారు

స్పష్టంగా సమాధానం చెప్పలేదు. అదే విధంగా స్టేట్ హోమ్‌లో వున్న , సర్వీస్ హోమ్స్‌లో ఉన్న అనాథ బాలల కోసం విద్యా బోధన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నదా? మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీమతి ఎస్.సరస్వతి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అడిగినట్లుగా మెషినరీ ఒకసారి కూడా ఉపయోగించకుండా వృథాగా వుంచారన్నారు. అది వాస్తవం కాదు. రాష్ట్ర వ్యాప్తంగా 4 స్టేట్ హోమ్స్ ఉన్నాయి. అవి హైదరాబాద్, రాజమండ్రి, మహబూబ్ నగర్ , శ్రీకాకుళం లలో ఉన్నాయి. అదే విధంగా ఈ నాలుగు ప్రాంతాలలోని స్టేట్ హోమ్స్‌లో మహిళలకు ముఖ్యంగా బుక్ బైండింగ్, కార్డ్ బోర్డ్, క్రాఫ్ట్ ట్రైనింగ్, లెదర్ యూనిట్, టైలరింగ్ యూనిట్, ఎంబ్రాయడరీ, ప్రింటింగ్, పవర్‌లూం యూనిట్స్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది . దాదాపుగా ఇప్పటి వరకు ఈ హోమ్స్‌లో 6,413 మందికి శిక్షణ యివ్వడం జరిగింది . ముఖ్యంగా 4,06,991 రూపాయలతో మెషనరీని కొనుగోలు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా వారు ఎంత మంది ఇన్‌స్ట్రక్టర్స్ ఉన్నారని అడిగారు. స్టేట్ హోమ్స్‌లో ఆఫీసరు ఒకరు ఉంటారు. తర్వాత ఒక యుడిసి, ఒక ఎల్‌డిసి, ఇద్దరు గ్రాడ్యుయేట్ టీచర్స్ ఉంటారు. ఈ గ్రాడ్యుయేట్ టీచర్స్ హోమ్‌కు ఇద్దరు చొప్పున , తర్వాత సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఇద్దరు చొప్పున ఉంటారు. మరియు ఒక వార్డెన్, ఒక అటెండర్, ఒక కేస్ వర్కర్ ఉంటారు. అదే విధంగా స్టేట్ హోమ్స్, సర్వీస్ హోమ్స్‌లో ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ గురించి అడిగారు. హైదరాబాదులో ఉన్నటువంటి స్టేట్ హోమ్‌లో దాదాపు ఎడ్యుకేషన్‌కు సంబంధించి అందరికీ శిక్షణ యివ్వడం జరుగుతున్నది. 2000-01 సంవత్సరంలో 10 మంది ఇన్‌మేట్స్ 10 వ తరగతి పరీక్షలకు అపియర్ కావడం, అందులో 7 గురు పాస్ కావడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఓపెన్ యూనివర్శిటీ ఎంట్రెన్స్ కు 7గురు వెళ్లారు. అందులో 5 మంది పాస్ అయ్యారు. 7 గురు విమెన్ పాలిటెక్నిక్‌లలో ఎంట్రెన్స్ పాస్ అవడం జరిగింది. వారిని పాలిటెక్నిక్స్‌లో ఎడ్మిట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అలాగే 2001-02 సంవత్సరంలో పది మంది పదవ తరగతి పరీక్షలకు అపియర్ కావడం జరిగింది . డిగ్రీ ఎంట్రెన్స్ టెస్ట్‌లు రాసి పాస్ అయ్యారని , డిగ్రీలో ఎడ్మిట్ అయ్యారనీ తెలియజేస్తున్నారు.

డా. కె. లక్ష్మణ్ :- అధ్య క్షా, మంత్రి గారు అక్కడ వున్నటువంటి ఎల్‌డిసి, యుడిసి, వార్డెన్‌ల గురించి చెప్పారు. ఇన్‌స్ట్రక్టర్స్ విషయంలో స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. బుక్ బైండింగ్, కుట్టు శిక్షణ విషయాలలో శిక్షణ గరపడానికి అవసరమైన ఇన్‌స్ట్రక్టర్సను నియామకం చేశారా లేదా? చేసినట్లయితే ఎంతమందిని నియమించారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఈ ఫొటోను తమకు పంపిస్తాను, ఒకసారి తమరు చూడండి ఇందులో తుప్పు పట్టిన కుట్టుమిషన్స్ వున్నాయి. వాటిని కొనడం ద్వారా ఇన్‌స్ట్రక్టర్స్ లేకపోవడం వల్ల లక్షలాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. మంత్రి గారు స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రకర్స్ ఉన్నారో లేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. కుట్టు మిషన్స్, బుక్ బైండింగ్ యంత్రాల కొరకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ఎందుకు కొనుగోలు చేయడం జరిగింది? శిక్షణ గరపేందుకు ఉపాధ్యాయులు లేకపోవడం మూలంగా మెషినరీ అంతా వృథాగా పడి వుంది. అది ఈ ఫొటో ద్వారా తెలుస్తున్నదని తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతి :- అధ్యక్షా, ఈ మెషినరీ 1958 వ సంవత్సరంలో కొనుగోలు చేశారు. అవి కొంత పాడైన మాట వాస్తవం . వాటిని రిపేర్ చేయించ వలసిన అవసరం వుంది. వీటిలో కొన్ని యంత్రాలను రిపేర్ చేయించి శిక్షణ యివ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. శిక్షణ పొందుతున్న వారికి ట్రైనింగ్ యివ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.156 - A (4552-H) is postponed .

# శ్రీకాకుళం జిల్లాలో గృహ నిర్మాణ మండలి ఇండ్ల కేటాయింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న. నెం .156 బి (4546-డి)

శ్రీ జి.అప్పల సూర్య నారాయణ(శ్రీకాకుళం) - గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ. ఆంధ్ర ప్రదేశ్ గృహ నిర్మాణ మండలి శ్రీకాకుళం పట్టణంలోని జిల్లా పరిషత్‌కు ఎదురుగా లబ్ధిదారులకు 600 గృహాలను కేటాయించిన విషయం వాస్తవమేనా?
ఆ. 6 సంవత్సరాల తర్వాత అంతిమ ధరను నిర్ధారించిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. ఆ మొత్తం పై వడ్డీ రేటు చాలా ఎక్కువగా వుండడం మూలంగా అట్టి నిర్ణయం వల్ల లబ్ధి దారులకు భారమవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

**గృహనిర్మాణ శాఖ మంత్రి ( శ్రీ పి. రాము సుబ్బా రెడ్డి ):-**

అ. శ్రీకాకుళం జిల్లాపరిషత్ కార్యాలయానికి ఎదురుగా ఆంధ్ర ప్రదేశ్ గృహ నిర్మాణ మండలి 548 గృహాలను నిర్మించి కేటాయించడం జరిగింది.
ఆ. అవునండీ
ఇ. లేదండీ . కోర్టు ఉత్తరువుల ప్రకారం భూమికి సంబంధించి నష్టపరిహారాన్ని అధికంగా చెల్లించిన తర్వాత 26-2-2000 తేదీన ఆంధ్ర ప్రదేశ్ గృహ నిర్మాణ మండలి అంతిమ ధరను నిర్ణయించింది. ఈ పథకం కోసం తీసుకున్న రుణం పై హడ్కో విధించిన వడ్డీ రేటును కేటాయింపు దారులకు విధించడమవుతున్నది . కేటాయింపు దారుల విధాళం , వారి మొదటి చెల్లింపులపై వడ్డీ రిబేటును అనుమతిస్తూ కొత్త పద్ధతి ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ గృహనిర్మాణ మండలి మరల అంతిమ ధరను సవరించడం జరిగింది . కేటాయింపు దారుల ప్రతినిధులు కూడా బోర్డు నిర్ణయించిన సవరించిన అంతిమ ధరను అంగీకరించారు.
ఉ. 9.50

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, మొదట స్టార్ క్వొశ్చన్‌గా చేశారు అది డీమ్డు అయిపోయింది, మళ్లీ షార్టు నోటీస్‌లో అడ్మిట్ చేసినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మంత్రిగారు మొదట ఎలాట్‌మెంటు చేశామని చెప్పడం జరిగింది. రెండవ ప్రశ్నకు అవునండి అనిచెప్పడం జరిగింది, మూడవ ప్రశ్నకు లేదండీ అన్నారు. యాక్చువల్‌గా వి.సి. గారు ఈ యొక్క ఎ.పి. హౌసింగ్‌బోర్డుకు వచ్చిన తరువాత చానలైజ్ చేద్దామని ఉద్దేశ్యంతో ఫైనల్ కాస్టు నిర్ణయం చేశారు. చాలా చక్కని అయినటువంటి నిర్ణయం, అయినప్పటికి కూడా కొన్ని ప్రాబ్లమ్స్ ఎరైజ్ అయినాయి . ల్యాండ్ ఎక్విజిషన్ కోసమని చెప్పి చార్జెస్ చేశామని విషయం తెలియచెప్పినారు. ల్యాండ్ ఎక్విజిషన్ గురించి ఎక్స్‌పెండించర్ 2214/ ఒక్కొక యూనిటికి ఇవ్వడం

జరిగింది. 6 సంవత్సరాలు లేటు అవడంవల్ల ఈ నాడు 44 వేల రూపాయలు ఫైనల్ కాస్టుగా ఫిక్సు చేశారు. డిసైడ్ చేసేటప్పుడు ఈ యొక్క ఇంటరెస్టు గురించి ఆలోచన చేయలేదు. యాక్టువల్‌గా 44 వేల రూపాయల మీద 19 1/2 శాతం ఇంటరెస్టు మీద రెట్రాస్పెక్టువిగా పే చేయడంవల్ల 44 వేల రూపాయలు నుంచి లక్షా 10 వేల రూపాయలు అయినది. ఇన్సిడెంటల్ చార్జీస్ అన్న విషయం మీద ఈ నాడు ఇన్సిడెంటల్ చార్జి ఏమి చేశారు అంటే ఆ యొక్క లోన్ కంటే ఇంటరెస్టు మీద ఇన్సిడెంటల్ చార్జీస్ పెట్టడంవల్ల ఇన్సిడెంటల్ చార్జీస్ పెరిగిపోయాయి. అదే సందర్భంలో ట్యాక్సీ ఆన్ ఇంటరెస్టు 3 శాతం అని చెప్పడం జరిగింది. సబ్జెక్టు కరక్షన్ సెంట్రల్ గవర్నమెంటు ట్యాక్సీ ఆన్ ఇంటరెస్టు వేవ్ చేసినటువంటిది మాకు తెలిసిన సమాచారం . ఈ సందర్భంగా వి.సి.గారు న్యాయం చేద్దామని ఉద్దేశ్యంతో ఈ యొక్క మంచి చర్య తీసుకొన్నప్పటికి ఈ నాడు లబ్దిదారులు విపరీతమైన డబ్బులు కట్టవలసిన అవసరం వచ్చింది. ఇన్సిడెంటల్ చార్జీస్ అన్నది ఇంటరెస్టు మీద కట్టవలసిన డబ్బు మీద కట్టాలి అనడంవల్ల అది కూడా ఎక్కువ అయిపోయింది. ట్యాక్సీ ఆన్ ఇంటరెస్టు 3 శాతం కూడా సెంట్రల్ గవర్నమెంటు వైవ్ చేసిందని నాకు ఉన్న సమాచారం . వెదర్ ఇట్‌ఈజ్ కరక్టు ఆర్ నాట్ ఇన్ఫరమేషన్ ఇట్ ఈజ్ సబ్జెక్టు టు వెరిఫికేషన్ అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం న్యాయం చేద్దామని ఉద్దేశ్యంతో ముందుకు వచ్చినప్పటికి కూడా లబ్దిదారులకు విపరీతమైన అన్యాయం జరిగింది. ముఖ్యంగా చెప్పాలంటే మీకు తెలుసు. మీరు కూడా కార్గిల్‌పార్కు అక్కడ ఎలాట్ చేద్దామనే ఉద్దేశ్యంతో ఉంటే వాళ్లు అంతా ముందుకు వచ్చారు. వాళ్లు అంతా లా బైండింగ్ పీపుల్ . వాళ్లు చాలా ఎంకరేజ్ చేశారు. అన్నీ కార్యక్రమాలలో కూడా పార్టిసిపేట్ చేశారు. ఏ మంచి కార్యక్రమంలో పార్టిసిపేట్ చేద్దామన్నా వాళ్లు పార్టిసిపేట్ చేయడం జరిగింది. అటువంటి పరిస్థితిలలో ప్రభుత్వం వారికి న్యాయం చేయడానకి ఏమి చర్యలు తీసుకుంటారని మీరు చెబితే నేను కన్విన్సు అవుతానని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మళ్లీ ఒకసారి వెరిఫై చేయమని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్ హైయ్యర్ కాంపెన్‌జేషన్ గురించి నిర్ణయించిన తరువాత నిర్ణయించడంవల్ల ఫైనల్ సెటిల్‌మెంటు కొంత ఆలశ్యం జరిగింది. ఈసభ్యులను పిలిపించి మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడు కొంత ఇంటరెస్టు కూడా రాయితీ ఇవ్వడం జరిగింది. ఇంటరెస్టు మీద మాత్రమే మూడు శాతం ట్యాక్సీ పడుతుంది లోన్ మీద కాదు. ఇన్సిడెంటల్ చార్జీస్ 5 శాతం వసూలు చేస్తున్నారు. బోర్డు తీసుకున్న నిర్ణయం ప్రకారం గా మొదట నుంచి కూడా ఆ విధంగా జరుగుతావున్నది. సభ్యులను పిలిపించి వాళ్లకి న్యాయం చేశారు. కొంత రేటు ఎక్కువ అని చెబితే మీటింగ్ ఏర్పాటు చేసి సభ్యులను ఒప్పించి చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్టు మరి కావాలంటే ఒకసారి మళ్లీ పరిశీలిస్తాము. గౌరవ సభ్యులకు వీలుంటే మీటింగకు వస్తే విసిగారు మిగతా సభ్యులు కూర్చొని చర్చించి వీలున్నంతవరకు చూస్తామని చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ: అధ్యక్షా, రీజనబుల్‌గా చేస్తామంటే మాకు ఏమి అభ్యంతరం లేదు. నన్ను రమ్మంటే నేను అటెండ్ అవుతాను.

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందే రీజన్‌బుల్‌గా చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కూడా వచ్చి చర్చించి ఏమి చేశారో ఒకసారి చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి): అధ్యక్షా, రాష్ట్రంలో గృహ నిర్మాణ మండలి నిర్మిస్తున్న కాలనీలు సకాలంలో నిర్మించకపోవడం కనీస ఇన్‌ఫ్రాస్టక్చర్, ప్రభుత్వం నిర్దేశించిన రోడ్లు కాని డ్రైనేజ్ కాని ఏలాంటి కార్యక్రమం చేయకుండా నిర్మాణం అక్కడ అస్తవ్యస్త పరిస్థితి ఉన్నందువల్ల లబ్దిదారులు ఆ గృహాలలోకి వెళ్లని విషయం యదార్దమేనా? గృహ నిర్మాణ మండలి ఇళ్లు నిర్మించే ముందే అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేస్తామని తెలియచేస్తారా?

శ్రీ పి.రామసుబ్బారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్టుగా కొన్ని చోట్ల గతంలో జరిగింది. ఆలస్యం అయినా పొసిషన్ ఇచ్చిన తరువాత డెవలప్‌మెంటు యాక్టివిటీస్ చేపట్టడం జరిగింది. ఆ విధంగా అసౌకర్య కల్గింది. గతంలో జరిగిన విషయం గమనించిన తరువాత ఆ విధంగా కాకుండా వాళ్లకి పొసిషన్ ఇచ్చి దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,డెవలప్‌మెంటు టెండర్సు పిల్చే విధానంలో మార్పుచేసి ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇకముందు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని మీద్వారా తెలియచేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎం .బుద్ధప్రసాద్(అవనిగడ్డ) :అధ్యక్షా, మహాశివరాత్రి పర్వదినం సందర్భంలో కృష్ణానదిలో 6గురు దుర్మరణం పాలవడం ఎంతో విచారకరమైన విషయం . కృష్ణానది స్నాన ఘట్టాలవద్ద తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంవల్ల ఈ దుర్ఘటనలు జరిగాయి. పవిత్రస్నానం చేయడానికి వేలాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా తగు బందోభస్తు చర్యలు తీసుకోకపోవడం విచారకరం . మా కృష్ణా జిల్లాలో విజయవాడ వద్ద నలుగురు, వేదాద్రివద్ద ఒకరు , గుంటూరు జిల్లా అమరావతిలో ఒకరు కృష్ణానదిలో మునిగి చచ్చిపోయారు. మాఘ పూర్ణిమ నాడు మా నియోజకవర్గంలో హంసలదీవి వద్ద స్నానానికి వెళ్లిన వృద్ధ దంపతులు చచ్చిపోయారు. పర్వదిన రోజుల్లో స్నానఘట్టాలవద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన దాఖలాలు ఎక్కడ కూడా కనిపించడం లేదు. నాన్‌నోటిఫై ప్రాంతాలలో స్నానం చేస్తావుంటే వాళ్లను నిరోదించడానికి చర్యలు చేపట్టలేదు. కేవలం అధికారులు అలక్ష్యం, ప్రభుత్వం అశ్రద్దవల్ల ఈ దుర్మరణాలు సంభవించాయి. ఇటీవల ఇసుక విపరీతంగా తవ్వడంతో నదిలో లోతు తెలియన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రత్యేకించి గ్రామాల సమీపంలో స్నానవాటికలుగా ఉపయోగపడుతున్న నదీ ప్రాంతాలలో ఇసుక త్రవ్వకుండా నిషేధం విధించవలసిన అవసరం ఎంతైనా వున్నది. మేము గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. ప్రభుత్వం దీనిని తప్పనిసరిగా పరిశీలన చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈ కృష్ణా నదిలో మునిగి చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియో ఇచ్చి వారి కుటుంబాలని ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.సీతారామ్:అధ్యక్షా, వారు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా సంబంధిత మంత్రివర్యులకు సమాచారం పంపించి తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

جناب سید سجاد - شہر حیدرآباد، سکندرآباد اور رنگاریڈی کے اطراف مسلم آبادی میں اضافہ ہوتا جارہاہے اور قاضیوں کی کمی محسوس کی جارہی ہے - ہماری پارٹی نے قاضیوں میں اضافہ کے تعلق سے حکومت سے نمائندگی کی تھی - اس پر حکومت نے قاضی زون بنانے کیلئے کلکٹر حیدرآباد، رنگاریڈی، کمشنر بلدیہ اور سکریٹری وقف بورڈ کو ہدایات جاری کی تھیں - ان آفیسرس نے اپنی اپنی رپورٹ حکومت کو روانہ کرکے چھ ماہ کا عرصہ ہوچکا لیکن محکمہ اقلیتی بہبود نے قاضی زون کے تعلق سے ابھی تک نوٹیفیکیشن نہیں دیا ہے - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ جلد سے جلد قاضی زون کے تعلق سے نوٹیفیکیشن جاری کریں - میں وزیر اقلیتی بہبود سے خواہش کرتا ہوں کہ اس تعلق سے شہر حیدرآباد کے ایم ایل ایز کی ایک میٹنگ طلب کی جائے تاکہ ہم بھی کچھ تجاویز پیش کرسکیں -

---

ఉ.10.00

శ్రీ కె.ఇ. ప్రభాకర్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవటం జరిగింది. ఖాజీల విషయమై మంత్రిగారికి చెప్పి తొందరలోనే చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

డా. ఎమ్.ఎస్. పార్థసారధి( కదిరి): అధ్యక్షా, కదిరి ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయాలని గతంలో నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఇప్పుడు కదిరి, నల్లమాడ ప్రాంతాలకు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయటంవల్ల అనేకరకాలైన సమస్యలు ఎదురయ్యేటువంటి అవకాశం ఉన్నది. రెవెన్యూ శాఖామంత్రిగారు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో ప్రయత్నం చేస్తున్నారా? ఎప్పటిలోగా ప్రారంభిస్తారు? ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోట్ చేసుకోవటం జరిగింది. గౌరవ రెవెన్యూ శాఖామంత్రిగారికి సమాచారం అందచేసి తగుచర్యల కోసం ప్రయత్నిస్తాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, ఇది అటవీశాఖకు సంబంధించిన అంశం. తునిక ఆకు గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు, ఇతర పేద ప్రజలకు జీవనాధారం. ఈ సంవత్సరం వన్య ప్రాణి సంరక్షణ పేరుతో తునికి ఆకు కోయటంపై నిషేధం విధించారు. ఆ తరువాత ఏజన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు, ఇతర పేదప్రజల ఇక్కట్లను గమనించిన సుప్రీంకోర్టు అభయారణ్యాలలో తునిక ఆకు కోయవచ్చునని తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ తునిక ఆకు సేకరణకు ముందుగా జరగవలసిన ప్రూనింగ్ జరగలేదు. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో 24 యూనిట్లకుగాను అనేక వందల గ్రామాల్లో తునికి ఆకు కోయటానికి టెండర్స్ పిలవలేదు. ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు షార్ట్ నోటీస్ ఇచ్చి గత నెల 17వ తేదీ నాడు పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ పేరుతో మరలా దీనిపై సంప్రదింపులు చేయాలని చూస్తున్నారు. వేలాది గ్రామాల్లో గిరిజనులు తునిక ఆకు కోయకుండా నష్టపోయే పరిస్థితి ఉన్నది. వెంటనే తునిక ఆకు సేకరణకు టెండర్లు పిలవాలి. ప్రూనింగ్ పనులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. అటవీశాఖ మంత్రిగారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాద్ కంటోన్మెంట్): అధ్యక్షా, హైదరాబాదు – సికిందరాబాదు జంటనగరాల మధ్య ఉన్న హుస్సేన్‌సాగర్ గట్టుపైన అనేకసార్లు రోడ్డు రిపెయిర్ చేయటంవల్ల రోడ్డు ఎత్తు ఫుట్‌పాత్‌కు సమానంగా పెరిగింది. వాహనాలు ఏ మాత్రం అదుపు తప్పినా యాక్సిడెంట్ అయి సరాసరి చెరువులో పడిపోయే ప్రమాదం ఉన్నది. గతంలో ఒకసారి బస్సు చెరువులో పడి ప్రయాణికులు చనిపోయారు, ఈ విషయం మీకు తెలుసు. ప్రతిరోజు వేలాది వాహనాలు హుస్సేన్‌సాగర్ గట్టుమీద వెళుతుంటాయి. ఫుట్‌పాత్ ఎత్తు పెంచితే ప్రమాదాలు తగ్గటానికి అవకాశం ఉన్నది. లేదంటే ఏరోజైనా ప్రమాదం జరగవచ్చును. మునిసిపల్ శాఖామంత్రిగారిని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దానిమీద తగిన చర్య తీసుకోబోతున్నాము.

శ్రీమతి హైమావతీదేవి, శోభ(ఎస్ కోట): అధ్యక్షా, నా నియోజకవర్గమైన ఎస్.కోటలోని గంట్యాడ మండలంలో డి.కె.పత్తి పంచాయితీ ఉన్నది. అక్కడకు వెళ్లాలంటే తాటిపూడినుండి గంటసేపు బోట్‌లో ప్రయాణం చేసి వెళ్లాలి. మధ్యలో ఎనిమిది గ్రామాలు ఉన్నాయి. 3,000 మంది గిరిజన జనాభా ఉన్నారు. పార్వతీపురం ఐ.టి.డి.ఎ. వారు నాలుగైదు సంవత్సరాల క్రితం ఒక బోట్ ఏర్పాటుచేశారు. ఆ బోట్ ప్రతి సంవత్సరం రిపెయిర్ రావటంవల్ల ఆ సమయంలో గిరిజనులు అక్కడనుండి రావటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈమధ్య కాలంలో సుమారు నెలరోజులపాటు ఆ బోటు పనిచేయనందున ఒక గిరిజనుడు కూడా చనిపోవటం జరిగింది. బోట్ రిపెయిర్ చేయాలన్న విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి నేను తీసుకువెళ్లటం జరిగింది. అయినప్పటికీ దీనిని రిపెయిర్ చేయించలేదు. టూరిజంవారు రెండు బోట్స్ వేయటం జరిగింది. ఆ బోట్స్‌లో గిరిజనులను ఎక్కించుకోవటంలేదు. ఇక్కడ సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. కనుక ప్రభుత్వం వెంటనే జిల్లాకలెక్టర్‌కు ఉత్తర్వులు ఇచ్చి వెంటనే బోట్‌ను రిపెయిర్ చేయించి గిరిజనులకు అందుబాటులో ఉంచాలి. బోట్ రిపెయిర్‌లో ఉన్నప్పుడు ఆల్టర్‌నేటివ్‌గా మరొక బోటు ఏర్పాటుచేస్తే గిరిజనులకు ఇబ్బందిలేకుండా ఉంటుంది. సుమారు 3,000 మంది గిరిజనులు ఇక్కడ ఉన్నారు. వీరు రోడ్డుకు వెళ్లాలంటే ఈ బోట్ తప్పితే మరొక సౌకర్యం లేదు. తక్షణమే చర్యలు తీసుకోవాలి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగు చర్య తీసుకుంటాను.

## అర్జీల సమర్పణ

డా. జి. చిన్నారెడ్డి: ఈ రాష్ట్రంలో 523 వెటర్నరీ పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి. సుమారు 265 వెటర్నరీ గ్రాడ్యుయేట్స్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్‌లలో రిజిస్టర్ చేయించుకుని ఉన్నారు. వారిని ఖాళీలలో అపాయింట్ చేయాలని కోరుతూ ఇచ్చిన పిటిషన్‌ను తమకు సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ టి. సన్యాసి అప్పలనాయుడు(గజపతినగరం): అధ్యక్షా, ఇది రెవెన్యూశాఖకు సంబంధించినది. నాంపల్లిలోని ప్రభుత్వ భూమిలో భారతీయ విద్యాభవన్ బిల్డింగ్ కట్టారు.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఉప్పుగూడ కల్లుకాంపౌండ్‌లో అనర్హులైన సభ్యులు ఉన్నారు. వారిని తొలగించాలని కోరుతూ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ ఆర్. శ్రీనివాస్(మిర్యాలగుడ): అధ్యక్షా, మిర్యాలగూడ నియోజకవర్గంలో నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఉన్న చెరువులకు సంబంధించిన సమస్య ఇది. చెరువులలో నీరు లేకపోవటంవల్ల పశువులు కూడా చనిపోతున్నాయి. దానికి సంబంధించిన పేపర్ కటింగ్స్ తమరికి పంపిస్తున్నాను.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీమతి కె. సురేఖ(సాయంపేట): అధ్యక్షా, పాలిటెక్నిక్ లెక్చరర్స్ పే స్కేల్స్ రివిజన్‌కు సంబంధించిన పిటిషన్ ఇది.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

MADAM SPEAKER: Tea-break for 10 minutes.

(Then the House adjourned at 10.07 a.m. for tea)

**(తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉ. గం .10. 28 ని.లకు సమావేశమయింది)**
**( గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

## స్పెషల్‌మెన్షన్

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి (కమలాపురం): స్పీకర్ సర్, ఇది దేవాదాయ శాఖకు సంబంధించిన అంశం. గతంలో పదిలక్షల రూపాయల ఆదాయం వచ్చే దేవాలయాలను 20 లక్షల రూపాయలకు అదేవిధంగా రు.15 లక్షల ఆదాయం వచ్చే దేవాలయాలను రు.50 లక్షలుగా పెంచుతూ అటువంటి దేవాలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా అసిస్టెంట్ కమీషనర్ క్యాడర్ వారిని నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ విధంగా అసిస్టెంట్ కమీషనర్ల స్థాయిని పెంపుదల చేసిన తరువాత 40 నుండి 50 వరకు అసిస్టెంట్ కమీషనర్ల పోస్టులు ఖాళీలున్నాయి. ఈ అసిస్టెంట్ కమీషనర్ పోస్టు యొక్క ప్రమోషన్‌కు గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, కమీషనరేట్లలోని సూపరింటెండెంట్లు, మరియు పి.ఎ.టు ఇ.ఓ. ఇన్ మేజర్ టెంపుల్స్ 3:3:1 రేషియా ప్రకారం అర్హులని ప్రభుత్వం నవంబర్, 2001లో జారీ చేసిన జి.ఒ.ఎమ్.ఎస్.నెం.72 లో తెలిపింది. అయితే ఇందులో గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు సంబంధించిన ప్రమోషన్లు కొన్ని కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయన్న ఉద్దేశంతో ప్రభుత్వం మిగతా కేటగిరీలకు సంబంధించిన వారి ప్రమోషన్లను కూడా పెండింగ్‌లో ఉంచింది. మిగతా కేటగిరీలకు సంబంధించిన వారి ప్రమోషన్ల విషయం ఖరారైంది కాబట్టి కావాలంటే పెండింగ్‌లో ఉన్న గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు సంబంధించిన ప్రమోషన్లు మాత్రం పెండింగ్‌లో పెట్టి మిగతా కేటగిరీలకు సంబంధించిన ప్రమోషన్ల విషయాన్ని ఖరారు చేసినట్లయితే ఖాళీగా ఉన్న అసిస్టెంటు కమీషనర్ల పోస్టులు కొన్ని అయినా భర్తీ అయ్యే అవకాశముంది కాబట్టి ఆ అంశంపై దృష్టి సారించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ 10.30

నేను అడిగేదేమంటే ఎప్పటిలోగా ఈ అసిస్టెంట్ కమిషనర్లను ఎపాయింట్ చేస్తారో దయచేసి మంత్రిగారు ఈ సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు తెలియజేసినట్లుగా లోగడ 42 అసిస్టెంటు కమీషనర్ పోస్టులకు, 70 డెప్యూటీ కమీషనర్ పోస్టులను భర్తీ చేసే విషయానికి సంబంధించి జీ.ఓ. నెం . 72 జారీ చేయడం జరిగింది. అయితే సీనియారిటీ వ్యవహారంలో కొంత టైము తీసుకుంది, నాలుగైదు నెలల కాలం అయిన మాట వాస్తవమే. అతి తొందరనోనే ఈ పోస్టులను భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడిః అధ్యక్షా, అతి తొందరలోనే అంటే రేపు, రేపు మాదిరిగానే అవుతుంది. ఎప్పటిలోగా ఈ పోస్టులను భర్తీ చేస్తారో ఈ సభకు మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. తొందరలోనే అంటే ఆరు నెలలు కావచ్చు, ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు కూడా అవుతుంది. ఖచ్చితంగా ఫలానా టైము లోపల భర్తీ చేస్తామని చెప్పమనండి. రెండవ, మూడవ కేటగిరీలకు సంబంధించిన ప్రమోషన్ల విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. టెంపుల్స్ వుండే ఫస్ట్ కేటగిరి గ్రేడ్–1 ఇ.ఓ. లకు సంబంధించి మాత్రమే కొంత సమస్య వుంది. వాళ్లకు సంబంధించిన పోస్టులను ఖాళీగా పెట్టి మిగతా రెండు కేటగిరీల పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ దండు శివరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియందు కాదు, ఆయన కూడా మినిష్టర్‌గా చేశారు. ప్రస్తుతం కమీషనర్‌గారు లేరు, క్యాంపులో వున్నారు. ఆయన రాగానే మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం . గౌరవ సభ్యులు చెప్పింది కూడా రీజనబుల్‌గా వుంది. మూడు శాతం గవర్నమెంట్ ఎంప్లాయిస్, మూడు శాతం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్, ఒక శాతం ఎండోమెంట్స్ డిపార్టుమెంటులో పని చేసే వారిని ఈ ప్రమోషన్ పోస్టులకు తీసుకోవడం జరుగుతుంది. సీనియారిటీ లిస్ట్ వ్యవహారం వారికి బాగా తెలుసు. వారన్నట్లు సమస్య వున్న వాటిని వదలేసి, మిగతా కేటగిరీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి స్టేట్‌మెంట్
## (గౌరవ ముఖ్యమంత్రిగారు 15.3.2002 నాడు ''గృహమిత్ర'' పథకాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా)

డా. కోడెల శివప్రసాదరావుః అధ్యక్షా, రాష్ట్ర వినియోగదారుల ప్రయోజనాల కోసం నూతనంగా ఏర్పాటు అవుతున్న ''గృహమిత్ర'' పథకం గురించి ఈ సభలో ప్రకటన చేసేందుకు అనుమతించిన మీకు ముందుగా మా ధన్యవాదాలు.

15.3.2002 తేదీన ప్రపంచ వినియోగదార్ల హక్కుల దినాన్ని పురస్కరించుకుని వినియోగదార్ల ముఖ్యంగా అల్పాదాయ వర్గాల ప్రయోజనం కోసం '' గృహమిత్ర '' అనే ఒక వినూత్న పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభిస్తున్నది. ఈ పథకం క్రింద ముందుగా పప్పులు, వంట నూనెలు, ఆరోగ్యకరమైన గోధుమ పిండి(అట్టా), రవ్వ, మైదా, రాగులు, జొన్న, అయొడైజ్డ్ ఉప్పు, సబ్బులు, క్లీనింగ్ పౌడర్, టీ, అగ్గిపెట్టెలు, ఎండుమిర్చి, కారంపొడి, చింతపండు, చింతపండు పేస్టు, ఉల్లిపాయలు, చక్కెర, సోనామసూరి బియ్యం, టూత్‌పేస్ట్, ఎక్సర్‌సైజ్ నోటు పుస్తకాలు వంటి అత్యవసరం వినియోగ సరుకులను నమ్మకమైన, నాణ్యత, సరసమైన ధరలతో వినియోగదారులకు సరఫరా చేయడం జరుగుతుంది.

ఈ పథకం యొక్క ముఖ్యోద్దేశ్యాలు ఈక్రింది విధంగా వున్నాయి.

అ. మార్కెట్ ధరకంటె తక్కువ ధరకు నాణ్యమైన సరుకులను వినియోగదార్లకు అందుబాటులో వుంచడం .

ఆ. అత్యవసర వినియోగ సరుకులు నాణ్యంగా, తూకం సరిగా వుండేటట్లు చూడడం .

ఇ. బహిరంగ మార్కెటులో అత్యవసర సరుకుల ధరలు తగ్గేటట్లు చూడడం .

ఈ. మారుతున్న బహిరంగ మార్కెటు పరిస్థితులకు అనుగుణంగా మరింత ఆచరణీయంగా, ఉపయుక్తంగా వుండేటట్లు ప్రస్తుతమున్న చౌకధరల దుకాణాల వ్యవస్థను పటిష్టపరచడం.

ఉ. అనేక స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తుల కోసం మార్కెటు సౌకర్యాలను సమకూర్చడం .

అత్యవసర వినియోగ సరుకుల నాణ్యతతోపాటు ధరల విషయంలో వినియోగదారులకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులను చేయాలన్నది ఈ పథకం ప్రారంభించడంలో ప్రభుత్వానికి గల ముఖ్యోద్దేశ్యం .

పౌరసరఫరాల కమీషనర్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి కమిటీ పథకం అమలును పర్యవేక్షించాలి. అంతేగాకుండా అవసర వస్తువులను గుర్తించి, ఆయా సమయాలలో ధరను నిర్ణయించాలి.

రాష్ట్రమంతటా ధరలు ఒకే రీతిగా వున్నపుడు, వినియోగదారునికి ఇచ్చే ధర, డీలర్ల మార్జిన్‌ను రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయించాలి. ఏమైనప్పటిప్పటికీ, ప్రతిపాదించిన ధరలలో జిల్లాల మధ్య తేడాలున్నపుడు, జాయింట్ కలెక్టర్ నేతృత్వం వహించే జిల్లా స్థాయి కమిటీ ప్రతి జిల్లాకు వినియోగదారునికి ఇచ్చే ధరను నిర్ణయించడం జరుగుతుంది. ఈ పథకంలో సబ్సిడీ అనే అంశం లేదు. పథకం క్రింద అనుకూలమైన ధరను భారీ స్థాయిలో నిర్వహణలు జరపడం ద్వారా మధ్యవర్తుల మార్జిన్‌ను, వారి ప్రమేయాన్ని తగ్గించడం ద్వారా సాధించడం జరుగుతుంది. పథకం క్రింద కంపెనీలు ప్రమోషనల్, మౌలిక సదుపాయాల వ్యయాలు తక్కువగా వుండడం మూలంగా అవి మంచి మార్జిన్‌తో, తక్కువ ధరలకు అందిస్థాయి. ఈ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన వస్తువులను మాత్రమే అమ్మవలసి వుంటుంది. ఈ పథకం ద్వారా నాణ్యత గల ఉత్పత్తులను విక్రయించేలా చూడాలి. నాణ్యత, ఆరోగ్య ప్రమాణాలపై ఎలాంటి రాజీ వుండదు. స్థానిక స్వయం సహాయ గ్రూపులు తయారు చేసిన ఉత్పత్తులను గుర్తించి, గృహమిత్ర కౌంటర్ల ద్వారా విక్రయించడానికి జిల్లా కమిటీలన్నిటినీ అనుమతించడమవుతుంది. అట్టి అన్ని వస్తువుల యొక్క వినియోగదారునికి ఇచ్చే ధరలను జిల్లా కమిటీలు నిర్ణయించాలి.

ఇప్పటి వరకు 22 కంపెనీలు, ఏజన్సీలకు చెందిన 31 అవసర వస్తువులను విక్రయించాలని నిర్ణయించడం జరిగింది. పథకానికి వినియోగదారుల నుండి మంచి స్పందన లభించగానే మరిన్ని వినియోగదారుల అవసర వస్తువులను కూడా వీటిలో చేర్చడం జరుగుతుంది.

సాధ్యమైన చోట, జిల్లా అంతటా పథకం క్రింద గుర్తించి ప్రకటించబడిన వస్తువులను పంపిణీ చేసే భాధ్యతను జిల్లా చౌకధర దుకాణాల అసోసియేషన్ చేపట్టవచ్చని ఉద్దేశించడం జరిగింది. అయితే ప్రస్తుతం వున్న ప్రభుత్వ ఏజన్సీల పంపిణీ నెట్‌వర్క్, అలాగే అవసరమైన చోట్ల ప్రైవేటు ఏజన్సీలను వినియోగించుకోవడానికి జిల్లా కమిటీలను అనుమతించడం జరిగింది. ప్రారంభంలో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల రెండింటి ప్రాతినిధ్యంతో ప్రతి జిల్లాలో దాదాపు 200, 250 చౌకధర దుకాణాలలో పథకాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించడం జరిగింది. పథకం నిర్వహణకు ప్రారంభంలో అవసరమైన వాటిని సమకూర్చిన పిదప, మెరుగుపరచి, వర్తింపును విస్తరింపజేయాలని ప్రతిపాదించడం జరిగింది.

రాష్ట్రంలోని వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడానికి, తోడ్పాటును అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన యత్నాన్ని, చొరవను గౌరవ సభ్యులందరూ ప్రశంసిస్తారని నేను ధృడంగా నమ్ముతున్నాను.

మార్చి 15వ తారీఖున ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఈ గృహమిత్ర కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభిస్తారని తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. దీనికి సంబంధించి ఏవైనా సూచనలు, సలహాలు ఇవ్వదలుచుకుంటే గౌరవ సభ్యులు ఇవ్వాలని కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, మొన్న మేము వాయిదా తీర్మానం ఇచ్చినపుడు ఆర్‌డిఎస్ పై మంత్రిగారు వచ్చిన తర్వాత ఒక స్టేటుమెంటు ఇప్పిస్తామని లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు ఆరోజు హౌస్‌లో చెప్పారు. దయచేసి ఇప్పుడు ఇప్పించమని చెప్పండి.

MR. DEPUTY SPEAKER: The matters posted under Rule 74 and 304 are postponed. Now, discussion on Demands for Grants.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః కాలింగ్ అటెన్షన్ కూడా లేదా? ఇదేమిట ండీ? ముందు దాన్ని పూర్తి చేయండి. టైము10.30 కూడా కాలేదు, అప్పుడే డిమాండ్స్‌పై చర్చ టేకప్ చేస్తున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః డిమాండ్స్ కావడం లేదని స్పీకర్‌గారు మిగతా వాటిని వాయిదా వేసి, డిమాండ్స్‌ను టేకప్ చేయాలని నిర్ణయించారు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః లేదు, మేము దీనికి ఒప్పుకోలేదు. కాలింగ్ అటెన్షన్ అయిన తర్వాత డిమాండ్స్‌ను టేకప్ చేయాలని చెప్పాం . 304 లను ఒక వారం రోజు నుంచీ పోస్ట్‌పోన్ చేస్తూనే వున్నారు. క్వశ్చన్ అవర్ అయిన తర్వాత 304లు రాకండా పోతున్నాయి. ఇప్పుడు కాలింగ్ అటెన్షన్ ను టేకప్ చేయాలని కోరుతున్నాను. అది కాకుండా డిమాండ్స్‌ను టేకప్ చేస్తామంటే దానికి మేము ఒప్పుకోలేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః స్పీకర్ గారి ఛేంబర్‌లో మాట్లాడినపుడు, ఈరోజు కాలింగ్ అటెన్షన్ మోషన్స్‌ను వాయిదా వేసి డిమాండ్స్ మొత్తాన్ని పూర్తి చేయాలంటే కాదని నేను అనలేదు, ఒప్పుకున్నాను. అయితే మీరు ఇప్పుడు ఏవిధంగా చేద్దామన్నా దానికి నేను ఒప్పుకుంటాను.

ఉ.10. 40

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యంత ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## 1. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లకు వేతనాలు చెల్లించకపోవడాన్ని గూర్చి

శ్రీ కరణం రామచంద్రరావు:- అధ్యక్షా, ఆవశ్యకత ఆధారంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫ్యాకల్టీస్ నియమించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అవసరాన్ని ఆధారంగా చేసుకొని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విషయంలో కళాశాల అభివృద్ధి కమిటీ కాంట్రాక్ట్ ఫ్యాకల్టీని నియమిస్తుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఫ్యాకల్టీకి నెలకు రు. 5000 గౌరవ వేతనాన్ని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలలోని ఫ్యాకల్టీకి నెలకు రు. 4000 గౌరవ వేతనాన్ని చెల్లించడం జరుగుతున్నది. గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో వున్న కళాశాలలలోని ఫ్యాకల్టీకి నెలకు రు. 1000 అదనపు గౌరవ వేతనాన్ని చెల్లించడం జరుగుతున్నది. వారికి విద్యా సంవత్సరంలో ఆఖరి పని దినం వరకు సుమారు పది మాసాలకు గౌరవ వేతనాన్ని చెల్లించడమవుతుంది. కళాశాలలు సుమారు రెండు మాసాలు సెలవులో వుంటాయి. ఆవశ్యకత ప్రాతిపదికగా, కాలానుగుణంగా ఫ్యాకల్టీని నియమించే అవసరాన్ని సమీక్షించవలసి వుందని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

2. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలల్లో 1109 మంది అభ్యర్థులను, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1913 మంది అభ్యర్థులను నియమించడం జరిగింది. కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి గౌరవ వేతనాన్ని చెల్లించడం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి కేటాయింపులు చేయలేదు. అందుచేత గౌరవ వేతనాన్ని చెల్లించడానికి కళాశాల ప్రణాళిక, అభివృద్ధి మండళ్లకు అధ్యక్షులుగా కూడా వున్నట్టి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు గౌరవ వేతనాలను పంపిణీ చేయడం కోసం రు. 4. 90 కోట్ల మొత్తాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. తిరిగి సర్దుబాటు చేయడం ద్వారా కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు గౌరవ వేతనాన్ని చెల్లించడానికి చర్య తీసుకోవడమైనది. అదేవిధంగా, ప్రభుత్వ జానియర్ కళాశాలలలోని ఫ్యాకల్టీ గౌరవ వేతనానికి గాను కళాశాల అభివృద్ధి కమిటీలకు ప్రభుత్వం రు. 12.97 కోట్ల మొత్తాన్ని ఇదివరకే విడుదల చేసింది. హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ అండ్ ఎకౌంట్స్ డైరెక్టర్ అవసరమైన ఆథరైజేషన్‌ను కూడా జారీ చేశారు.

3. తదుపరి విద్యా సంవత్సరానికి అవసరమా, లేదా అనే విషయాన్ని కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ సమీక్షించి తదనుసారంగా చర్య తీసుకోవడమవుతుంది. కళాశాలలను తిరిగి ప్రారంభించిన మీదట, పనిభారం, ఖాళీ పదవుల లభ్యత, ఫ్యాకల్టీ నిర్వహణ వంటి వాటిని ఆధారంగా చేసుకొని విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని అనసరమైన ఫ్యాకల్టీ ఖచ్చితమైన సంఖ్యను నిర్ణయించడమవుతుంది. కాబట్టి కాంట్రాక్టును రెన్యువల్ చేయడం సాధ్యం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు సంబంధించినంతవరకు, వారిని ప్రతి సంవత్సరం ఏప్రిల్‌లో తగ్గించి, మరలా మరొక పద్ధతిలో అప్లయ్ చేస్తే వారికి యిస్తున్న పరిస్థితి వుంది. మరొక విషయం ఏమంటే, ఎప్పుడు ఎవరికి ప్రమోషన్ వచ్చి వచ్చినా, కాంట్రాక్ట్ లెక్చరర్ వెళ్లిపోవలసిందే. ఎవరయినా ట్రాన్స్‌ఫర్ అయి వచ్చినా ఈయన వెళ్లిపోవలసిందే. వీరికి ఉద్యోగ భద్రత లేదు. కనీసం ఆరు నెలలపాటు పనిచేయగలుగుతాను అనే భరోసా లేదు. కాంట్రాక్ట్ సిస్టమే సరియైనది కాదనుకుంటే అందులోను వీరికి గ్యారంటీ లేదు. అభద్రతాభావంతో లెక్చరర్స్ పని చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు సంబంధించి ప్రభుత్వం ఆపింది అంటూ ఏమీ లేదు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఈ విధంగా పని చేస్తున్న టీచింగ్ స్టాఫ్‌ను ప్రతి సంవత్సరం ఏప్రిల్‌లో తగ్గించి, మరలా రెన్యుయల్ చేస్తున్నారు. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రతి సంవత్సరం యిదేవిధంగా టీచింగ్ స్టాఫ్‌ను రెన్యుయల్ చేసుకుంటున్నారు. పారా మెడికల్ స్టాఫ్‌ను ప్రతి సంవత్సరం రెన్యుయల్ చేస్తున్నారు. పోలీస్ శాఖలోని ఫోరెన్సిక్ సిబ్బందిని కూడా రెన్యుయల్ చేస్తున్నారు. ఈ యొక్క కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు కనీస భద్రత లేకపోవడం వల్ల, అభద్రతా భావంతో పని చేస్తున్నారు. జూనియర్ కళాశాలలలోపని చేస్తున్న 3000 మంది, డిగ్రీ కళాశాలలలో పని చేస్తున్న 1500 మంది, మొత్తం 4500 మందికి ప్రతి నెలా జీతాలు రావడం లేదు. వారు ఒకవైపు అభద్రతా భావంతో, మరొక వైపు అర్థాకలితో బాధపడుతున్నారు. వారు తమ సమాధానంలో డబ్బు యిచ్చినట్లుగా చెప్పారు. పదమూడు నెలలుగా కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు జీతాలు లేవు. నేను అంటున్నాను – ఏ రోజు భోజనం ఆరోజు చేస్తేనే ఒక్కొక్కప్పుడు డైజెస్ట్ కాదు. 13 నెలల జీతం

ఒకేసారి యిస్తే, 13 నెలలు ఆకలితో వుండి 14 వ నెల ఒకేసారి భోజనం చేసినట్లు లేదా? మీరు యిచ్చే వేతనానికి ప్రతి నెల వస్తుందనే భద్రత లేదు. కంటిన్యుయస్‌గా జాబ్ వుంటుందనే భద్రత లేదు. ఒక వైపు విజన్ 2020 మంచి కార్యక్రమం తీసుకున్నారు. నాలెడ్జ్ సొసైటీని తయారు చేస్తామని అన్నారు, మంచిదే. కానీ ఈరకంగా చేస్తే ఆవిధంగా అవుతుందా? అధ్యక్షా, తమ ద్వారా మనవి చేస్తున్నాను. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు సంబంధించి , వారు ముఖ్యమంత్రిగారికి కూడా బహిరంగ లేఖ వ్రాశారు. '' కాంట్రాక్ట్ కూలీలుగా మారిన కాంట్రాక్ట్ లెక్చరర్స్ '' వారు. పిజి, ఎంఏ, యంఫిల్ చేసిన వారు. వారికి కనీస భద్రత లేకపోవడంవల్ల నష్టం జరుగుతోంది. ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు క్యాటగారికల్‌గా ఎస్యూరెన్స్ యిచ్చి, వారిని రెగ్యులరైజ్ చేయాలని, ఈ రకంగా అస్పష్టమైన సమాధానం కాకుండా స్పష్టమైన సమాధానం యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ): అధ్యక్షా, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా వున్న లెక్చరర్ పోస్టులను కాంట్రాక్ట్ లెక్చర ర్స్ ద్వారా భర్తీ చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? ఆ ఆలోచన వుంటే, ఎప్పటిలోగా అమలుచేస్తారు? కళాశాలలు ప్రారంభమైన తరువాత చాలా ఆలశ్యంగా కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను భర్తీ చేయడం వల్ల విద్యార్థులకు విద్యా వసతి లేక యిబ్బందిపడుతున్న మాట వాస్తవమా? ఇప్పటికైనా కళాశాలలు ప్రారంభం కాకముందే కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను నియామకం చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? కాంట్రాక్ట్ లెక్చరర్స్‌గా ఐదు సంవత్సరాల కాలం పూర్తి చేస్తే, వారిని రెగ్యులరైజ్ చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా? కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను వేల్యుయేషన్ కొరకు, యిన్‌విజిలేషన్ కొరకు నియమించే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారి దృ ష్టికి తీసుకువస్తున్నాను. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు జీతాలు సక్రమంగా అందకపోవడమే కాకుండా, కాంట్రాక్ట్ విధానంలో కూడా పారదర్శకత లేకుండా వున్న విషయం, ఇతర ఆరోపణలతో ముఖ్యమంత్రిగారికి లేఖ కూడా వ్రాశారు. నోముల నర్సింహయ్య గారు తెలిపిన అంశాలతో వారు లేఖ వ్రాశారు. మరలా అదే మాట్లాడితే చర్విత చర్వణం అవుతుంది. కాంట్రాక్ట్ లెక్చరర్స్ సెలక్షన్‌కు సంబంధించి సెట్ ఆఫ్ గైడ్‌లైన్స్ పెట్టి, ముందుగానే కాలపరిమితిని నిర్ణయించి, వీరి జీతాలు ప్రతి నెల సక్రమంగా అందేటట్లుగా చేస్తే బాగుంటుంది. వీటన్నింటిని దృ ష్టిలో వుంచుకొని సమాధానం చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, మొట్టమొదటిసారిగా కాలేజెస్‌లో వున్న అవసరాన్నిబట్టి ఫ్యాకల్టీని నియమించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువల్ల బడ్జెట్‌లో డబ్బును సమకూర్చుకోలేనందువల్ల జీతాల చెల్లింపులో జాప్యం జరిగిన మాట వాస్తవం . అందువలన రావలసిన మొత్తాన్ని ఈ సంవత్సరం జూనియర్, డిగ్రీ కళాశాలలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌కు యివ్వడం జరిగింది. పే అండ్ ఎకౌంట్స్ వారికి ఆథరైజేషన్ యిచ్చారు. మూడువేల పైచిలుకు మందికి చెల్లించడం జరిగింది. ఎపాయింట్‌మెంట్స్‌కు సంబంధించి కమిటీలు వున్నాయి. కాలేజ్ ప్రిన్సిపాల్స్, సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్, పక్క కాలేజ్ ప్రిన్సిపాల్‌లతో కూడిన కమిటీల ద్వారా సెలెక్షన్స్ జరుగుతున్నాయి. సెలక్షన్స్‌లో, అభ్యర్థుల యొక్క అర్హత, క్వాలిఫికేషన్స్, ఎక్స్‌పీరియెన్స్ బట్టి చేస్తున్నారు. అందులో పొరబాట్లు జరగడం లేదు. ఎయిడెడ్ కళాశాలల్లో యస్‌సి, యస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీల భర్తీ గురించి మాత్రమే పర్మిషన్ వచ్చింది. కాంట్రాక్ట్ లెక్చరర్స్ విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇంకా నిర్ణయం తీసుకోలేదు. వేరే విధులకు అనుమతించే విషయంలో సూచనలు వచ్చాయి. అవన్నీ పరిశీలిస్తాము. పర్టిక్యులర్ పీరియడ్ కోసం నియామకం చేసే విషయం నర్సింహయ్యగారు చెప్పారు. అవన్నీ పరిశీలించి తదుపరి చర్యలను గురించి నెక్స్ట్ యియర్ ఆలోచన చేస్తాము.

ఉ 10.50

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, ఈరోజు జూనియర్ కాలేజెస్‌లో, డిగ్రీ కాలేజెస్‌లో లెక్చరర్ల నియామకం చాలా అస్తవ్యస్తంగా ఉంది. మినిస్టరు గారు చెప్పిన దానిలో, నర్సింహయ్య గారు చెప్పిన దానిలో ఏజెన్సీ ప్రాంతంలో, గిరిజన ప్రాంతంలో

ఉన్న కంట్రాక్టు లెక్చరర్లు 10 నెలలు ఉండడం అంటే మిగతా రెండు నెలలు వారేమి కావాలి? పిట్టను కొట్టి పొయ్యిలో పెట్టినట్లు ఎప్పుడు ఆకలి వేస్తే అప్పుడే అన్నట్లుగా ప్రభుత్వం చేస్తున్నది. ప్రభుత్వం శాశ్వతంగా గిరిజన ప్రాంతాలలో ఉన్న కాలేజీలలో పర్మనెంట్ లెక్చరర్లను అపాయింట్ చేయాలి. నా నియోజక వర్గం చింతూరు, దుమ్ముగూడెం ఏజెన్సీ ప్రాంతంలో వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఇటీవలే కొంతమంది లెక్చరర్లను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి తీసుకు వచ్చి వేశారు. జూనియర్, డిగ్రీ కాలేజీలలో ఏజెన్సీ ప్రాంతాలలో కంట్రాక్ట్ బేసిస్ మీద కాకుండా పర్మనెంట్‌గా లెక్చరర్లను వేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో మీరు అదనంగా రు.1000 లు ఇచ్చినా మిగతా రెండు నెలలు ఏమి కావాలి? ఆ రెండు నెలలకు కూడా వేతనం ఇవ్వడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు? ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ వేకెన్సీలు జూనియర్, డిగ్రీ కాలేజెస్‌లో ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయి?

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పుడు ఈ జూనియర్ కాలేజెస్‌లో ఏ కాలేజెస్ లో కూడా వాచ్‌మన్ లేరు. కాలేజెస్‌లో లేబరేటరీ సామానులు, స్పోర్ట్స్ సామానులు చాలా ఉంటాయి. ఎక్కడ నుంచి అయినా ఎక్స్‌ట్రా ఉన్న స్టాఫ్‌ను డెప్యుటేషన్ మీద తీసుకు వచ్చి వేయండి. కంట్రాక్ట్ పద్ధతిలో నైట్ వాచ్‌మన్‌లను ఇతర సిబ్బందిని తీసుకురండి. నైట్ వాచ్‌మన్ లేకపోతే సామానుకు భద్రత లేకుండా ఉంది. రెండవ విషయం. కంట్రాక్టు పద్ధతిలో లెక్చరర్లను వేయడమే లేటుగా వేస్తున్నాము. వేసిన తరువాత మధ్యలో డిస్టర్బెన్స్ లేకుండా ఆ ఇయర్ ఎండింగ్ వరకు ఉంచాలి. కాలేజీ మధ్యలోనే తీసి వేస్తున్నారు. ఆ నాలుగు మాసాలైనా పూర్తిగా ఉంచడానికి అవకాశం ఉందా, లేదా?

శ్రీ కరణం రామచంద్ర రావు:- అధ్యక్షా, టీచింగ్ స్టాఫ్ వరకు కంట్రాక్టు పద్ధతిన అపాయింట్ చేయాలని ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకున్నాము. దాని ఫలితంగా జూనియర్ డిగ్రీ కాలేజెస్‌లో లెక్చరర్లను అపాయించ్ చేస్తున్నాము. నైట్‌వాచ్‌మన్‌ను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను సర్‌ప్లస్‌గా ఉన్నచోట రీడిప్లాయ్‌మెంట్ ద్వారా నైట్ వాచ్‌మన్‌లు లేని చోట్ల నాన్ టీచింగ్ స్టాఫ్‌లేని చోట్ల కూడా అడ్జస్ట్ చేయాలనుకున్నాము. ఆ ప్రక్రియ కొద్ది రోజులలో పూర్తి చేస్తాము. కళాశాలలకు సంవత్సరంలో రెండు నెలలు సెలవులు ఉంటాయి. కంట్రాక్టు పద్ధతి అంటే 10 నెలలు ఉంటుంది. అందుకని రెండు నెలలు ఇబ్బంది వస్తున్న మాట యదార్థమే. అసలే ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. పది నెలలైనా వీరికి అవకాశం కల్పించాలనే చేస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలు దృష్టిలో పెట్టుకుని ముందు, ముందు ఇంకా కొన్ని ఇంప్రూవ్‌మెంట్స్ చేసే ప్రయత్నం చేస్తాము.

DEPUTY SPEAKER: Now, I call the attention of the Minister for Revenue under Rule 74 of the Assembly Rules regarding stoppage of illegal activities of the land grabbing of prime Government land in Tekkali town in Srikakulam district.

## 2. టెక్కలి పట్టణంలో ప్రధానమైన ప్రభుత్వ భూమి కబ్జాను గురించి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: One Sri Govinda Chandra Harichandana Jaga Dev s/o late Lakshminarayana Harischandana Jaga Dev, r/o Tekkali Town, Srikakulam district purported to be the next legal representative of Ex-Jamindar of Tekkali Jamin Estate filed a suit before the Senior Civil Judge Court, Sompeta in O.S.No.25/2001 against Sri Gannavarapu Padmanabham s/o late Satyanarayana, Ex-Member of Tekkali Club and Sri Nettimi Laxmanarao s/o Late Suryanarayana being associated to Ex-Member of the Club and obtained ex parte decree for the land admeasuring Ac.0.93 cents in Sy.No.389/3 which is locally called both as "The Tekkali Club/Tekkali Town Hall" and also obtained orders on 28.12.2001 duly filing E.P. in E.P.No.27/2001 in the same court for construction of compound wall to the said scheduled property. The Sy.No.389/3 covering an extent of Ac.0.93 cents of Raghunadhapuram village classified as Government Poramboke (Tekkali Club) as per Revenue records. The Mandal Revenue Officer, Tekkali is also contesting on behalf of the Government by filing

a petition u/s 47 CPC before Senior Civil Judge, Sompeta against execution of decree and to declare the Mandal Revenue Officer as party, since the land in question belongs to Government Poramboke.

The Raghunadhapuram village which at present known as Tekkali Club was taken over by the Government in the year 1951 under the provisions of Estates Abolition Act, 1948 and Survey Settlement rates were introduced during 1961. All the communal lands in the village vest with Government ie., Gram Panchayat, Tekkali. The suit scheduled land is recorded as Tekkali Club with Assessment No.1424/2000 with a house tax of Rs.147/- per annum with old Assessment No.943 and it is in the name of Secretary, Town Hall in Gram Panchayat records with four structures. The survey was taken up in the year 1921 and connected street sketch No.135 is of Tekkali Town Hall and both Revenue and Gram Panchayat records clearly show that the land in question denoted as Town Hall.

Sri Satharu Lokanadham, Vice President of the Club, Sri S.Adinarayana, Secretary of Town Hall Club and Dr. K.Ramamohana Rao and 29 other villagers of Tekkali are agitating for the restoration of the Club/Town Hall in question stating that the Club/Town Hall building furniture, boundary wall etc., are being dismantled by Sri Govinda Chandra Harichandana Jaga Dev and 4 others with the assistance of police. Consequently a dispute arose between Sri S.Lokanadham, Vice President of the Club and others and Sri Govinda Chandra Harichandana Jaga Dev and 4 others, which was likely lead to a breach of peace and therefore, the Revenue Divisional Officer, Tekkali issued orders u/s 145 Cr.P.C. in Rc.No.2/2002 dated 13.2.2002 restraining both parties to enter into the Town Hall club site until actual possession of rights are decided by the competent Court.

Sri Govinda Chandra Harishandana Jaga Dev s/o late Laxminarayana Harichandana Jaga Dev has filed W.P.No.1077/2002, impleading the District Collector, Srikakulam, Revenue Divisional Officer, Tekkali and Mandal Revenue Officer, Tekkali as respondents. The Collector, Srikakulam has requested the Government Pleader for Revenue, High Court of Andhra Pradesh, Hyderabad to contest the case on behalf of the respondents. The Collector, Srikakulam has requested the Government Pleader for Revenue, High Court of Andhra Pradesh, Hyderabad to contest the case on behalf of the respondents. The Collector, Srikakulam has been taking neessary action to safeguard the Government interests.

డా. కె. రేవతీ పతి(టెక్కలి):– రెస్పెక్టెడ్ స్పీకర్ సర్. శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న రెవిన్యూ డివిజన్. అటువంటి టెక్కలి హెడ్‌క్వార్టర్సులో సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సుమారు 100 సంవత్సరాల క్రితం ప్రభుత్వ స్థలాలుగా గుర్తించిన కొన్ని స్థలాలను స్థానికంగా ఉన్న కొంతమంది ల్యాండ్ గ్రాబర్స్ కొంతమంది పెద్దల సహాయంతో ఖాళీగా ఉన్న స్థలాలను ఆక్రమించి రియల్ ఎస్టేట్స్‌గా మార్చడం లేకపోతే ప్రజల చందాలతో కలక్టు చేసి కట్టిన కట్టడాలను కూలదోయడం అదే విధంగా ప్రభుత్వం కొన్ని నిర్మాణాలు చేపడితే కూలగొట్టడం జరుగుతోంది.

ఉ. 11.00

ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి చాలా ఇబ్బంది కలిగించే పరిస్థితి టెక్కలి టౌన్‌లో ఏర్పడింది. దీనికి ఉదాహరణగా ఇప్పుడు గౌరవ మంత్రిగారుచెప్పిన 398/3 సర్వే నెంబరులో వున్న కోటి రూపాయల పైన అత్యంత విలువ చేసే స్థలం బస్ స్టాండ్ ఎదురుగా, జూనియర్ కాలేజ్ ఎదురుగా వున్న సుమారు 93 సెంట్ల స్థలాన్ని 1931వ సంవత్సరంలోనే టెక్కలి రాజుగారు ప్రజల సౌకర్యార్థం దానిని ప్రభుత్వ పరం చేయడం జరిగింది. ఆ తరువాత అప్పుడు డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గా వున్న కె.ఆర్. శాస్త్రిగారు కొన్ని కల్చరల్ యాక్టివిటీస్ కండక్ట్ చేసి కొంత సొమ్మును కలెక్ట్ చేసి దాని ద్వారా ఆ 93 సెంట్ల స్థలంలో ఒక బంగ్లాను నిర్మించడం జరిగింది. 1921వ సంవత్సరములో రిజిస్ట్రేషన్ చేయబడిన టెక్కలి సోషల్ క్లబ్ తాలూకు మెయిన్‌టెనెన్స్ నిమిత్తం స్థానికంగా వున్న ఆర్.డి.ఓ.ను కమిటీ ఛైర్మన్‌గా వుంచుతూ స్థానికంగా వున్న కొంత మంది డాక్టర్సను, ఇంజనీర్సను, ఇతర పెద్దలను సభ్యులుగా వుంచుతూ ఆ సోషల్ క్లబ్‌ను మెయిన్‌టైన్ చేయడం జరుగుతూ వున్నది. కాలక్రమేణ ఎప్పుడైతే ఆ టెక్కలి బంగాళా కాస్తా పాతపడ్డదో, కమిటీ తాలూకు ఆదరణ కూడా తగ్గిందో కొంత మంది ల్యాండ్ గ్రాబర్స్ రాజ వంశీయులను అప్రోచై వాళ్ల ద్వారా

పవర్ ఆఫ్ అటార్నీని పొంది సోంపేట కోర్టులో కేసు కూడా దాఖలు చేయడం జరిగింది. ఇప్పుడు గౌరవ మంత్రిగారు చెప్పిన లక్ష్మణ్‌రావుగారు, సత్యనారాయణగారు వీరి ఇద్దరిపేర కోర్టులో మ్యానేజ్ చేస్తూ కోర్టును తప్పు త్రోవ పట్టిస్తూ స్థానికంగా ఈ ఇద్దరు వ్యక్తులు లేరని సమన్స్‌కూడా వారికి అందనియ్యకుండా, ఛైర్మన్‌గా వున్న ఆర్.డి.ఓ.గారికి సమన్స్ రానియ్యకుండా చేసి ఎక్స్‌పార్టీ డిక్రీ తీసుకోవడం జరిగిందని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ విధంగా చేసి ఆల్‌రడీ కన్‌స్ట్రక్ట్ అయిన చక్కనైన సోషల్ క్లబ్ భవనాన్ని మిషనరీతో డిస్‌మ్యాంటల్ చేసే పరిస్థితికి వారు వచ్చారంటే అంతవరకు చర్యలు తీసుకోవలసిన అధికారులు ఎందుకు పూరుకున్నారు? ఉదాహరణకు మాత్రమే చెబుతున్నాను. పిల్లలబొంద అనే చక్కనైన మంచి విలువ కలిగిన ప్రభుత్వానికి చెందిన స్థలం వున్నది. దానిలో ప్రైవేట్ వ్యక్తులు చాలా మంది భూమి ఆక్రమణ చేసి బిల్డింగులు నిర్మాణంచేయడం జరిగింది. అదే విధంగా పట్టు మహదేవ కోనేరు ప్రభుత్వ ఆస్తిగా ప్రభుత్వ రెవిన్యూ రికార్డ్స్‌లో వున్నది. ప్రభుత్వం కొంత ధనాన్ని వెచ్చించి ఆ చెరువు గట్టు ప్రక్కన వున్న ప్రాంతాన్నంతా ఒక పార్కుగా తయారుచేయాలని, అదే విధంగా ఒక షాపింగ్ కాంప్లెక్స్ కూడా కట్టాలని, ఆ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన రోడ్డు విస్తరణలో నిరాశ్రయులైన చిల్లర వ్యాపారస్తులకు స్థానం కల్పించడానికి లీజుకు ఇవ్వాలనే దృక్పధంతో 40 షాప్స్ కట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీదట ఎవ్వరైతే దురాక్రమదారులు అవనీయ్యండి, రాజవంశీయులకు సంబంధించిన వారు అవనీయ్యండి కోర్టు లిటిగేషన్ పేరిట, కోర్టు లిటిగేషన్ ముసుగులో ప్రభుత్వం చేబడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధాలు ఏర్పరచడం అవనీయ్యండి, లేదా ఖాళీగా వున్న కోట్లాది విలువ చేసే స్థలాన్ని దురాక్రమణ చేయడం అవనీయ్యండి చేపడుతున్న కార్యక్రమాల విషయంలో గౌరవ మంత్రిగారు తప్పనిసరిగా ఇన్వాల్వ్ అయి ప్రభుత్వ ఆస్తులనుకాపాడవలసిందిగా మనవిచేస్తున్నాను. అదే విధంగా ఈరోజుసోషల్ క్లబ్ ను దురాక్రమణ చేసి రియల్ ఎస్టేట్‌గా చేయాలనుకుంటున్నారు. అల్‌రడీ కలెక్టర్‌గారు ఇన్వాల్వ్ అయ్యారని అన్నారు. చాలా సంతోషం. గవర్నమెంట్ థర్డ్ పార్టీగా ఇంప్లీడ్ అయి ప్రభుత్వ ఆస్తులను దక్కించుకోవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవిచేసుకుంటున్నాను. అదే విధంగా ప్రభుత్వ ఆస్తులలో ప్రైవేట్ వక్తుల కట్టడ నిర్మాణాలకు అక్కడ లే ఔట్లు లేకుండా స్థానికంగా వున్న పంచాయతీ అధికారులు ఏ విధంగా వారికి ప్లాన్ అప్రూవల్ ఇస్తున్నారనే విషయాలకు సంబంధించి ప్రభుత్వం చొరవ తీసుకుని వారిపైన చర్య తీసుకుని ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిందిగా మనవిచేసుకుంటూ మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, There is no difference of opinion. Definitely the Government properties have to be protected and we have to take action. As regards the issues he has now mentioned, I will get them looked into.

Mr. DEPUTY SPEAKER: 304 Matters viz., 'Sale of Sugar Factories and Spinning Mills in the State', and 'Giving children on adoption to the in-eligible persons from the custody of the Government' are postponed.

## 2002-2003వ సం .పు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) డిమాండ్స్‌పై చర్చ (ఆరవరోజు)

అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం

అభ్యర్థన నెం . XLVIII (48) – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XLVI (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల
వరద నియంత్రణ
అభ్యర్థన నెం . XLVII (47) – మధ్యతరహా నీటి పారుదల
అభ్యర్థన నెం . XLIX (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి(నందికొట్కూరు):- అధ్యక్షా, రాష్ట్ర ప్రజానీకం యొక్క, దేశ ప్రజానీకం యొక్క జీవన ప్రణామాలు మార్చే అవకాశం ఈ నీటిపారుదల రంగం మీద ఏంతైనా వున్నదని గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా ప్రపంచంలో వున్న నదీ జల వనరుల వలన అదృష్టవశాత్తు మన దేశంలో దాదాపుగా 1/6వ వంతు నీరు మనకు లభ్యం అవుతున్నది. ఏ దేశంలో లేని విధంగా అనేక నదులు మన దేశంలో పారుతున్నాయి. ఉత్తర భారత దేశంలోనే దాదాపుగా 75 శాతం నదీ వనరులు వుండగా సగం భూ భాగమైన ఈ దక్షిణ భారత దేశంలో కేవలం 25 శాతం జల వనరులు వున్నాయి. ముఖ్యంగా ఈ దారిద్ర నివారణ కావాలన్నా, గ్రామీణ వ్యవస్థలో మార్పు రావాలన్నా, గ్రామాలలో అనేక సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రజల ఆకలి తీరాలన్నా తాను నమ్ముకున్న వ్యవసాయాన్ని సాగిస్తున్న మన జనాభాలో వున్న 75 శాతం ( ఆ మాటకు వస్తే సరిగ్గా లెక్కలు వేస్తే ఇది 80 శాతం దాటే పరిస్థితులు వున్నాయి) ప్రజానీకం యొక్క బాగోగులు మారాలంటే ఒక మార్గము వున్నది. నీటివనరులు లేక, వర్షాలు లేక ఎల్లప్పుడు కరువుకాటకాలకు గురి అవుతున్న ఈ ప్రాంతాలకు నీటిపారుదల అవకాశాలు కల్పించడము అనే ఒక అవకాశం తప్ప వేరే అవకాశం లేదని గుర్తు చేస్తున్నాను. దీనిని గుర్తించడం వల్లనే బ్రిటీష్ వాళ్లు ఎన్నో రకాలుగా ఈ దేశాన్ని దోపిడీ చేస్తున్నప్పటికి కూడా మన దేశానికి వచ్చిన కొంత మంది ఆంగ్లేయ అధికారులు మన దేశ ప్రజానీకం కోసం కొన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ఆర్థర్ కాటన్‌గారు వాస్తవంగా మన రాష్ట్రానికి చేసిన సేవ ఆ తరువాత కాలాల్లో ఇంతవరకు మనం అంచనా వేసుకుంటే మాత్రం ఆయనను మించిన వారు లేరని చెప్పుకోవలసి వస్తుంది.

ఉ. 11.10

ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలలో, కృష్ణా జిల్లాలో బ్యారేజి నిర్మాణంతో పాటు ఆ నాడు ప్రస్తుతం కర్నాటకలో ఉన్న బళ్లారి జిల్లా సీడెడ్ జిల్లాలలో ఉండేది ఆ జిల్లా, రాయలసీమలో ఉన్నటువంటి నాలుగు జిల్లాలలో కూడా కరువు కాటకాలకు గురి అయి, లక్షలాది మంది ఆకలి చావులు చచ్చే టైంలో, కాటన్ దొర గారు మహానుభావులు తుంగభద్ర డ్యాం ద్వారా ఒక వైపున కె.సి కెనాల్ కానీ, హెచ్.ఎల్.సి కానీ మిగతా అన్ని రకాలైన ఈ నీటి పారుదల కెనాల్స్‌ను ఆ నాడు ఏర్పాటు చెయ్యడం జరిగింది.కనీసం కొన్ని ప్రాంతాలలో గుక్కెడు నీరు త్రాగడానికి అయినా, కొంత జీవనోపాధి కలగడానికయినా ఆ నాడు ఏర్పాటు చేసిన కెనాల్ సిస్టమ్ ఈ నాడు మన రాష్ట్ర ఆర్థిక రంగానికి మద్దతునిస్తూ ఉన్నది. ఈ రోజు మనం ఆయనను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇరిగేషన్ రంగానికి మన రాష్ట్రంలో ఉన్నటువంటి స్వర్గీయ డా. కె.ఎల్. రావు గారు ఎంతో సేవ చేశారు. ఆయనను మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగు పడాలంటే, ఇరిగేషన్ పరిస్థితులు, నీటి పారుదల పరిస్థితులు బాగా ఉంటేనే సాధ్యమవుతుంది. రాష్ట్రం ఆర్థికంగా పుంజుకోగలుగుతుంది. పరిశ్రమలలో కానీ మిగతా రంగాలలో కానీ లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా అంతగా ఉపయోగం ఉండదు. చాలా తక్కువ ఫలితం ఉంటుందని గుర్తించాలి. దారిద్ర్య నివారణ కావాలన్నా, మనం సంపాదించుకున్న స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం రావాలన్నా, నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలి. స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య గారు ఈ శాసన సభలోనే ఎన్నో సార్లు ప్రసంగాలు చేశారు. రాష్ట్ర ప్రజానీకానికి నీటి పారుదల ఆవశ్యకతను గురించి తెలియచెయ్యడం జరిగింది. వారిని గుర్తు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు మనం చూస్తున్నాము. ఇంతకు ముందు తలసరి ఆదాయాన్ని కానీ గ్రామాలలో ఉన్న పరిస్థితులను కానీ, అక్కడి వెనుకబాటుతనాన్ని కానీ ఎప్పుడూ కూడా పరిపాలించే వారు చూసుకోలేదు. కానీ మారుతున్న పరిస్థితులలో ఈ రోజున మనం ఏ స్థాయిలో ఉన్నామో, మన దేశాన్ని ఇతర దేశాలతో పోల్చుకుంటే, ఏ స్థాయిలో ఉన్నామో, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే, మన రాష్ట్ర స్థితిగతులు ఏమిటి అనేది అంచనా

వేసుకుని, ఈ రోజు కొన్ని పాలసీ డెసిషన్స్ తీసుకుని ముందుకు పోతున్నాము. దానిలో అత్యంత కీలకమైన విషయం నీటిపారుదల రంగం, వ్యవసాయ రంగం. దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ రెండు రంగాలు కీలకమైనవి. దీనిలో అత్యంత కీలకమైనది నీటిపారుదల రంగం. దీనిని మనం ఒకసారి అంచనా వేసుకుంటే, పంజాబ్ రాష్ట్ర రూపురేఖలు ఇంతగా మారిపోయాయి అంటే నీటి పారుదలలో అనేక మార్పులు రావడం వలనే. అదే విధంగా హర్యానాలో ప్రగతి చూస్తున్నాము. అక్కడ నీటిపారుదల చక్కగా కల్పించడం వలనే. అదే విధంగా సూరత్‌లో చూస్తే అందరూ గర్వపడే విధంగా ఆ ప్రాంతంలో ఎంతగానో అభివృద్ధి జరిగింది. నీటిపారుదల వలనే మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన తెలంగాణాలోని మిర్యాలగుడా చాలా చక్కగా ముందుకు పోతోంది. తమిళనాడులోని నార్త్ ఆర్కాట్ జిల్లా నీటిపారుదల వలనే గర్వంగా చెప్పుకునే విధంగా ప్రగతిని సాధించింది. నీటి పారుదల ఎక్కువగా ఉ్న రాష్ట్రాలలో ఉన్నటువంటి తలసరి ఆదాయాన్ని అంచనా వేసుకునే అవసరం ఎంతైనా ఉంది. పంజాబ్‌లో తలసరి ఆదాయం అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ. 1996-97 సంవత్సరంలో ఉన్నటువంటి ధరల విధానం ప్రకారం చూస్తే, దాదాపు రు. 18 వేలకు పైగా తలసరి ఆదాయం ఉంది. హర్యానాలో రు. 17 వేలు ఉంది. ఆంధ్రప్రదేశ్ లో రు. 10 వేలు తలసరి ఆదాయం ఉంది. అంటే తలసరి ఆదాయం పెరగాలంటే, వ్యవసాయ రంగం బాగుపడాలి. తలసరి ఆదాయం, జాతీయ ప్రమాణాలు పెరగాలంటే నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం తప్ప వేరే మార్గం లేదని తెలియచేస్తున్నాను. ఈ దేశంలో నదులను చూస్తే ఎక్కువ లెంగ్త్ గల నదులు ఉన్న రాష్ట్రం బీహార్ మొదటి స్థానంలో ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్ నదుల లెంగ్త్ విషయంలో 8వ స్థానంలో ఉంది. నీటి పారుదల విషయంలో ఉత్తర భారత దేశంలో కంటే దక్షిణ భారత దేశంలో తక్కువగా ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లోనే అన్ని రాష్ట్రాల కంటే తక్కువ నదీ ప్రవాహం, లెంగ్త్ విషయంలో కూడా తక్కువగా ఉన్న విషయం అర్థం అవుతుంది. అయినా, కాటన్ దొర గారి చలువ వల్ల కానీ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నాగార్జున సాగర్ నిర్మాణం వల్ల కానీ, ఆ తరువాత ఎన్.టి. రామారావుగారి కాలంలో తెలుగు గంగ, ఎస్.ఆర్.బి.సి వంటి కెనాల్స్‌తో పాటు అనేక రకాలైన నిర్ణయాలు తీసుకోవడం వల్ల కానీ మార్పు వచ్చింది. దేశంలో ఉన్నటువంటి మొత్తం ఇరిగేషన్ , వ్యవసాయానికి పనికివచ్చే పొలాలలో ఇరిగేషన్ ఎంత ఉంది అనేది చూస్తే, 30 శాతం, 31 శాతం మొత్తం మీద ఉంటే, మన రాష్ట్రంలో ఇరిగేషన్ క్రింద గల పొలాలు 37 శాతంగా ఉండడం జరిగింది. ఆ అదృష్టానికయినా మనం నోచుకున్నాము అనేది తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్వాతంత్ర్యం రాకముందు దాదాపు 100 సంవత్సరాల క్రితం ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలో నీటి పారుదల సౌకర్యాలు తీసుకుంటే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నీటి పారుదల విషయాన్ని చూస్తే, నాగార్జున సాగర్ నిర్మాణం వల్ల తెలంగాణాలోను, కోస్తా ఆంధ్ర ప్రాంతంలోను నీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటు కావడం, అదే విధంగా రాయలసీమలో కాటన్‌గారి చలువ వల్ల కె.సి కెనాల్ వల్ల కర్నూలు, కడపలలో కొన్ని మండలాలలో నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఆ తరువాత తెలంగాణాలో కానీ రాయలసీమలో కానీ ఎన్.టి. రామారావుగారు ఏర్పాటు చేసిన కొన్ని పథకాల వల్ల నీటి పారుదలకు సంబంధించి కొన్ని స్కీములను ఏర్పాటు చెయ్యడం జరిగింది. దానిలో భాగంగా రాయలసీమలో తెలుగుగంగ అత్యంత ముఖ్యమైన స్కీము. గాలేరు-నగరి, హంద్రీ-నీవా పథకాలకు క్లియరెన్స్ కోసం సెంట్రల్ వాటర్ కమిషన్ వద్ద ఉన్నాయి. వీటి నిర్మాణం జరిగితే రాయలసీమకు కొంత వరకూ దారిద్ర్య నివారణజరుగుతుందని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. ఒకసారి మూడు ప్రాంతాలలో గల నీటి వనరులను చూస్తే, దాదాపు కోస్తా ఆంధ్రలో అయితే 40 శాతం భూమి నీటిపారుదల క్రింద ఉంది. అదే విధంగా తెలంగాణాలో నీటి పారుదల క్రింద ఉన్న పొలం - కెనాల్ ఇరిగేషన్ మాత్రమే కాకుండా ట్యూబ్ వెల్స్ కానీ ట్యాంక్ ఇరిగేషన్ కానీ ఇతరత్రా వాటి వల్ల కానీ, దాదాపు 30 శాతం ఉంది. అత్యంత వెనుకబడిన రాయలసీమలోని నాలుగు జిల్లాలలో ఇరిగేషన్ ఫెసిలిటీస్ నమ్మశక్యం కాకుండా, ట్యూబ్ వెల్స్ కానీ ట్యాంక్స్ కానీ కె.సి కెనాల్ లేదా ఇతర సిస్టమ్స్ క్రింద కానీ 83 శాతం భూమి వర్షాధారంగానూ కేవలం 17 శాతం భూమి మాత్రమే ఇరిగేషన్ సిస్టం క్రింద ఉందని తెలియచేస్తున్నాను
మ.11.20

ఇందులో మనం చూడవలసిన అత్యంత కీలకమయిన విషయాలు కొన్ని ఉన్నాయని తెలియచేస్తున్నాను. దానిలొ కెనాల్ ఇరిగేషన్, బోరుబావులు ఉన్నాయి. ఈ బోరు బావుల నుండి నీటి వాడకం జరిగినప్పుడు ఎకరానికి ఎంతఖర్చు అవుతుందనేది అంచనా వేయాలి. ముఖ్యంగా రు.60 ఒక ఎకరానికి కెనాల్ ఇరిగేషన్ క్రింద ఉంటే, ఖర్చు ఎక్కువ కాదు. అదే విధంగా, డీజిల్

మోటార్, ఒక ఎలక్ట్రిక్ మోటారు పెట్టుకొని దాని ద్వారా నీటి వాడకం జరిపితే రు.1,500లకు మించుతుందని చెబుతున్నాను. దీనిలో ఒక విషయాన్ని గమనించాలి. కెనాల్ సిస్టం క్రింద ఉన్న ఈ నీటిపారుదల ఎంత ఉందని లెక్క వేసుకోవలసిన అవసరం ఉంది. మూడు ప్రాంతాలను ముఖ్యంగా కెనాల్ సిస్టం క్రింద కేవలం ఎకరానికి రు.60 ఖర్చుఅయ్యే ఈ ఇరిగేషన్ దాదాపు కోస్తా ఆంధ్రలో 33 శాతం ఉందని తెలియచేస్తున్నాను. తెలంగాణా అయితే మా రాయలసీమకన్నా ఎక్కువగా ఉంది అది 6.13 శాతం. కెనాల్ ఇరిగేషన్ రాయలసీమలో దారుణంగా ఉంది అక్కడ నాలుగు శాతానికి మించడం లేదు. 17 శాతం మొత్తం ట్యూబ్ వెల్స్, వెల్స్, కెనాల్స్ క్రింద ఇరిగేషన్ ఉన్నప్పుడు మొత్తానికి కెనాల్ ఇరిగేషన్ క్రింద నాలుగు శాతం మాత్రమే ఉంది.మిగతాది దాదాపు 13, 14 శాతం ఈ బోర్ల నుండి, బావుల నుండి, రాయలసీమలో ఈనాడు సాగు అవుతోంది. ఒక్కో ఎకరానికి నీటి పారుదల సౌకర్యాన్ని బావుల ద్వారా చేసుకోవాలంటే దాదాపు రు.1500 ప్రతి పంటకు అవుతుందని తెలియచేస్తున్నాను.

ముఖ్యంగా ఈ రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణాలో ఎన్ని బావులకు, బోర్లకు కనెక్షన్ తీసుకున్నామో లెక్కలు చూసుకోవాలి. అగ్రికల్చర్ కనెక్షన్స్ మొత్తం 17 లక్షల 50 వేలు ఉంటే, కోస్తా ఆంధ్రలో మాత్రం 12 శాతం కనెక్షన్స్‌తీసుకోవడం జరిగింది. అక్కడ ఇరిగేషన్‌కి ఫెసిలిటీస్ బాగా ఉన్నాయి. కెనాల్ ఇరిగేషన్ ఉంది. తెలంగాణాలో చూసినట్లయితే 10 లక్షల 50 వేల కనెక్షన్స్ ఉన్నాయి. అంటే మొత్తం కనెక్షన్స్‌లో 60 శాతం మాత్రమే ఉన్నాయని తెలియచేస్తున్నాను. రాయలసీమలో ఉన్న నాలుగు జిల్లాల్లో మొత్తం మీద చూసినట్లయితే 3,85,000 కనెక్షన్స్ ఉన్నాయి. అంటే 25శాతం మాత్రమేనని తెలియచేస్తున్నాను. నీటికయ్యే ఖర్చు, ఇతర ఇన్‌పుట్ కాస్ట్ ఎలా తగ్గించుకుంటారో ? నీటిపారుదలక్రింద ఉన్న పొలాల్లో ఏ రకమయిన పంటలు వస్తాయనేది చూస్తే దాదాపు ప్రొడక్టివిటి పర్ క్యాపిటా చూస్తే నీటిపారుదల క్రింద ఉన్న పొలాల్లోనే ఎక్కువగా వచ్చే పరిస్థితులు ఉన్నాయి. ప్యాడీ పరిశ్రమ చూసినట్లయితే, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లురు జిల్లాలో 3,500 కేజీలు పర్ హెక్టార్ క్రింద ఉంటే రాయలసీమలో 2,200 యావరేజ్‌గా ఉంది. ఇంతగా దిగజారడానికి కారణం సరయిన నీటివసతి లేక ఈ బావులు, బోర్ల నీటి మీద ఆధారపడడం వల్ల , నీరు సరిగ్గా అందించకపోవడం వల్ల వాటర్ టేబుల్ తగ్గడం వల్ల ప్రతిసంవత్సరం ప్రొడక్టివిటి తగ్గుతోంది.

ఈ కనెక్టెడ్ కనెక్షన్స్ ఇంత పర్సంటేజ్ ఉంటే అగ్రికల్చర్‌కి ఎంత కన్‌జమ్షన్ పవర్ అవుతుందోలెక్కలు చూడవలసిన అవసరం ఉంది. మొత్తం కనెక్టెడ్ లోడ్‌లో 78,50,000 లోడ్ అగ్రికల్చర్ కనెక్షన్స్ ఉంటే తెలంగాణా 65 శాతం కన్‌జమ్షన్ చేస్తోంది. రాయలసీమలోని మొత్తం నాలుగు జిల్లాల్లో చూసినట్లయితే 25 శాతం కన్స్యూమ్ చేస్తున్నాము. అగ్రికల్చర్ కన్‌జమ్షన్ మీద పవర్ కన్స్యూమ్ ఆంధ్రలో కేవలం 10 శాతం మాత్రమే ఉందని తెలియచేస్తున్నాను. నీటిపారుదల ద్వారా రైతు ఏ విధంగా లాభదాయకంగా వ్యవసాయం చేసుకోగలడన్నది లెక్కల ద్వారా తెలుపుతున్నాను. ముఖ్యంగా ఇన్‌పుట్ కాస్ట్ తగ్గాలన్నా, ప్రొడక్టివిటి పెరగాలన్నా నీటిపారుదల అవసరం కాబట్టి ఈ మిగతా ప్రాంతాల్లో పవర్ కన్‌జమ్షన్ ఎక్కువగా ఉండి, బావుల మీద ఎక్కువగా ఆధారపడడంవల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. గత్యంతరం లేని పరిస్థితిలో ఈ విధంగా బావుల మీద ఆధారపడి ఈ రోజు వ్యవసాయం చేస్తున్నారు.

అత్యంత కీలకమయిన ముఖ్యవిషయం భారతదేశంలో ఉన్న మొత్తం ఇరిగేటెడ్ ల్యాండ్‌లో కెనాల్ ఇరిగేషన్‌లో 9.38 శాతం మన ఆంధ్ర రాష్ట్రంలో ఉంది. అత్యంత కీలకమయిన ప్రధానమయిన విషయం ఏమంటే, ఎప్పుడో ఏర్పాటయిన కాకతీయుల కాలువలు తెలంగాణాలో, విజయనగర రాజుల కాలువలు రాయలసీమలో, మిగతా ప్రాంతాలలో చెఱువులు, కుంటలు ఈనాడు చాలా కీలకపాత్ర వహిస్తున్నాయి. వాటి మీద ఆధారపడి ఈ రాష్ట్రంలో ఇరిగేటెడ్ ల్యాండ్‌లో 8.43 శాతం ట్యాంకుల మీద కుంటల మీద జరుగుతోంది. ఆ ట్యాంకుల, కుంటల ద్వారా ఇరిగేషన్ కోస్తా ఆంధ్రలో మాత్రము ఎక్కువగా లేదు. ఈ తెలంగాణాకు రాయలసీమ ప్రాంతాలకు మాత్రం ఆ రోజు ప్రజల కోసం నిర్మాణం చేసిన కాకతీయ, విజయనగర రాజులకు మా తెలంగాణా, రాయలసీమ ప్రాంతవాసులం రుణపడిఉన్నాము. ఇక్కడ ముఖ్యమయిన విషయం మొత్తం భారతదేశంలో ట్యాంకుల ద్వారా

33.43 లక్షల హెక్టార్లు సాగయితే, అందులో తెలంగాణా, రాయలసీమలో దాదాపు 25 శాతం ఈ ట్యాంకుల క్రింద సాగవుతుందని తెలియచేస్తున్నాను.

నాగార్జునసాగర్, కృష్ణా బ్యారేజ్, ధవళేశ్వరం బ్యారేజ్, ఎస్ఆర్ఎస్‌పి ఇవన్నీ మన రాష్ట్రంలో ఉన్నాయి. మన రాష్ట్రమే వీటిని మ్యానేజ్ చేసే పరిస్థితిలో ఉంది. దురదృష్టవశాత్తు తుంగభద్ర డ్యామ్ భాషా ప్రాతిపదికమీద రాష్ట్రంలోఏర్పడిన బళ్లారి హోస్పేట డ్యామ్ ఆనాడున్న స్వార్థ రాజకీయ నాయకులు, వారి బంధువులు, బావలు, బావమరుదుల కోసం బళ్లారి ఆంధ్రలో కలిస్తే రాజకీయంగా వారు నష్టపోతారనే భయంతో కర్ణాటకలో చేర్చడం వల్ల హోస్పేట డ్యామ్ రాయలసీమకు ఇంతో అంతో కీలకమయినది , ఆ డ్యామ్ ఈనాడు బళ్లారిలో ఉంది.

ఉ. 11.30

ఒక వైపు మహబూబునగరు జిల్లా, ఇంకొక వైపు కృష్ణా జిల్లా, ఇంకొకవైపు అనంతపురం జిల్లా, మరొకవైపు కడప జిల్లా ఉన్నాయి. ఈరోజు తుంగభద్ర డ్యాం ను పర్యవేక్షిస్తున్న అధికారులు ఎవరైతే ఉన్నారో వారి యొక్క దయాదాక్షిణ్యాల మీద రైతులు ఆధారపడి ఉన్నారు. ఆ పరిస్థితి దాపురించింది.

నిన్న చిన్నారెడ్డి గారు ఆర్‌డిఎస్ గురించి మాట్లాడేరు. దాని ద్వారా వస్తున్న నీళ్లు మా జిల్లాకు రావడం లేదన్నారు. కేవలం ఆర్‌డిఎస్ అనేది, కర్ణాటకలో కొంత భాగం కిందకు వచ్చి, తర్వాత మహబూబునగరు జిల్లాలో ప్రవేశిస్తోంది. కేవలం 5 వేల ఎకరాలు మాత్రమే కర్ణాటకలో ఆయకట్టుగా గుర్తిస్తే, బచావత్ అవార్డు ద్వారా ఆనాడు హక్కులు కల్పిస్తే, ఈనాడది 50 వేల ఎకరాల పైన ఆయకట్టుగా చేసి, ఆ నీళ్లను కర్ణాటక దోపిడీ చేసుకుని, మహబూబునగరుకు రాకుండా చేయడం వల్ల అక్కడి రైతులు కుంగి పోతున్నారు. చిన్నారెడ్డి గారు చెప్పింది వాస్తవం. హెచ్ఎల్‌సికి, ఎల్ఎల్‌సికి జరుగుతోంది. కెసి కెనాల్‌కు జరుగుతోంది. ఎల్ఎల్‌సికి మా జిల్లాలో చివర భూములకు నీరు రావడం లేదు. ఆ మాటకొస్తే, ఎల్ఎల్‌సి కింద ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలుంటే ఎమ్మిగనూరు పై ప్రాంతంలో ఉంది. అందువల్ల ఆ ప్రాంతానికి కొంత నీరు వస్తుంది కాని, కోడుమూరులో అసలు నీరు రావడం లేదు. ఎక్కడో బళ్లారిలో మొదలయ్యే సిస్టం, ఇక్కడకు వచ్చేసరికి లిఫ్ట్ ఇరిగేషను ద్వారా నీరు దోపిడీకి గురవుతోంది. 3 వేల నుంచి 5 వేల క్యూసెక్కుల వరకూ అక్కడ డిశ్చార్జి అవుతూ వుంటే ఇక్కడకు వచ్చే సరికి 2 వేలు లేక 15 వందల క్యూసెక్కులకు మించడం లేదు. కర్ణాటక ప్రాంతం వారు దోచుకుపోతున్నారు.

మా జిల్లాలో ఉన్న కెనాల్ సిస్టం విషయంలో కూడా కర్ణాటక రైతాంగం, అధికారుల దయాదాక్షిణ్యాల మీద బ్రతకవలసిన పరిస్థితి ఉంది. గౌరవ మంత్రి గారికి మనవిచేస్తున్నాను. దీనిని రెక్టిఫై చేయకపోయినా, కంట్రోల్ చేయకపోయినా ఇబ్బందులు వస్తాయి. ఎన్నోసార్లు ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు మీటింగులో రిజల్యూషన్సు పాస్ చేసి పంపించడం జరిగింది.

ఒక్క విషయం మనవి చేస్తున్నాను. ఇరిగేషను ఎడ్వయిజరీ బోర్డులో నిర్ణయాలు తీసుకున్నవి అమలు కావడం లేదని నాకనిపిస్తోంది. ముఖ్యంగా ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు ఎందుకుంది? ఏం చేయాలి ఆ మీటింగ్సులో? చేసిన నిర్ణయాలు అమలు అయ్యేలా చూడాలంటే ఏం చేయాలి? నాకర్థం కావడం లేదు. మంత్రి గారు చెప్పాలి, పోయిన సంవత్సరం కెసి కెనాల్ మీద ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డులో నిర్ణయాలు తీసుకున్నాం. వాటిని తారుమారు చేసి, కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మనకు ఎస్ఇ గారుంటారు. ఇఇ గారుంటారు. సిఇ గారుంటారు. ఆపైన ఇఎన్‌సి గారుంటారు. పైన మంత్రి గారుంటారు. కెనాల్‌లోకి నీళ్లు ఎప్పుడు వస్తాయన్న విషయమై, నీటి ప్రవాహం విషయమై ఎవరికి వారు నాలుగు రోజుల కొకసారి ఒక్కొక్క స్టేట్‌మెంటు ఇస్తూవుంటారు. మంత్రి గారిస్తే ఫరవా లేదు. కాని అధికారులు కూడా పత్రికా విలేకరులను పిలిచి స్టేట్‌మెంట్సు ఇవ్వడం నేర్చుకున్నారు. అందువల్ల రైతులు అయోమయ పరిస్థితులలో పడుతున్నారు. నీళ్లు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు రావో కరెక్టు గా చెబితే అన్నిటికీ సిద్ధపడే గుణం రైతులకు ఉంది. కాబట్టి పంటలు వేసుకునే రైతులను ఇబ్బంది పెడుతూ ప్రతివారూ స్టేట్‌మెంట్సు

ఇవ్వడం తప్పు. మంత్రి గారు స్టేట్‌మెంటు ఇస్తే, ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు ద్వారా ఇస్తే, రైతాంగం ఒక పద్ధతి ప్రకారం పంటలు వేసుకుంటారు.

మా రాయలసీమలో మా అదృష్టం గురించి కొన్ని విషయాలు తెలియజేయాలి. మా అదృష్టవశాత్తు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మా రాయలసీమ వాసులే. అంతే కాకుండా ప్రతి విషయంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ సమస్యలను ప్రతిఫలింపజేస్తున్న ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డి గారు కూడా మా రాయలసీమ వాసులేనని గర్వంగా చెబుతున్నాను. అయినప్పటికీ, ముఖ్యంగా కెనాల్ ఇరిగేషన్ గురించి చాలా బాధ పడుతున్నాను. తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, ఎస్ఆర్‌బిసి - వీటి మీద త్వరగా చర్యలు తీసుకుని రాయలసీమను ఆదుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఉన్నజిల్లాలో కెనాల్ ఇరిగేషను చాలా తక్కువగా ఉంది. దాదాపుగా కెనాల్ ఇరిగేషను చిత్తూరు జిల్లాలో 239 హెక్టార్లు. అదే విధంగా కడప జిల్లాలో 20,153 హెక్టార్సు ఉంది. అనంతపురం జిల్లాలో దాదాపు 9,76,381 హెక్టార్ల భూమిలో పంటలు వేస్తే, దానిలో 30 వేల హెక్టార్లకు మాత్రమే కెనాల్ ఇరిగేషను ఉంది. కర్నూలులో 8లక్షల 50 వేల ఎకరాలకు 72 వేల ఎకరాలు మాత్రమే కెనాల్ ఇరిగేషనుంది. మొత్తం మీద చూస్తే, 4.71 శాతం మాత్రమే కెనాల్ ఇరిగేషను ఉంది.

ముఖ్యంగా నేను కోరేదేమిటంటే, సత్వరం తెలుగు గంగ ప్రాజెక్టును పూర్తి చేసి, నెల్లూరుతో బాటు 5 లక్షల 50 వేల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం ఏర్పాటు చేయాలి. ఎస్ఆర్‌బిసి ద్వారా దాదాపుగా ఒక లక్షా 50 వేల ఎకరాలకు మా వెనుకబడిన రాయలసీమ జిల్లాలలో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంది. గాలేరు, నగరి, హంద్రీనీవా పథకాలు ఈనాడు సర్వే స్థాయిలో లేక వివిధ స్థాయిల్లో ఉన్నాయి. సత్వరం వాటిని చేపట్టాలి. ఇవి చేసినపుడే మా జీవన ప్రమాణాలు పెరుగుతాయి. మేము కూడా మిర్యాలగూడా, ఉభయగోదావరి జిల్లాల వారితో సమాన జీవన ప్రమాణాలతో బ్రతకగలుగుతాము. పంజాబు, హర్యానా రైతాంగం లాగా జీవిస్తాము. అర్థాకలి లేకుండా, ఆకలిచావులు లేకుండా, పేదరికంలో మగ్గకుండా మమ్మల్ని , అనగా మా రాయలసీమ ప్రాంతం వారిని ఆదుకోడానికి ఈ ప్రాజెక్టులని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. నేను విజ్ఞప్తి చేసేది, మా రాయలసీమ ప్రాంత వాసులైన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మా రాయలసీమ వాసులైన ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డి గారికి నేను విజ్ఞప్తి చేసేది, ఈ 4.5 శాతాన్ని కోస్తా జిల్లాలలో ఉన్నట్లుగా 40 శాతంగా పెంచితే తప్ప మా కరువు తీరదు. మా జీవన ప్రమాణాలు మెరుగుపడవు. పేదరికాన్ని పారద్రోలలేము. అదే కాకుండా వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే, డిమాండ్సు మీద నేను ఇంతకు ముందు చెప్పినట్లు, దేశ పరిస్థితులు ఏ రకంగా ఉన్నాయంటే, మొత్తం మన దేశం వ్యవసాయం మీద ఆధారపడి ఉంది. If the Indian farmer smiles, the whole Indian economy will smile. If the Indian farmer cries, the whole Indian economy will cry.

ఉ 11 . 40

నేను ఇంతకుముందే చెప్పాను . ఇప్పుడు కూడా గుర్తుచేస్తున్నాను . వ్యవసాయ రంగం బాగుపడడానికి, వ్యవసాయ రంగం మీద ఆధారపడిన 75 శాతం జనాభా బాగుపడడానికి, వారి జీవనప్రమాణం బాగుపడడానికి వలస అరికట్టబడడానికి, తినేందుకు తిండి, చిన్న ఉపాధి కల్పించినపుడు, పనిచేసేదానికి అవకాశాలు కల్పించడం, మూడు పూటలా తిండిలేకపోయినా కనీసం రెండు పూటలా భోజనం వరకు పరిస్థితి వచ్చినపుడు ఈ రాష్ట్రం బాగుపడుతుంది, ఈ దేశం బాగుపడుతుంది, అత్యంత కీలకమైన సమస్యకు పరిష్కారం ఇదే . నీటి పారుదల వసతులు కల్పించడం తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తు, దీనిమీద పూర్తి అవగాహనతో పూర్తిగా నిధుల కేటాయింపు జరిపి, ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నారుకులు అందరూ ఒకే తాటిమీదకు వచ్చి, వెనుకబడిన ప్రాంతాలకు, ముఖ్యంగా ఈ రాష్ట్రంలోనే, దేశంలోనే వెనుకబడిన అనంతపూర్, కర్నూలు, కడప, చిత్తురు జిల్లాల లాంటి ఈ ప్రాంతాలకు ఖచ్చితంగా నీటిపారుదల సౌకర్యంలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను . చిత్తురు అత్యంత దారిద్ర్యంలో మగ్గుతున్న జిల్లా దానిపై నిన్న గొడవ చేశారు . కుప్పంలో ఉన్న ఇజ్రాయేలు టెక్నాలజీతో చేసుకునే ఇరిగేషన్ విధానం ఇది ఒకటే మార్గం, ఒకవైపు

కెనాల్ ఇరిగేషన్ బాగుపరచాలి . ఇంకొకవైపు వైల్స్, ట్యూబ్‌వెల్స్ అయితే మా జిల్లాలో మొత్తం ఇరిగేషన్ జరుగుతున్న పొలాల్లో 57 శాతం ఉందని తెలియజేస్తున్నాను . ట్యాంకుల ద్వారా , కుంటల ద్వారా నీటిని అభివృద్ధి చేసి, అదేరకంగా రాయలసీమలో దాదాపు అన్ని కనెక్షన్లు ఇచ్చి అన్ని బోర్‌వెల్స్ క్రింద చేస్తున్నారు . ఈ రకంగా 57 శాతం ఇరిగేట్ చేసుకుంటున్న ఈ ప్రాంతానికి ఖచ్చితంగా కొన్ని రాయితీలు, సదుపాయాలు కల్పించాలని తెలియజేసుకుంటున్నాను . కుప్పంలో జరుగుతున్న ట్రైల్ అండ్ ఎర్రర్‌లో కొన్ని మిస్టేక్స్ జరిగి వుండవచ్చు . దీనిని తీసుకుని డిస్ కంటిన్యూ చేయాలని మాత్రం కాదు . ఖచ్చితంగా అక్కడ జరిగే విజయాలు మా రాయలసీమకు అమలుపరచాలని తెలియజేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు మా రాయలసీమ వారు అయినా, ప్రతిపక్ష నాయకులు రాయలసీమ వారు అయినా, ఇరిగేషన్ మంత్రులు, తెలంగాణాకు సంబంధించినవారు చాలా కాలంగా చేయడం చూస్తున్నాను . తెలంగాణా ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు కేటాయించితే కేటాయించుకోండి, కానీ మా రాయలసీమను కూడా ఒక చూపు చూడాలని కోరుకుంటూ మీకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను . జై కిసాన్ .

శ్రీ జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ వెనుకబాటు తనానికి నీరు లేకపోవడమే కారణం . అధికశాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు కనుక వ్యవసాయం తప్ప వారికి గత్యంతరం లేదు కాబట్టి వ్యవసాయం చేసుకోడానికి సాగునీరు అందించడానికి తప్పకుండా ఉన్న వనరులు ఉపయోగించుకుని అ విధంగా ప్రభుత్వాలు కూడా ప్రాజెక్టుల నిర్మాణం గాని, కాల్వల నిర్మాణం గానీ అదేవిధంగా మైనర్ ఇరిగేషన్, ఈ విధంగా అన్ని చూడాల్సిన బాధ్యత ఉందని తమద్వారా తెలియజేస్తున్నాను .

ముఖ్యంగా ఈరోజు మనకు ఆంధ్రరాష్ట్రంలో కృష్ణా, గోదావరి, వంశధార, పెన్న నదులు మనకు ఉన్నాయి . ఇందులో లభ్యమయ్యే నీరు 2,746 టిఎంసి . మనం 1800 టిఎంసి నీటిని మాత్రం రకరకాలుగా ఉపయోగించుకుంటున్నాము . ఇంకొక 1000 టిఎంసి వాటర్ మనకు సముద్రంలో కలిసిపోతున్నది . మన రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం ఈరోజు 2,74,400 కిలోమీటర్లు ఉంది . సాగుదల భూ విస్తీర్ణం 392 . 70 లక్షల ఎకరాలు మాత్రమే . ప్రస్తుతం 292 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో ఉంది . మార్చి 2001 నాటికి వివిధ సాగునీటి పథకాల ద్వారా 125 లక్షల ఎకరాలు సాగులో ఉంది . ఇందులో 105. 85 లక్షల ఎకరాలలో మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ద్వారా సాగు అవుతున్న విషయాని తమదృష్టికి తెస్తున్నాను . పంచాయతీ క్రింద 14 లక్షల 90 వేల ఎకరాలు మాత్రమే సాగులో ఉంది . ఎ పి ఎస్ ఐ డి సి ద్వారా 7 లక్షల 26 వేల ఎకరాలు సాగులో ఉంది . ఇంకొక 217 ఎకరాలు ఇంకా సాగులోకి తేవాలి . దీనిని సాగులోకి తేవడానికి, పూర్తిగా 1000 టిఎంసి నీరు మనం ఉపయోగించుకోవాలంటే, రాష్ట్రంలో ఉన్న అన్ని పెండింగు ప్రాజెక్టులు చేపట్టాలంటే సుమారు రు 46 వేల కోట్లు ఖర్చవుతుంది అని ప్రభుత్వం అంచనా వేసింది . దీని గురించి నాకంటే ముందు మాట్లాడిన సర్వశ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి గారు గానీ, నిన్న మాట్లాడిన చిన్నారెడ్డిగారు , చంద్రశేఖర్ గారు చెప్పిన వివరాలు ఆంధ్ర ప్రాంతంతో సమానంగా ఇక్కడ ఉండే సాగునీటి వనరులు ఏ విధంగా ఉపయోగించుతున్నారంటే, ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతంలో గానీ ఉండే పెండింగ్ ప్రాజెక్టులను ఏవిధంగా చేపట్టాలనే ఉద్దేశ్యంతో వీటిలో కొన్నింటికి శంకుస్థాపన చేశారు . కొన్నింటికి సిడబ్ల్యు సి క్లియరెన్స్ రావడం జరిగింది . కొన్ని మిగులుజలాలు ఉపయోగించుకోడానికి ఎంతో ధైర్యంగా ముందుకు పోతున్నారు . దీనిని మేమందరం అభినందిస్తున్నాము . ఈ విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులు గానీ, మిగతావి గానీ 150 కోట్ల రూపాయలతో నాబార్డు ద్వారా, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంటు ద్వారా, వెనుకబడిన ప్రాంతాలలో , జిల్లాల్లో చెక్ డ్యాంల నిర్మాణం కొరకు రు 150 కోట్లు మంజూరుచేసి పనిచేయడానికి ప్రయత్నించడం చాలామంచి శుభసూచకం అని తమద్వారా తెలియజేస్తున్నాను . అదేవిధంగా రు 250 కోట్లతో మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మతు చేయడానికి, ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించడం గొప్ప విషయం . పంచాయతీ రాజ్ చెరువులు, మిగతావి చేపట్టడానికి మైనర్ ఇరిగేషన్

పథకాలను రాష్ట్రంలోని మెట్టప్రాంతాలలో చేపట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చొరవ చాలా మంచిదని తమద్వారా తెలియజేస్తున్నాను . ముఖ్యంగా ఈరోజు ప్రజల జీవన పరిస్థితులు మెరుగు కావాలంటే, ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగు కావాలంటే, వారు అన్ని రకాలుగా ముందుకు పోవాలంటే, ప్రాంతాల వారీ ఉన్న మొత్తం ప్రాజెక్టులను చేపట్టాల్సిన బాధ్యత ఉందని తెలియజేస్తున్నాను . ఈరోజు ముఖ్యంగా పెద్దలు చెపిపనట్లు తెలంగాణా ప్రాంతంలోని రంగారెడ్డి, మెదక్, నల్గొండ వంటి జిల్లాల్లో కొన్ని వసతులు ఉన్నప్పటికీ, మహబూబ్ నగర్ జిల్లాలో చాలా తక్కువగా ఉన్నాయి . ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణానది ఎక్కువగా ప్రవహిస్తుంది . ఈ జిల్లాను ఒకసారి పరిశీలించితే జిల్లాలో కల్టివబుల్ ఏరియా, సాగులోకి వచ్చే ఏరియా 75 . 50 శాతం ఉంది .

ఉ.11.50

ఇందులో ఇరిగేటెడ్ ఏరియా 8.50 వుంది. రాష్ట్రంలో 10.6 వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 3.1 వుంది. పర్సంటేజ్ ప్రకారం 11.50 వుంది. యాక్చ్యువల్‌గా ఇరిగేట్ చేయవలసిన ఏరియా రాష్ట్రంలో 86.40 వుంటే, మహబూబ్ నగర్ జిల్లాలో 3.4 % వుంది. ఈ విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా నది 248 కి.మీ. పొడవున ప్రవహిస్తూ వుంది. ఈ కృష్ణా నది పైన అనేకమైన ప్రాజక్ట్‌లను గతంలో ఏర్పాటు చేయడం జరిగింది. గుల్‌బర్గా, రాయిచూర్‌లు నిజాం పరిపాలనలో వుండేవి. బీమా ప్రాజక్ట్‌ను తంగడి గ్రామం వద్ద నిజాం కాలం నాడే ప్రతిపాదించడం జరిగింది. ఈ రాష్ట్రాల పునర్విభజన జరిగినపుడు గుల్‌బర్గా కాని, రాయచూర్ కాని కర్ణాటక భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడినపుడు కర్ణాటక రాష్ట్రానికి వెళ్లడం జరిగింది. అందువల్ల బీమా ప్రాజక్ట్‌ను చేపట్టలేకపోయాము.

భీమా ప్రాజక్ట్ క్రింద 7 లక్షల ఎకరాల ఆయకట్టను నిర్ధారించడం జరిగింది. అదే కాకుండా జూరాల ప్రాజక్ట్ కూడా మనకు కృష్ణా నదిపై నిర్మాణం జరిగింది. దానికి 1.05 లక్షల ఎకరాల విస్తీర్ణం నిర్ణయించడం జరిగింది. ఇప్పటి వరకు గౌరవ ముఖ్యమంత్రిగారు దానికి రు.200.00 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంకా ప్రాజక్ట్ కాల్వలు కాని, మరమ్మతులు కాని చేపట్టవలసిన అవసరం వుంది. ఇప్పటివరకు కేవలం 45,000 ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చింది. ఇంకా 60,000 ఎకరాలు సాగులోకి ఎడమ, కుడి కాల్వల ద్వారా తీసుకురావలసిన అవసరం వుంది. కనుక కృష్ణా నదిపైఅస్యూర్డ్ వాటర్ బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం కేటాయించడం జరిగింది. జూరాల బాక్ వాటర్ నుంచి లిఫ్ట్ చేసుకోవాలి. దానికి సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ కూడా వుంది. అంతే కాకుండా ఈ రోజు బీమా ప్రాజక్ట్‌కు సంగముల్ల ఫేజ్-1, ఫేజ్-2 కు కూడా సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ రావడం జరిగింది. దానివల్ల సుమారు 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందడానికి అవకాశం వుంది. దానిని కూడా చేపడితే మహబూబ్‌నగర్ జిల్లాలో వుండే పేదరికం, అవిద్య, ఆర్థిక ఇబ్బందులు తొలగి, జీవన పరిస్థితులు, జీవన ప్రమాణాలు మెరుగై, రైతాంగం సాగు చేసుకోవడానికి, కొన్ని గ్రామాలకు త్రాగునీరు రావడానికి అవకాశం ఏర్పడుతుంది.

అంతే కాకుండా ఈ రోజు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్‌ను 1982లో అప్పుడు అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఆమోదించడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ కేవలం ఈ ప్రాజక్ట్ సర్వేలకే పరిమితమైంది. ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల సుమారు 4 నియోజక వర్గాల రైతాంగానికి సాగునీరు అందడానికి అవకాశం వుంది. 2.50 లక్షల ఎకరాలకు సాగు నీరు అంది, 262 గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కలిగే అవకాశం వుంది. గతంలో చేసిన సర్వే ప్రకారం అక్కడ 11 లిఫ్ట్‌లు, 22 రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలని వారు అనేక సార్లు సర్వే చేసి కూడా కరెక్ట్‌గా ప్రభుత్వానికి నివేదించలేకపోయారు. లేటెస్ట్ టెక్నాలజీ ప్రకారం మాధవ రెడ్డిగారు పేరు మీద పెట్టిన ఎస్.ఎల్.బి.సి. కొట్టంగండి దగ్గర వున్న ప్రాజక్ట్ ఆధారంగా చేసుకుని, టెక్నికల్ పీపుల్ చేసిన సర్వే ప్రకారం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కేవలం 3 లిఫ్ట్‌ల ద్వారా, 3 రిజర్వాయర్ల ద్వారానే అక్కడకు నీరు తీసుకువచ్చే అవకాశం వుంది.

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్‌కు గత 2 సంవత్సరాల నుంచి మన బడ్జెట్‌లో రు.15.00 కోట్లు కేటాయించడం జరుగుతోంది. సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ లేదు కాబట్టి ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్‌కు నాబార్డ్ నుంచి నిధులు విడుదల కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది. సర్వే కూడా పూర్తి చేయలేదు, పనులు చేపట్టలేదు. అందుకోసం మేము గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. అదే విధంగా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారితో కూడా మాట్లాడడం జరిగింది. నాబార్డ్ నుంచి కూడా స్టేట్ ఫండ్స్ ఏవైతే వున్నాయో, వాటిని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్‌కు పెట్టినట్లయితే, నిపుణులు చేసిన సర్వేను ఆమోదించినట్లయితే, వెంటనే 2,3 నెలలలో పనులను చేపట్టి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ ద్వారా 2.50 లక్షల ఎకరాలకు నీరందించడానికి అవకాశం ఏర్పడుతుంది కాబట్టి దానిని సత్వరమే పూర్తి చేయాలని కోరడం జరిగింది. అదే విధంగా నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ గద్వాల ప్రాంతంలో వుంది. అక్కడ కరువు మండలాలకు ఉపయోగపడే ప్రాజక్ట్. కేవలం 26 కి.మీ. మేరకు వాటర్ లిఫ్ట్ చేస్తే, 2 లక్షల ఎకరాలకు నీరందించే సాగునీటి పథకం ఇది. ఈ ప్రాజక్ట్‌కు కూడా నాబార్డ్ నిధుల నుంచి కాకుండా స్టేట్ ప్లాన్‌లో వుండే ఫండ్స్‌ను కేటాయించి పూర్తి చేసినట్లయితే మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలలోని రైతాంగానికి నీరు అందించడానికి అవకాశం ఏర్పడుతుంది.

దానితోపాటుగా ఈ రోజు ఆర్.డి.ఎస్. కెనాల్ వుంది. ఇప్పుడే బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు చెప్పారు. అది కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చే కెనాల్. కర్నూలు దాటిన తరువాత అలంపూర్, అయిజా, మొయినపాడు, ఇటిక్యాల మండలాలలో నీటి పారుదల సౌకర్యం కల్పించవచ్చు, మొత్తం 90000 ఎకరాలకు నీరు అందించడానికి ప్రతిపాదించబడింది. ఇప్పుడు ఆర్.డి.ఎస్. కెనాల్‌కు పూర్తి స్థాయిలో పై నుంచి నీరు విడుదల కానందువల్ల కేవలం 30,000 ఎకరాలలో కూడా సాగు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. అందుచేత గతంలో మా అందరి అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రిగారు జూరాల ప్రాజక్ట్ కుడి కాల్వ నుంచి ఆర్.డి.ఎస్.కు లింక్ ఛానెల్ ఏర్పాటు చేసి, దాని ద్వారా 90,000 ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశ్యంతో దానికి మంజూరు ఇవ్వడం జరిగింది.

ఆ విధంగా దానిని కూడా కొనసాగించాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. కొట్టంగండి ప్రాజక్ట్‌ను మేమందరమూ కలసి చూడడం జరిగింది. మంత్రి వర్యులు జనార్ధన రెడ్డి గారు, చంద్రశేఖర్ గారు, రాములు గారు, శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అందరూ తెలంగాణా ప్రాంతంలోని నల్గొండ జిల్లాలో ఏ ప్రాజక్ట్ ఏ విధంగా వుంది అనేది చూడడానికి స్వయంగా అక్కడకు వెళ్లి రావడం జరిగింది. ఆ విధంగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్‌కు కూడా కొల్లాపూర్ దగ్గర సంగంబండ, గట్టు మండలం ప్రాంతాలలో రిజర్వాయర్ ఏర్పాటు చేసినట్లయితే, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ ద్వారా జడ్‌చర్ల, కర్నూలు, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల వారికి సాగు నీరు అందించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు దేవాదుల ప్రాజక్ట్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. దానివల్ల ఈ రోజు నల్గొండ, మెదక్, కరీంనగర్ జిల్లాలలోని రైతాంగానికి సాగునీరు అందించడానికి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను.
మ.12.00

కొట్టంగండి, ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టుల విషయంలో ఆ ప్రాంత శాసనసభ్యులతో అధికారికంగా ఏ విధంగా అయితే కమిటీలు వేశారో, అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టంపాడు వంటి పెండింగ్ ప్రాజెక్టులను కూడ సత్వరమే పూర్తి చేయడానికి గాను కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశమై ప్రభుత్వానికి గాని, అధికారులకు గాని సలహాలిచ్చినట్లయితే, పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వ పరంగా కమిటీలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లాలు ఏడు ఉంటే, అందులో అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలను అందులో చేర్చడమయింది. అనంతపురం జిల్లా ప్రజలు గాని, రైతాంగం గాని, శాసనసభ్యులు గాని ఆ జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితి గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి, అనంతపురం జిల్లాలో అనేక రకాలైన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను, అడవుల పెంపకం గాని చేపట్టాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అప్పుడు ప్రభుత్వం వెంటనే 350 కోట్ల రూ.లతో ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాను కూడ ఈ ఏడు జిల్లాల్లో చేర్చినందున, ఈ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల సత్వరం పూర్తి చేయడానికి గాను ప్రభుత్వం ఒక ప్యాకేజీను ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. దానికి గాను రాష్ట్రం నుండి గాని, కేంద్రం నుండి గాని, ఇతర సోర్సెసెస్ ద్వారా గాని ఎక్కడ లభ్యమయితే అక్కడ నుండి నిధులను తీసుకొని వచ్చి , మూడు సంవత్సరాల్లో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసినట్లయితే మహబూబ్‌నగర్ జిల్లా కూడ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో సమానంగా అభివృద్ధి చెంది, ఆ జిల్లా ప్రజల జీవన పరిస్థితులు కూడ మెరుగవుతాయని తెలియచేస్తున్నాను.

మహబుబబ్‌నగర్ జిల్లాలో ఉండే కరవు పరిస్థితుల దృష్ట్యా, కూలీ దొరక్క ప్రజలు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు కూడ వలస పోతున్నారు. ఈ రోజున ఏ ప్రాంతంలో చూసిన మా పాలమూరు లేబరే ఉంటుంది. దేశంలోని ముఖ్యమైన ప్రాజెక్టులను, బిల్డింగ్స్‌ను కట్టింది మా పాలమూరు లేబరే. కూలీల కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతూ, వాళ్ల తల్లిదండ్రులను ఇక్కడే వదిలివేయడం వల్ల వాళ్లను చూసే దిక్కు లేక వృద్ధ తల్లిదండ్రులు కూడ నానా ఇబ్బందులు పడి, ఆఖరికి మరణిస్తున్నారు. కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లాను ముందుకు తీసుకొనిపోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 248 కి.మీ. పొడవున ప్రవహించే కృష్ణా నదిపై కట్టబోతున్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడానికి తగినన్ని నిధులు కేటాయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా జూరాల ప్రాజెక్టు క్రింద మరొక పవర్ ప్రాజెక్టు కూడ నిర్మాణ దశలో ఉంది. అది, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు . దాని వల్ల కరెంటు ఉత్పత్తి అవుతుంది. దాని వల్ల కూడ కరెంట్ సప్లయ్‌లో ఉన్న ప్రాబ్లమ్స్ తొలగిపోవడానికి అవకాశం ఉంటుంది. దానిని కూడ మీరు త్వరలోనే పూర్తి చేయించే దిశగా ఆలోచన చేసి , త్వరగా పూర్తి చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఈ రోజున విద్యుత్ విషయమై మహబూబ్‌నగర్ జిల్లాలో డిఎఫ్ఐడి ద్వారా 100 కోట్ల రూ.లు శాంక్షన్ చేయడం జరిగింది. దాని వల్ల 24, 32/11 కె.వి. సబ్ స్టేషన్లు వచ్చాయి. అదే కాకుండా, 132/33 కె.వి. సబ్ స్టేషన్లు కూడ జిల్లాలో వచ్చాయి. అంతేకాకుండా జిల్లాలో విద్యుత్ కనెక్షన్స్ కూడ ఎక్కువుగానే ఉన్నాయి. కేవలం బోర్లపైన, బావులపైన ఆధారపడిన జిల్లా . ఎక్కువుగా సన్నకారు, చిన్నకారు రైతాంగం ఉంటుంది. చాల మంది వ్యవసాయంపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే జిల్లాలో ఎక్కువుగా ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడం వల్ల రైతాంగం ఇబ్బంది పడుతున్నది. ఇప్పుడు రైతులు పంటలు వేసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఇంకా ఎక్కువుగా సరఫరా చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసి రబీ పంటను కాపాడవలసిన బాధ్యత కూడ ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజున ప్రభుత్వం విద్యుత్ విషయంలో ఈ సంవత్సరం 2568 కోట్ల, 39 లక్షల 22 వేల రూ.లు కేటాయించింది. పరిపాలన సౌలభ్యం కొరకు ఎ .పి. ట్రాన్స్‌కో, జెన్‌కో విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, సరఫరా చేస్తున్నాయి. రాష్ట్రం మొత్తం మీద 17 లక్షల 50 వేల విద్యుత్ కనెక్షన్స్ ఉంటే, అందులో తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల వరకు కనెక్షన్స్ ఉన్నాయి. అదే విధంగా రాయలసీమ ప్రాంతంలో సుమారు 3 లక్షల 85 వేల కనెక్షన్స్ ఉండగా, ఆంధ్ర ప్రాంతంలో కేవలం 12 శాతం మాత్రమే ఉన్నాయని చెప్పడం జరిగింది. కాబట్టి పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే ప్రభుత్వం పూర్తి చేసినట్లయితే కాలువల ద్వారా నీళ్లు పారి, కరెంట్ కంజంప్షన్ తగ్గే పరిస్థితి వస్తుంది. దాని వల్ల కరెంట్ బిల్లులు కట్టే బాధ కూడ రైతులకు తగ్గుతుంది. రైతాంగానికి కొంత వరకు వెసులుబాటు కల్గుతుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. కాబట్టి కరెంట్ విషయంలో ఆ విధంగా ఆలోచించాలి. తెగిపోయిన చెరువులకు వెంటనే మరమ్మతులు

చేయించాలి. అదే విధంగా వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, భూమి మీద పడే ప్రతి చినుకు మెట్ట ప్రాంతాల నుండి క్రిందకు పోయి, సముద్రంలో కలవకుండా, భూమిలోనే ఇంకే విధంగా చర్యలు తీసుకొని, తద్వారా భూగర్భ జల సంపదను పెంపొందించి, రైతులు వ్యవసాయం చేసుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మా జిల్లా ప్రజల తరఫున నేను ఒక్కటే ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా జిల్లా గుండా ప్రవహించే కృష్ణా నది పైన ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులకు ప్రభుత్వం నాబార్డు నిధులనే కాకుండా, స్టేట్ బడ్జెట్‌లో కూడ తగినన్ని నిధులు కేటాయించి పూర్తి చేయించాలి. ఈనాడు అందరి కలల పంట మరియు 40 లక్షల ప్రజానీకం ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ , నెట్టంపాడు , భీమా, సంగంబండ ఫేజ్ 1 మరియు 2 , కోయిల్‌సాగర్, ఆర్.డి.ఎస్. జూరాల ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ఎక్కువగా నిధులు కేటాయించి వాటి పనులను అతి త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఎన్నో సంవత్సరాల నుండి మోసపోతున్న మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల్ని, రైతుల్ని ఆదుకోవడానికి గాను, ఈ జిల్లా రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో సమానంగా మెరుగుపరచడానికి గాను ప్రభుత్వం పెద్ద మనస్సు చేసుకొని, ఎక్కువ నిధులు కేటాయించి జిల్లాను ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీకొంటున్నాను. జైహింద్.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లెందు):- అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండ్ మీద చర్చ జరుగుతున్నది. ఇప్పటి వరకు ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి వనరుల అభివృద్ధి కోసం, వాటి అవసరాల కోసం చాల మంది గౌరవ సభ్యులు సుదీర్ఘంగా మన సభ దృష్టికి తీసుకొని వచ్చారు. నేను కూడ వారితో ఏకీభవిస్తున్నాను. నీటి వనరుల అవసరం ఎంతో ఉంది. మన ఆర్థిక మంత్రిగారు తన బడ్జెట్ ప్రసంగంలో చేసిన సమాధానంలో ఇరిగేషన్‌కు సంబందించినటువంటి కేటాయింపుల్లో గతసారి కన్నా 1200 కోట్ల రూ.లు తగ్గించినట్లుగా చెప్పారు. పోయినసారి కేటాయించిన కేటాయింపులు చూపించారు గాని, ఎంత ఖర్చు పెట్టారో ఈసారి లెక్కల్లో చూపించలేదు. ఆ లెక్కల్ని చూపిస్తే, ఇప్పుడు మనకు ఎంత అవసరం, ఇంకా ఎంత ఖర్చు పెట్టగలం అనే విషయాల్ని మనం బేరీజు వేసుకోవడానికి వీలుంటుంది. అధ్యక్షా, ఇప్పుడు కేటాయింపుల్లో చూపిన లెక్కలకు, పత్రాల్లో చూపించిన లెక్కలకు చాల వ్యత్యాసం ఉంది. అదే సమయంలో గోదావరి జలాల వినియోగానికి సంబంధించి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఒక అథారిటీ ఉంది.

మ.12.10

అది ఏర్పడి మూడు సంవత్సరాలకు పైగా అయింది. ఇప్పటికి రూ.200 కోట్లు ఖర్చు చేయాలి. ఇంతవరకు ఖర్చు చేసిన దాఖలాలు లేవు. నేను గత శాసనసభ సమావేశాల్లో కూడా అడిగాను. అప్పుడు కూడా చెప్పలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. నిధుల కేటాయింపు జరగలేదు. దీని ప్రస్తావన కూడా చేయలేదు. ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటో అర్థం కావడం లేదు. ఇటువంటి పథకాలు చేపట్టి, సకాలంలో పూర్తిచేయకపోతే, నేడు మనం వేసిన అంచనా వ్యయం పెరిగి ఆ పథకాలు పూర్తి కాకుండానే ఉంటున్నాయి. కాబట్టి ఏదేని పథకాన్ని చేపట్టినప్పుడు, సకాలంలో పూర్తి చేస్తే, మనం వేసిన అంచనాల ప్రకారం గా పనులు పూర్తౌతాయని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం వివిధ పథకాలను చే పడతామని ప్రకటించినప్పుడు రైతాంగం ఆశతో ఎదురుచూస్తోంది. కానీ, కాలయాపన చేయడం వల్ల, భారీ స్థాయిలో అంచనా వ్యయం పెరగడంతో ఆ పథకాలు పూర్తి కావడం లేదు. ఈ సంవత్సరం 30 మధ్యతరహా ప్రాజెక్టులకు నిధులు కేటాయించక పోవడం వల్ల పనులు జరగడంలేదని 'ఆంధ్ర భూమి' పత్రికలో వచ్చింది. ఆ వివరాలను పరిశీలిస్తే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. మన రాష్ట్రములో అపారమైన వనరులు ఉన్నాయి. నీరంతా సముద్రములో కలిసిపోతోంది. ఈ నీటిని సద్వినియోగం చేసుకొంటే వ్యవసాయం పెరుగుతుంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే ఇరిగేషన్‌ని అభివృద్ధి పరచాలి.

ఇరిగేషన్‌ని అభివృద్ధి చేస్తే, రాష్ట్రం సస్యశ్యామలంగా తయారౌతుంది. సమర్ధవంతముగా దేశానికి సరిపడ తిండిగింజలను పండించడానికి అవకాశం వుంటుంది. ఇవన్నీ చేయాల్సింది పోయి మన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని నా భావనను వ్యక్తం చేస్తున్నాను. మన రాష్ట్రంలో ప్రాజక్టులు తక్కువగా ఉన్నాయి. కొన్ని చోట్ల సర్వేలు నిర్వహించాము, మరి కొన్ని చోట్ల పనులు మొదలుపెట్టాము. ఇవన్నీ పూర్తి చేస్తేనే మన రాష్ట్రం బ్రహ్మాండముగాఅభివృద్ధి చెందుతుంది. ఈ మధ్య కాలంలో పెద్ద ప్రాజక్టులను నిర్మించవద్దని ప్రపంచ బ్యాంకు పెట్టిన షరతుల వల్ల చేయడం లేదని తెలుస్తోంది. చిన్న ప్రాజక్టులు కూడా తీసుకొవడం లేదు. వర్షం వచ్చినప్పుడు కొద్దిగా నీరు కనిపిస్తుంది. నీరు తగ్గిన సమయంలో పంటలు ఎండిపోతున్నాయి. పెద్ద ప్రాజక్టుల నిర్మాణంలో, ప్రభుత్వం పై అదనపు భారంపడి ఖర్చు పెరగవచ్చు, కానీ వాటి నిర్మాణం చేస్తే మనకు పుష్కలంగా నీరు లభ్యమౌతుందని, గ్రౌన్డ్ వాటర్‌కూడా పెరుగుతుందని తెలియజేస్తున్నాను. కాబట్టి, ఇటువంటి చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ప్రపంచ బ్యాంకు షరతులను తూ.చా తప్పకుండా అమలు చేస్తే మనం వెనకబడి పోతామని, ప్రజలలో బదనామ్ అవుతామని తెలియజేస్తున్నాను.

నీటి వనరులకు సంబంధించి, కరీంనగర్ మొదలుకొని వరంగల్, మా ఖమ్మం జిల్లాలోకి మంచినీటి వనరులు ప్రవహిస్తున్నాయి. కిన్నెరసాని, మున్నేరు, అల్లేరు, అలిగేరు, పాకానేరు ఇటువంటివి ఉన్నాయి. మా ప్రాంతంలో గార్ల వద్ద అనేక సార్లు సర్వే చేశారు. ఎస్టిమేట్స్ జరుగుతున్నాయి. రూ.40 లక్షలతో పూర్తి అయ్యేది నేడు రూ.40 కోట్లకి పెరిగింది. అది చేసినట్లయితే గార్ల, కారేపల్లి, కామేపల్లి, తిరుమలాయి పాలెం మండలాలకు సంబంధించిన 25వేల ఎకరాలకు నీరు అందుతుంది. ఖర్చు ఎక్కువగా కావచ్చు, కానీ, 25వేల ఎకరాలకు సాగునీరు వస్తే ఎంతో మందికి జీవనాధారము ఏర్పడుతుంది. ఎంతోమంది రైతులకు, రైతు కూలీలకు జీవన భృతి కల్గుతుంది. మా దగ్గర కిన్నెరసాని నుండి గోదావరిలో కలిసే వరకు ప్రవహించే ప్రాంతమంతా మెట్ట ప్రాంతంగా ఉంది. ఒక కుంట మాగాణిలో పంట పండే పరిస్థితి లేదు. మోటర్లు పెట్టుకొందామంటే, కరెంటు ఇబ్బందులు ఉన్నాయి. ఈ ఏరుల మీద, వాగులపై పెద్ద ప్రాజక్టులు కట్టే అవకాశం ఉంది. చెక్ డ్యామ్‌లు కట్టుకొనే అవకాశం ఉంది. నీటి నిమిత్తం, ఎన్నోసార్లు జిల్లా అధికార్లతోనూ, రాష్ట్ర అధికార్లతోనూ మాట్లాడాము. రిప్రజంటేషన్స్ కూడా ఇచ్చాము. అయినా వాటికి సంబంధించి ఎటువంటి చర్య తీసుకోలేదు. ఏ ప్రాజక్టు టేకప్ చేయలేదు. బయ్యారం మండలం లోని తులారం ప్రాజక్టు ఉంది. దీని నిమిత్తం ఫారెస్ట్ క్లియరెన్స్ అని, డబ్బు లేదని కొంత కాలం జాప్యం చేశారు. ఇప్పుడు డబ్బు ఉందని, టెండర్లను పిలవబోతున్నామని చెపుతున్నారు. సంతోషం. ఆ పనులు త్వర త్వరగా చేస్తే కరువుని అధిగమించవచ్చు. భవిష్యత్ తరాల వారికి మంచి చేసిన వారమౌతాము. ఇక్కడ దేవాదాయ, మిగులు భూములు ఉన్నాయి. వీటిని భూమి లేని పేదలకు పంచిస్తే బాగుంటుంది. ఏ ఏ ప్రాంతములో నీటి వనరులు లేవో అక్కడ నీటి వనరులు కల్పిస్తే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది. రాష్ట్రం కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. ఇటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వం చర్యలు తీసుకొని, అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ప్రపంచ బ్యాంకు షరతులను ప్రక్కన పెట్టండి. ప్రపంచ బ్యాంకు షరతులు మన దేశానికి, రాష్ట్రానికి నష్టకరమైనవని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ వి.వరదరామారావు(తెర్లాం) :- అధ్యక్షా, ఈ నీటి పారుదల శాఖ చాలా ముఖ్యమైన శాఖ. మన రాష్ట్రంలో నూటికి 70% ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నారు. ఈ నీటిపారుదల శాఖ రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు బాగా ఉపయోగపడే శాఖ. చిన్నతరహా నీటి పారుదల శాఖ క్రింద ఇచ్చిన వివరాలను చూస్తే, యింప్లిమెంటేషన్‌లో సరిగా లేదన్నది వాస్తవమైన విషయం. కేటాయించిన బడ్జెటు ఎస్టిమేట్స్ చూస్తే, రెండు లక్షల రూపాయలు అంచనా విలువ వేసి, సంవత్సరానికి పది వేల రూపాయలు ఇస్తే, మెయింటెనెన్స్ ఎట్లా జరుగుతుందో ఆలోచించాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

మ. 12.20

అదే విధంగా ఈ నీటి వనరుల విషయంలో చెరువులలో చాలా వరకు ఎన్‌క్రోచ్‌మెంట్స్ వున్నాయి. చాలా భూములు ఆక్రమించబడడంతో నీటి నిలువలకు సరైన అవకాశం లేనందువల్ల దిగువనున్న పంటలు పోతున్నాయి. అదేవిధంగా మా విజయనగరంలో నా నియోజక వర్గానికి సంబంధించిన పాలాది ఆనకట్ట కింద 4,500 ఎకరాలు వుండే సాగు భూమి, మూడు సంవత్సరాలుగా అక్కడ కరువు రావడం మూలంగా సాగు భూమి తగ్గింది. 1994-99 సంవత్సరాలలో 5 సంవత్సరాలకు రూ 70 లక్షలు దాని మీద ఖర్చు పెట్టారు. అలా ఖర్చు పెట్టి ఒక్క చుక్క కూడా కిందకు రానీయని పరిస్థితిలో అక్కడి భూములపై ఇంజనీరింగు శాఖ ఏవిధమైన అజమాయిషీ చేయ లేదు. నీరు రాకపోవడానికి గల కారణాలను ఇంతవరకూ ఎవరూ తెలుసుకోలేదు. కానీ గ్రామాల నుండి వాటర్ సెస్సు మాత్రం వేయడం జరుగుతోంది. ఆ ఆనకట్ట కింద వున్న కెనాల్స్‌లో లెఫ్ట్ కెనాల్‌కు నీరు వచ్చి, రైట్ కెనాల్‌కు నీరు రాకపోవడానికి కారణాలేమిటో తెలియదు. ఈ విషయాలను గురించి నేను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. దానిపై ప్రశ్న వేయడం జరిగింది అలాగే ఆ కాల్వల వద్దకు నేను, ఇంజనీర్స్, అధికారులు, అనధికారులు అందరం కలసి నడచి వెళ్లి అందులో వున్న జంగిలును చూసి రూ. 70 లక్షలు ఖర్చు పెట్టి ఏ విధమైన పనులు చేశారన్న వాస్తవాన్ని తెలుసుకోవలసిందిగాను, అందుకు ఎంక్వయిరీ వేయవలసిందిగానూ ఇంజనీర్స్‌ను కోరడం జరిగింది.

అదే విధంగా ఆంధ్ర రిజర్వాయరు వుంది. దానికి రూ. 42 కోట్లు ఖర్చు పెట్టి ఈ రిజర్వాయరు నిర్మాణం చేయడం మూలంగా 6,700 ఎకరాల భూమిలో ఇరిగేషన్ చేశారు. తర్వాత ఈ రూ. 42 కోట్ల ఖర్చు పెట్టి మూడు వేల ఎకరాల భూమికి నీరు అందించడం జరిగింది. తర్వాత నుంచి కోటి రూపాయల హై లెవల్ కెనాల్ చేస్తే 14 వేల ఎకరాలకు భూమికి సాగు నీటిని అందించడానికి అవకాశం వుంటుందని అంచనా వేశారు. దాని ప్రకారం ఎకరానికి రూ. 2,500 చొప్పున 4 వేల ఎకరాల భూమి సాగులోకి రావడంకోసం ఒక కోటి రూపాయలు ఖర్చు పెడితే అక్కడి 14 గ్రామాలలో ప్రజలకు, రైతులకు, రైతు కూలీలకు మనం ఎంతో ఉపకారం చేసినట్లవుతుందని అంచనా వేశారు. ప్రస్తుతం ఇచ్చిన అంచనాలలో దీనిని గురించి ప్రస్తావించలేదు. దయచేసి దానిని కూడా ఈ సంవత్సరం బడ్జెటులో ఇన్‌క్లూడ్ చేసి, టేకప్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ ప్రాజెక్ట్‌లను గత సంవత్సరం ప్రారంభించినపుడు గౌరవ ముఖ్యమంత్రి గారు మా వద్దకు వచ్చినపుడు గజపతి నగరం శాసన సభ్యులు , ప్రజానీకం అందరం దీనిని గురించి అడగడం వారు హామీ యివ్వడం జరిగింది. అయితే వారు ఇచ్చిన హామీని ఇంతవరకు నిలబెట్టుకోలేదు. కనుక దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పకుండా ఈ సంవత్సరంలో కోటి రూపాయలు ఖర్చు పెట్టి ఈ 4 వేల ఎకరాల భూమిని సాగులోకి వచ్చే విధంగా నీరు అందించవలసినదిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

నది ప్రక్కన ఉన్న గ్రామాల రైతులు చాలామంది మోటార్లు పెట్టుకుని వ్యవసాయం చేస్తున్నారు. అయితే కరెంటు అక్కడి వారికి సరిగా యివ్వక పోవడం వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. మూడు సంవత్సరాలుగా పంటలు పోతున్నాయి. ఈ విషయాన్ని మేము అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అయితే వారు తమ చేతులలో ఏమీ లేదని చెప్పారు. కనీసం 5 గంటల పాటు కూడా కరెంటు ఆ ప్రాంతాల వారికి ఇవ్వడం లేదు. కనుక దీనిని కూడా దృష్టిలో పెట్టుకుని అక్కడి రైతాంగానికి సహాయపడవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

విజయనగరం జిల్లాలో తోటపల్లి రిజర్వాయరు గురించి జపాన్ బృందం వారు రావడమూ, అక్కడి భూములను పరిశీలించడం జరిగింది. ఇంజనీర్స్‌తోను, అధికారులు, అనధికారులతో చర్చలు జరపడం జరిగింది. అయినప్పటికీ ఈ విషయమై ఈ సంవత్సరం బడ్జెటులో ప్రస్తావించడం జరగలేదు. తోటపల్లి రిజర్వాయరు ద్వారా మా జిల్లాలో లక్షా 20 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. మేము ఈ విషయమై 304 లో డిస్కస్ చేయడం జరిగింది. కాల్ ఎటెన్‌క్షన్ లో మాట్లాడటం జరిగింది. జిల్లా డిడిఆర్‌సి మీటింగులో యునానిమస్‌గా తీర్మానం చేయడం జరిగింది. దానిని ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అయితే దానిని గూర్చి ఇక్కడ ప్రస్తావించబడలేదు.

అదే విధంగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ నుంచి ఎకరానికి రూ. 100 వసూలు చేసి దానిలో రూపాయలు 90 వాటర్ అసోసియేషన్స్‌కు యిచ్చి మిగిలిన రూ. 10 పంచాయత్‌కు ఇస్తున్నాము. ఇది ఇంప్లిమెంటేషన్ జరగడం లేదు.

పాడేరు మండలంలోని పేజేరు గ్రామ ప్రాంతం వద్ద 10 , 15 సంవత్సరాలుగా అక్కడ ఉన్న చెరువులకు ఇంతవరకూ మరమత్తులు జరగలేదు. కొన్ని చోట్ల చేస్తున్నారు. ఇక్కడ మాత్రం జరగడం లేదు. మరి ఈ పక్షపాతం ఎందుకు జరుగుతున్నదో, ఇది అక్కడి అధికారుల వల్ల జరుగుతున్నదా, లేక ఏవిధంగా జరుగుతున్నదో మాకు అర్థం కావడం లేదు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందో లేదో పరిశీలించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వరసగా మూడు సంవత్సరాల నుంచి కరువువచ్చి రైతులు కూలీలుగా మారే పరిస్థితి ఏర్పడింది. దీనిని దృష్టిలో పెట్టుకుని మంత్రి గారు రైతులను ఆదుకోవాలని, అక్కడ ఉన్న చెరువులను , కాల్వలను డబ్బు యిచ్చి బాగు చేయించి రైతులకు అవకాశం కల్పించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ఆర్ఐడిఎఫ్ కింద ఇచ్చిన పథకాలు, నాబార్డ్ ఇచ్చిన గ్రాంట్స్ ద్వారా ఈ పథకాలను అమలు చేస్తున్నారు. దానిని మా జిల్లాకు సంబంధించినగానీ, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు ఏ విధమైన సదుపాయాలూ జరగలేదు. అందువల్ల ఈవిషయంలో కూడా కొంత మొత్తాన్ని కేటాయించి నీటివనరులను అభివృద్ధి చేయాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

చిన్న నీటి పారుదలకు మొత్తం రూ. 236 కోట్లు ఈ సంవత్సరం కేటాయించారు. దీని మూలంగా 2 లక్షల 11 వేల ఎకరాలకు , మొత్తం 85,390 హెక్టార్స్ భూమికి సాగు నీటి సామర్ధ్యం కల్పించాలని ప్రతిపాదన చేశారు. కానీ ఈ విధమైన ప్రతిపాదన విజయనగరం జిల్లాకు కూడా ఏర్పాటు చేసేలా చూడాలని కోరుతున్నాను . పాలాది ఆనకట్ట అభివృద్ధి చేయడానికి తోటపల్లి రిజర్వాయరును కట్టడం ద్వారా అక్కడ భూములను అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుందనీ, అందుకుగాను ఎస్టిమేట్ చేసిన అమౌంటును కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్.సుధాకర రావు (చెన్నూరు):- అధ్యక్షా, టిడిపి ప్రభుత్వం వచ్చాక సెంట్రల్ వాటర్ క్లియరెన్స్ స్కీముల నుంచి ప్రాజెక్టులు క్రియేట్ చేయడంలో మనం ముందంజలో ఉన్నామని తెలియజేస్తున్నాను. 1996 సంవత్సరంలో ఎస్ఆర్ఎస్‌పి స్టేజ్ -1 తేవడం జరిగింది. వాటర్ క్లియరెన్స్ అప్పుడు మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తెలంగాణా వెనుకబడిన ప్రాంతానికి తీసుకురావడం జరిగింది. దాని ద్వారా సాగు నీటిని పెంచుతూ, రైతుల సంక్షేమం అందులోనే వుందన్న దృష్టితో గత 45 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడిన ఈ ప్రాంతానికి సాగు నీటి పథకాలను తీసుకుని రావడం జరిగింది. అందుకుగాను ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారు పెద్ద ఎత్తున చర్యలు ప్రారంభించడం జరిగింది. ఎపిఆర్‌పి కింద తెలంగాణాలో రూ. 60 కోట్లు ఖర్చు పెట్టి మైనర్ ఇరిగేషన్ చేయడం, రాయలసీమలో రూ. 35 కోట్లు పెట్టడం, ఆంధ్రలో రూ. 25 కోట్లు పెట్టడం సంగతి మనకు తెలుసు. తర్వాత 1995 లో తెలంగాణా , రాయలసీమలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి తెలుగు గంగ ప్రాజెక్ట్‌ను ఆనాడు ఎన్‌టిఆర్ గారు , ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చర్యలు తీసుకోవడం వలన సాగు నీటిని పెంచడం జరిగింది. ఎస్ఆర్ఎస్‌పి -1 లో ముఖ్యంగా డిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎఐపిపి కింద అప్పటి మంత్రి శ్రీహరి , ఇతర శాసన సభ్యులు వెళ్లి అడిగి ఎస్ఆర్ఎస్‌పి, ఎఐపిపిలలో ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టి, ఈ రోజు సాగు నీటి కిందకు తీసుకు రావడం జరిగింది. ముఖ్యంగా టిడిపి ప్రభుత్వం ఇరిగేషన్‌ను పెంచడానికి , వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి మాధవరెడ్డి కెనాల్‌గానీ మరోటి గానీ తీసురావడం జరిగింది 1950 నుంచి 1995 వరకు ఖర్చు పెట్టిన వివరాంలు చూస్తే మనకు తెలుస్తుంది. ఎక్స్‌పెండిచర్ చూసినా, ఇరిగేషన్ ప్రొటెక్షన్ చూసినా అది

మనకు తెలుస్తుంది. 1989 వరకు, 18 లక్షల 659 ఎకరాలు మాత్రమే సాగు భూమి వుండేది. అది కాంగ్రెసు పరిపాలనలో అన్న విషయం మన అందరికీ తెలుసు. కాంగ్రెసు పాలనలో నాడు గట్టిపడిన చెరువుల గురించి ఎప్పుడూ వారు పట్టించు కోకుండా, ఈవాళ చేస్తున్న ప్రభుత్వాన్ని శంకించడం అన్నది చాలా బాధాకరమైన విషయం . 1989 నుంచి 1994 వరకు 47 వేల ఎకరాలను సాగు కిందకి తీసుకు వచ్చారు. తర్వాత ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1994 నుంచి 2002 లో ఒక లక్ష ఎకరాల భూమిని సాగు కిందకు తీసుకు రావడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదీ తెలంగాణా విషయమే చెబుతున్నాను. చంద్రశేఖర్‌గారు తెలంగాణాను మరచి పోయారు అనడం కాదు. వారు అది మరచి పోయారని చెబితే బాగుంటుంది కాంగ్రెసు ప్రభుత్వం పాలనలో ఎలా వుండేదో వారు మరచి పోయారు. టిడిపి ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుని సాగునీటి విషయమై తెలంగాణాలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను ముందంజలోకి తేవడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ విధంగా చెప్పడానికి సంతోషిస్తున్నాను.

మ. 12.30

గ్యాప్ ఆయకట్టును మనం బ్రిడ్జి చేసినప్పుడు మూడు లక్షల 26 వేల ఎకరాల ఆయకట్టును పెంచడం జరిగింది. ముఖ్యంగా స్టేజి 1లో వరంగల్ జిల్లాలో ఇన్‌కంప్లీట్ చేయడం గుర్తుపట్టి ఇప్పుడు ఉన్న నీటిపారుదల శాఖ మంత్రిగారు, దయాకరరావు, ప్రకాషరెడ్డి, అందరం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాగానే ఎఐపిపి క్రింద 496 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి దగ్గర దగ్గర మూడు లక్షల 50 వేల ఎకరాలు కొత్త ఆయకట్టు వచ్చింది. తెలంగణా ప్రాంతంలో ఆయకట్టు పెంచింది మేమే అని ముఖ్యంగా మీద్వారా చంద్రశేఖరరావు దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఫుడ్ ఫర్ వర్కులో రెవ్యూచేసి సిల్టు రిమూవలకు చర్యలు తీసుకొని నూరు శాతం రైస్‌కు టైలాండ్ వరకు నీరు వచ్చే దానికి చర్యలు తీసుకోవడం జరిగింది. 1994 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోకుండా ఇవాళ ప్రభుత్వాన్ని అడగడం చాలా బాధాకరమైన విషయం . ఇరిగేషన్ శాఖ బడ్జెటులో 100 కోట్ల రూపాయలలో 60 కోట్లరూపాయలు తెలంగాణా ప్రాంతంలోనే ఖర్చు పెట్టడం జరిగింది. ఆరు మీటర్లు ఉన్న చెరువు మూడు మీటర్లకు పడిపోవడం మనం చూస్తున్నాము. బ్రీచెస్‌ను పట్టించుకోలేదు, పంచాయితీరాజ్‌లో ఉన్న ఇరిగేషన్ పొటన్షియాలిటీస్‌ను పట్టించుకోకపోవడం జరిగింది. వారి పాలనలో మర్చిపోవడం జరిగింది. ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 11 గురించి ఒక్క మాట కూడా చంద్రశేఖరరావు మాట్లాడినట్లు నాకు అనిపించడం లేదు. ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 11 తెలంగాణాలోనే ఎక్కువ ఆయకట్టు పెంచడం జరిగింది. వరంగల్ జిల్లాలో లక్షా, 13 వేల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 68 వేల 900 ఎకరాలు, నల్గొండ జిల్లాలో రెండు లక్షల 50 వేల ఎకరాలు కొత్త ఆయకట్టు క్రింద రావడం జరిగింది. అదిలాబాదు జిల్లాలో 79 వేల ఎకరాలు ప్లాన్ క్రింద ఉన్నది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు ఆధ్వర్యంలో ముందుకు సాగుతందనడానికి ఆల్‌రెడీ చర్యలు తీసుకోవడం జరిగింది. 284 నుంచి 288 వరకు, 288 నుంచి 299 కిలోమీటర్ల వరకు టెండర్సు కూడా పిలవడం జరిగింది. ప్రభుత్వం 24 కోట్ల రూపాయలతో టెండర్సు కూడా ఫైనల్ అయి వర్క్సు కూడా స్టార్టు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. నాకు ఏమి అర్థం కావడం లేదు కొత్త పనులు చేపట్టలేదని అంటున్నారు. మేము కొత్తగా ఎన్నికైనా వాళ్లం తప్పుదోవ పట్టిస్తున్నారు నాకు బాధకరంగా వుంది ప్రజలను తప్పుదోవ పట్టించడం కరెక్టు కాదు. వారు కూడా ఒకప్పుడు మ ంత్రులుగా ఉన్నారు. వారు ఫ్యాక్ట్సు మాట్లాడే అవసరం ఉన్నది. వారి పరిపాలనలోనే తెలంగాణా చెడిపోయింది. వారి పరిపాలనలోనే రాయలసీమ నష్టపడ్డది.

ముఖ్యంగా చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ నీరు, మీరు కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రిగారు మాయచేశారని అంటున్నారు. నీరు, మీరు కార్యక్రమం గురించి ప్రపంచ దేశాలు, అన్నాహజారె, ఎవరైనా కాని ఆంధ్రప్రదేశ్ గురించి ఏమి చెప్పారో

ఒకసారి రికార్డ్సుకు వెళితే మంచిది.  నీరు, మీరు గురించి వాటర్ టేబుల్ పెరగడం మనందరికి తెలిసిందే. ఇవాళ వాటర్ టేబుల్12.17 లెవెల్ వుంది. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో వాటర్ టేబుల్ దగ్గర దగ్గర .4 మీటర్లకు ఇన్‌క్రీజ్ కావడం జరిగింది. నీరు, మీరు క్రింద మూడు లక్షల క్యూబిక్ మీటర్సు పెంచడం జరిగింది. దీనిని ఆసరా చేసుకొని ప్రజలను తప్పు దోవ పట్టించడం మానుకొంటే మంచిది. ఇవాళ ప్రజలలో చైతన్యం పెరిగింది మనందరికి ఇదే నిదర్శనం . ఎస్ఆర్ఎస్‌పి స్టేజీ 11 గురించి నేను ఎంఎల్ఏ అయ్యాక అక్టోబరు 10, 2000 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి, అప్పుడు ఉన్న ఇరిగేషన్ శాఖ మంత్రి మండవ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకొనివస్తే హైడ్రాలిక్ మెజర్సు, ఎలైన్‌మెంటు ఇవాళ ప్రింట్సు తీసి మొత్తం 284 నుంచి 345 వరకు సర్వే చేసి రికార్డు స్థాపించింది ఈ తెలుగు దేశం ప్రభుత్వమే అని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. వారి పరిపాలనలో ఒక్క సంవత్సరంలో ఎన్ని కిలో మీటర్లు చేశారో చెప్పమనండి. నేను ఎంఎల్ఏ అయినాకనే ముఖ్యమంత్రిగారు 26 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశారు మీరు మర్చిపోకపోతే రికార్డ్సు ఒకసారి చూడమని తెలియచేస్తు న్నాను. 284 నుంచి 296 వరకు ల్యాండ్ ఎక్విజిషన్ కూడా అయినది ఈవెన్ పేమెంటు కూడా జరిగింది. ఇవాళ ప్రతి పని మొదలు పెట్టాలంటే ల్యాండ్ ఎక్విజిషన్ కావలసి వుంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ల్యాండ్ ఎక్విజిషన్‌కు అవరోధం కలిగించింది మేము కాదు సురేష్‌రెడ్డిగారు , అని మీకు తెలియచేస్తున్నాను. 296 నుంచి 334 వరకు డెప్యూటి కలెక్టరు దగ్గర ల్యాండ్ ఎక్విజిషన్ ప్రపోజల్సు ఉన్నాయి అవి కూడా ఒకసారి వెరిఫై చేసుకుంటే మంచిది. అంతా షార్టెస్టు టైములో సంవత్సరంలోపల మొత్తం సర్వే జరిపి టెండర్సు కూడా పిలిపించిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి వుంది. చెన్నూరు నియోజకవర్గంలో 60 వేల ఎకరాల వరకు ఆయకట్టు ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 11లో ఏఐపిపి ద్వారా ఇన్‌క్లూడ్ చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. 2004 వరకు ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 11 ద్వారా 345 వరకు మెయిన్ కెనాల్‌ను తెల్లమడ డిస్ట్రిబూటరీ, చిన్న, చిన్న డిస్ట్రిబ్యూటరీ తీసుకొంటే వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతులు చాలా సంతోష పడతారు. కొత్త ఆయకట్టు తీసుకురావడం జరుగుతోంది. ఇచ్చంపల్లి, శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ దానికి నష్టం రాకుండా దేవాదుల పథకం 50 టిఎంసిల వాటర్ వాడడానికి ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసిన విషయం మనందరికి తెలుసు. దానిని ఇప్పుడే సర్వే కొరకు ఇస్తున్నాము. దానిని కూడా తప్పు పట్టడం చాలా బాధాకరం . కాంగ్రెస్ హయాంలో సర్వే చేయడానికి ఎన్ని రోజులు పట్టింది, పోచంపాడు ఎప్పుడు కట్టారు? వారు చేసింది ఏమిటి అనేది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. వెనుకకు తిరిగి చూస్తే ఏమి లేదు. అప్పుడు ఉన్న మంత్రిగారు, ఎం .పి. గారు, వరంగల్‌కు నీరు వస్తాయంటే నవ్వారు. కాకతీయ కెనాల్‌కు నీరు వస్తాయంటే కాంగ్రెస్ వాళ్లు హేళన చేశారు. ఇవాళ కాకతీయ కెనాల్ వరంగల్‌కు పారడం లేదా? ఆ నీటిని మనం వాడడం లేదా? ఇవాళ ముఖ్యమంత్రిగారు చేసే ప్రతిపనిని సభ్యులు మాట్లాడిన దానిని ప్రజలు చూస్తున్నారు. వారు ఒట్టిగా దుమ్ముపోస్తే, బురద చల్లితే మేము చెలించమని ఇది జ్ఞాపకం ఉంచుకోవాలని కోరుతూ ఎస్ఆర్ఎస్‌పి స్టేజి 11ను ఖచ్చితంగా అమలు పర్చాలని ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తూ ముగిస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ నాకంటే ముందు డా.సుధాకరరావుగారు మాట్లాడుతూ అసలు మంత్రిగారి తరుపున జవాబు చెప్పినట్టుగా వుంది. నాకు అనిపిస్తుంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు, నాయకులు ఎప్పుడు మాట్లాడినా కాంగ్రెస్ వాళ్లను తిట్టకుండా మాట్లాడలేరు. మమ్ములను తిట్టకపోతే వాళ్లు తిన్న భోజనం కూడా అరగదు, ఇది పరిస్థితి .

మ.12.40

అధ్యక్షా, అధికారంలో వారుండి ప్రతిపక్షంలో ఉన్న మమ్మల్ని ఎప్పుడూ తిడుతూ ఉండడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. వెనకటికి ఒక సామెత చెప్పేవారు. అదేమంటే అత్త తెడ్డు నాకుతూ కోడల్ని నాకొద్దు అందట. అలా వుంది వీళ్ల పరిస్థితి చూస్తుంటే. ఎప్పుడు చూసినా ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని విమర్శించడమే తప్ప వేరే పనే లేకుండా పోయింది అధికార పక్షం వారికి. 1983 నుండి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. మధ్యలో ఐదేళ్లు తప్ప దాదాపు 20 ఏళ్ల

నుండి మీరే అధికారంలో ఉన్నారు కదా. ఎప్పుడూ కాంగ్రెస్ వాళ్లను తిడుతుంటారు కదా మరి మీరు అధికారంలోకి వచ్చాక ఏమి చేశారో చెప్పండి. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన అధికారంలోకి వచ్చాక 50 వేల కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చారు. దాని పై ప్రతి సంవత్సరం వడ్డీగా కట్టడానికే ఐదారు వేల కోట్ల రూపాయలు అవుతున్నాయి. మరి ఆ డబ్బుతో ఒక్క ప్రాజక్టునైనా కట్టారా? ఈ వేదికనుపయోగించుకుంటూ కాంగ్రెస్ పార్టీని తిట్టి ప్రజల మెప్పు పొందే ప్రయత్నం చేస్తున్నారే తప్ప వాళ్ల మెప్పు పొందే ఒక్క ప్రాజక్టునైనా కట్టారా? తెలుగాణా ప్రాంతం పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని అందరికీ తెలుసు. మీరు అన్ని వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తెలంగాణా ప్రాంతంలో ఒక్క కాలువనైనా త్రవ్వే ప్రయత్నం చేశారా? గత ప్రభుత్వాల దారిలోనే మీరు కూడా పోతున్నారు కాబట్టే తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక రాష్ట్రం ఉంటే నే అది సాధ్యమవుతుందని, అప్పుడే తమ ప్రాంతం యొక్క అభివృద్ధి జరుగుతుందన్న భావనకు తెలంగాణా ప్రజానీకం వచ్చారని మీకు గుర్తు చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేముందు ముసాయిదా బడ్జెట్ అని చెప్పి దాని పై అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వాటిని పరిగణనలోకి తీసుకొని ఏదో కొత్తదనంతో కూడిన బడ్జెన్ శాసనసభలో ప్రవేశపెడతారనుకుంటే...... ప్రాక్టికల్‌గా అవసరాల మేరకు నిధులు కేటాయిస్తారనుకుంటే ... జరిగింది ఏమిటి? ఆ బడ్జెట్‌ను ఒకసారి చూసినట్లయితే పూర్తిగా అసంతృప్తికరంగా ఉందని చెప్పకతప్పదు. మా జిల్లాకు సంబంధించి మరియు తెలంగాణా ప్రాంతానికి సంబంంధించి ఎన్నో ప్రాజక్టులకు కేంద్ర జల సంఘం ఆమోదం లభించినవి ఉన్నాయి. ఉదాహరణకు శ్రీరామ్‌సాగర్ ప్రాజక్ట్ నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాదు ఈవిధంగా మొత్తం తెలంగాణా జిల్లాలన్నీ కవరయ్యే మొదటి దశ నిర్మాణానికి సంబంధించి కేంద్ర జలసంఘం అనుమతినిచ్చింది. అదేవిధంగా వరద కాలువ నిర్మాణానికి అనుమతినిచ్చింది. వీటికి అనుమతి లభించినప్పటికీ వీటిని అసలు ఏమాత్రం పట్టించుకోకుండా ఇప్పుడు ముఖ్యమంత్రి గారు కొత్తగా దేవాదుల ప్రాజక్టు కడతామంటున్నారు. ఇది ఎవరిని మోసం చేయడానికి? అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. మా జిల్లాకు చెందిన మంత్రి గారు మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రి గారు కాబట్టి మా జిల్లాకు సంబంధించిన ఇరిగేషన్ ప్రాజక్టులన్నింటికి ఎక్కువ బడ్జెట్ కేటాయిస్తారని వాటిని సత్వరమే పూర్తి చేయడానికి చర్యలు చేపడతారని ఆశించడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న అన్నీ కాకపోయినా కనీసం కేంద్ర జలసంఘం అనుమతి లభించిన వాటి కైనా కావలసినన్ని కేటాయింపులు చేసి వాటిని ఈ సంవత్సరమే చేపడతారని ఎంతో ఆశపడడం జరిగింది. కాని ఈ కేటాయింపులు చూసి పూర్తి అసంతృప్తిని తెలియజేస్తున్నాను. ఎందుకంటే మీరు ఏమాత్రం నిధులు కేటాయించలేదు. శ్రీరామ్ సాగర్ ప్రాజక్టు మొదటి దశకు 1983లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు గారు 234 కిలోమీటర్ వద్ద శంఖుస్థాపన చేయడం జరిగింది. దాని మొత్తం విస్తీర్ణం 284 కిలో మీటర్ల వరకు ఉంటే దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు అదిఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. మరి ఈ లెక్కన అది ఎన్నటికి పూర్తయ్యేను? ఈ 234 కి.మీ. ల నుండి 284 కి.మీ. వరకు గల ప్రాంతంలో నా నియోజకవర్గమైన డోర్నకల్ నియోజకవర్గంతో పాటు మహబూబాబాద్, వర్ధన్నపేట, చెన్నూరు నియజకవర్గాలున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు వచ్చే సంవత్సరం లేదా రెండు మూడే ళ్లలో ఇతోధికమైన నిధులు కేటాయించి పూర్తి చేస్తామని చెప్పడం జరుగుతున్నది కాని తీరా చూస్తే చేతల్లో ఏమాత్రం కనపడడం లేదు. 1999 నాటికి 284 కిలోమీటర్ల వరకు అంటే పెన్నారం వరకు పూర్తి చేస్తామని 1999 కంటే ముందు చెప్పారు. కాని 1999 నాటికి పూర్తి కాకపోతే 2001 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. మళ్లీ 2001లో 2003వరకు అని చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో మాత్రం 2004 వరకు మొత్తం ఆయకట్టును స్థిరీకరిస్తామని చెబుతున్నారు. దీనిని ఎంతవరకు నిజమని నమ్మాలో అర్థం కావడం లేదు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే రెండేళ్లలో పూర్తి చేయాలన్న సంకల్పం ఉంటే మేజర్ కాలువ త్రవ్వడానికి ఎన్ని కోట్లు కావాలి? ఈ సంవత్సరం ఎన్ని నిధులు కేటాయించాలి, వచ్చే సంవత్సరం ఎంత కేటాయించాలి ఏవిధంగా చేస్తే రెండేళ్లలో పూర్తవుతుంది అనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి. అలా కాకుండా కేవలం 70 కోట్ల రూపాయలు కేటాయించి రెండేళ్లలో పూర్తి చేస్తామని, మీరు నమ్మండి అంటే ప్రజలు ఎంతవరకు నమ్ముతారు? 20 ఏళ్లయినా ఈ కాలువను పూర్తి చేసుకోలేకపోతే ప్రజలకు చెప్పడానికి ఏమి ఉందని అడుగుతున్నాను. ఇప్పుడే డాక్టర్ సుధాకర్ రావు గారు గొప్పలు చెప్పారు. మరి మీరు వచ్చి 20 ఏళ్లయినా ఈ కాలువను ఎందుకు పూర్తి చేయలేదు? ఈ సంవత్సరం తెలంగాణా మెట్ట ప్రాంతాల్లోని బావుల్లో నీరు లేక తెలంగాణా ప్రాంతం పూర్తిగా

ఎడారిగా మారిపోతున్నది. రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పినటువంటి కనీసం ఈ మొదటి దశనైనా పూర్తి చేయడానికి కనీసం ఈ రెండేళ్లలోనైనా పూర్తి చేయడానికి అవసరమైన నిధులను ఈ సంవత్సరం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇక రెండవ దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు 1996లో తిర్మలగిరిలో శంఖుస్థాపన చేశారు. ఆ సభలో మాట్లాడుతూ అవసరమైన నిధులను వెంటనే కేటాయించి సత్వరమే పూర్తి చేస్తామని చెప్పిన మాట నిజమా కాదా అని సుధాకర్ రావు గారిని అడుగుతున్నాను. మరి దానికి ఇంతవరకు కనీసం పది కోట్లు కూడా కేటాయించలేదు.

డా. ఎన్.సుధాకర రావు: దానికిఈ సంవత్సరం రు.20 కోట్లు కేటాయించడం జరిగింది.టెండర్లు కూడా పిలవడం జరిగింది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : పోయిన సంవత్సరం పది కోట్లు కేటాయించినప్పటికీ ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం రు.20 కోట్లు కేటాయించడం జరిగిందని గొప్పగా చెబుతున్నారు సుధాకర్ రావు గారు. ఇలాంటి 20 కోట్లు ఎన్ని కేటాయిస్తే ఎన్నేళ్లకు అది పూర్తయ్యేను? 1996లోనే ఈ రెండవ దశ నిర్మాణానికి రు.1258 కోట్లు అవుతుందని మీ లెక్కలే చెబుతున్నాయి. అది ఇప్పటి లెక్కల ప్రకారం రు.1500 కోట్లు అవుతుంది.ఇలాంటి 20 కోట్లు ఎన్ని కేటాయిస్తే ఎన్నేళ్లకు అది పూర్తయ్యేను? ముష్టి రు.20 కోట్లు కేటాయించామని టెండర్లు కూడా పిలిచామని చాల గొప్పగా చెబుతున్నారు. అదేదో మహాయజ్ఞం పూర్తి చేసినట్లుచాల గొప్పగా చెబుతున్నారు. ఈ డబ్బు భూసేకరణకు కూడా సరిపోదు. ఈ రెండవ దశ క్రింద నల్గొండ, వరంగల్, కరీమ్‌నగర్ మూడు జిల్లాలలోఈ డబ్బు భూసేకరణకు కూడా సరిపోదు. ఈ రెండవ దశ క్రింద వరంగల్ జిల్లాలో 1.15 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 70 వేల ఎకరాలు, నల్గొండ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలు సాగులోకి రావలసివుంది. మరి రు.20 కోట్లు కేటాయిస్తే అవి ఏమూలకూ సరిపోవనిఅటువంటప్పుడు ఇది ఎప్పుడు పూర్తి చేయగలరని ప్రశ్నిస్తూ కనీసం ఈ సంవత్సరం నుంచైనా సంవత్సరానికి రు.200 కోట్ల చొప్పున కేటాయిస్తే రాబోయే ఏడెనిమిది సంవత్సరాలలోనైనా పూర్తయ్యేందుకు అవకాశముంటుందని మనవిచేస్తున్నాను.అదేవిధంగా ఆకేరు నది మీద ఆక్విడక్ట్ నిర్మాణాన్ని ఇప్పుడు పూర్తి చేస్తాం, అప్పుడు పూర్తి చేస్తాం అంటున్నారు. ఎప్పుడు పూర్తి చేస్తారు, అసలు ఇది అవుతుందా కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఇది మీరు మొదలు పెట్టేటప్పటికి మళ్లీ ఎన్నికలు వస్తాయి. అప్పుడు పుణ్యకాలం కాస్తా గడచిపోతుంది. ఈవిధంగా ఈ ప్రాజక్ట్ ఒకటే కాదు తెలంగాణా ప్రాంతంలోని అన్ని ప్రాజక్టులనూ నిర్లక్ష్యం చేస్తున్నారు.ఈ ప్రాజక్టుల విషయంలో తెలంగాణా ప్రజలను ఎప్పటికప్పుడు మభ్యపెడుతున్నారు తప్పితే మీకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని తేలిపోయింది.

మ.12.50

దర్యాప్తుకు సంవత్సరం, రెండు సంవత్సరాలు పడుతుందంటున్నారు. ఇప్పటికే సంవత్సరం కావస్తున్నది. ఇంకొక సంవత్సరం దర్యాప్తుకు అవుతుంది. 2004లో ఎన్నికలు వస్తాయి. ఆవిధంగానే చెప్పుకుంటూ వెళ్లండి, తెలంగాణా ప్రాంతాన్ని మభ్యపెట్టుకుంటూ వెళ్లండి. దేవాదులకు కనీసం రూ.50 కోట్లు కేటాయిస్తామని పేపర్లలో చెప్పారు. ఇందులో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. దీనినిబట్టే తెలంగాణా ప్రాంతానికి సాగునీటిని అందించే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో తెలుస్తోంది. అనుమతులు వచ్చిన వాటికే మీరు నిధులు ఇవ్వటంలేదు, ఇక దేవాదులను ఎప్పుడు పూర్తిచేస్తారు? మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి, ప్రభుత్వానికి చెప్పేదేమంటే తెలంగాణా ప్రాంతంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ క్రింద 5, 6 జిల్లాలు ఉన్నాయి. కనీసం మొదటి దశ, రెండవ దశలైనా పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్ విషయానికొస్తే

నాబార్డ్‌లోని ఆర్.ఐ.డి.ఎఫ్. 1, 2, 3, 4, 5, 6, 7 క్రింద రూ.3,400 కోట్లు మంజూరుచేశారు. ప్రతిపక్ష పార్టీలవారు ఉన్నచోట ఒక్కటి కూడా మంజూరుచేయలేదు. ఉగ్గంపల్లి ఆనకట్ట కాలువ, అమ్మనబాలు ఆనకట్ట కాలువ, మహబూబాబాద్ ఆనకట్ట కాలువలు లైనింగ్ చేయలేదు. కనీసం వీటిసైనా నాబార్డ్ క్రింద మంజూరు చేస్తారా? మా ప్రాంత ప్రజలకు కూడా నాబార్డ్ నిధులు కేటాయించాలి, కేటాయిస్తారా? కనీసం ఈసారి టేకప్ చేసినప్పుడైనా మా ప్రాంతంలో ఉన్న కాలువల లైనింగ్ కోసం నిధులు కేటాయించాలి. ఎ.పి.-3 క్రింద మీరు ప్రపంచబ్యాంకు నుండి అప్పు తీసుకువచ్చి చెరువులు మంజూరుచేస్తామని అంటున్నారు. కొన్ని చెరువులు మాత్రమే ఇచ్చారు. మావద్ద 30 చెరువులు ఉన్నాయి. 30 చెరువుల ప్రపోజల్స్ ఎస్టిమేట్స్‌తో సహా పంపించి మూడు సంవత్సరాలు అయినది. అవి ఇంకా మంజూరుచేయలేదు, మంజూరుచేయాలి.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ రైతులే చేసుకోవాలని చెబుతున్నారు. ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పనిచేయటంలేదు. దయచేసి ప్రభుత్వం మరొకసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. రైతులు మోటారు కాలిపోతే, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రిపెయిర్ చేసుకోలేకపోతున్నారు. దయచేసి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలి. ఎలక్ట్రిసిటి కనెక్షన్స్ విషయానికొస్తే 70% ఎలక్ట్రిసిటి కనెక్షన్స్‌లో 20 లక్షలు బావులు. అందులో 13 లక్షల బావులు తెలంగాణా ప్రాంతంలోనే ఉన్నాయి. ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి కాలిపోతున్నాయి, మోటార్స్ కాలిపోతున్నాయి. రైతులు చాలా నష్టపోతున్నారు. దయచేసి ట్రాన్స్‌ఫార్మర్స్ మంజూరుచేయాలి, ఓవర్‌లోడ్ రిలీప్ చేయాలి. ఇందుకు ప్రభుత్వం తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి. ప్రభుత్వం ఈమధ్యన ఒక నిర్ణయం తీసుకుంది. ఎవరికైనా క్రొత్తగా కనెక్షన్స్ కావాలంటే అతను బోరు, రెండు బావులు, వైరు, పోలు, కండక్టర్ మొదలైన మెటీరియల్ కొనుక్కోవాలి. క్లాంపులు, ట్రాన్స్‌ఫార్మర్లు కొనుక్కోవాలనే పద్ధతి సాధ్యమా? రైతు బోరు, వైరు, బావి మొదలైనవన్నీ కొనుక్కుని వ్యవసాయం చేసుకునే పరిస్థితి ఉన్నదా? ప్రభుత్వానికి ఈ సలహా ఎవరు ఇచ్చారు? ఈ ఆలోచన ఎందుకు వచ్చిందో నాకు అర్థంకావటంలేదు. ట్రాన్స్‌కో ద్వారానే బోరు, ట్రాన్స్‌ఫార్మర్‌లు సప్లై చేసే పద్ధతి తీసుకురావాలి. ఇంతటి దారుణం, అన్యాయమైన విధానాలను అవలంభిస్తే రైతులు ప్రభుత్వాన్ని క్షమించరు. కనుకనే గట్టిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఇది రైతులతో అయ్యే పనికాదు. దయచేసి పునరాలోచించి ట్రాన్స్‌కో ద్వారా ప్రభుత్వమే ఇవ్వాలి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం 1 హెచ్.పి.కి రూ.1,100, 3 హెచ్.పి.కి రూ.3,300, 5 హెచ్.పి.కి రూ.5,500 చొప్పున 2 లక్షల మంది రైతులవద్ద నాలుగు సంవత్సరాల క్రితం డబ్బు కట్టించుకున్నది. బోరు, మోటారు ఇస్తారనే ఉద్దేశ్యంతో వారు ఆ డబ్బు కట్టటం జరిగింది. నాలుగు సంవత్సరాలనుండి వారివద్ద బిల్స్ వసూలుచేస్తున్నారు. కాని ఇప్పటివరకు బోరు, పోల్, వైర్స్, కండక్టర్స్, మోటార్లు ఇవ్వలేదు. ఇవి ఇచ్చి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉన్నది.

ప్రభుత్వం సంవత్సరం క్రితం సి.ఫామ్స్ పేరుతో ప్రతి గ్రామం తిరిగి సదస్సులుపెట్టి రైతులందరికీ సి.ఫామ్స్ పెట్టుకోమని చెప్పామన్నారు. ఇళ్లలో కరెంట్‌వాడేవారిని, రైతులను సి.ఫామ్స్ పెట్టుకోమన్నారు. ఆవిధంగా పెట్టుకున్నవారు కూడా 2, 3 లక్షల మంది ఉన్నారు. వారిని ఇప్పుడు రూ.3,300 కట్టమని అంటున్నారు. మొత్తం సుమారు రూ.5,000 కడితేనే కనెక్షన్ ఇస్తామంటున్నారు. వీరందరికీ కనెక్షన్స్ ఇవ్వాలి. మోటారు కాలిపోతే వైండింగ్ చేయించుకునే స్థితిలో కూడా నేడు రైతు లేడు. కరువుకాటకాలవల్ల నేడు రైతుకు రెండు పూటల తిండి కూడా దొరకటంలేదు. ఏదైతే సి.ఫామ్ ద్వారా 3 హెచ్.పి.కి రూ.3,300, 5 హెచ్.పి.కి రూ.5,500 కట్టించుకున్నారో వారందరికీ పోలు, ట్రాన్స్‌ఫార్మర్, మొత్తం మెటీరియల్ ప్రభుత్వమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. తద్వారా తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో రైతులకు న్యాయం చేయవలసిన అవసరం ఉన్నది. ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అవుతున్నాయి. ఓవర్‌లోడ్ అయినచోట రిలీఫ్ కోసం క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వాలి. తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్క తండాగాని, హరిజనవాడగాని, దళితవాడగాని, వీకర్ సెక్షన్స్ హౌసింగ్ కాలనీగాని ఎలక్ట్రిఫికేషన్ కావించబడలేదు. ఎమ్.ఎల్.ఎ.ల ప్రోగ్రామ్ కూడా తీసివేయటం జరిగింది. ప్రభుత్వం వెంటనే దళితవాడలను, గిరిజనవాడలను ఎలక్ట్రిఫై చేయటానికి డబ్బులు మంజూరుచేయాలని మనవిచేస్తున్నాను. ఎన్నో సబ్‌స్టేషన్స్ ఓవర్‌లోడ్ అయ్యాయి. మా వరంగల్ జిల్లాలో 33 కె.వి., 132 కె.వి.,

320 కె.వి. సబ్‌స్టేషన్లు ఓవర్‌లోడ్ అయ్యాయి. ఓవర్‌లోడ్ అయిన వీటిని రిలీవ్ చేయటానికి క్రొత్తగా సబ్‌స్టేషన్లను మంజూరుచేయాలి. నా నియోజకవర్గంలోని బల్వాల గ్రామం, ఉప్పరగూడెం, నేరెడ, ఎల్లంపేట గ్రామాలవద్ద సబ్‌స్టేషన్ కొరకు ప్రపోజల్ పంపించాము. ఇవి మంజూరుచేస్తే మా నియోజకవర్గంలో 30,000 కనెక్షన్స్‌కు రిలీఫ్ లభిస్తుంది. కరెంట్ సక్రమంగా రెగ్యులేట్ అవుతుంది. మోటార్స్‌కు కరెంట్ సరఫరా సక్రమంగా జరిగి తద్వారా రైతుకు న్యాయం జరుగుతుంది. ఈ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. మరొక్కసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే విషయం ఏమంటే రూ.50,000 పెట్టి బావి, రూ.15,000తో మోటార్, రూ.15,000 లేక రూ.20,000తో పోల్ వైరు మరియు కండక్టర్‌లు కొనుక్కొని వ్యవసాయం చేసుకునే పరిస్థితిలో రైతు లేడు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనిని పునఃపరిశీలించాలని కోరుతున్నాను. ఇది రైతుతో అయ్యే పని కాదు. రెండు, మూడు పోల్స్‌కు సర్వీస్ వైర్స్ వేసుకుంటే మోటార్లు కాలిపోతున్నాయి. సర్వీసు వైర్లు ఎత్తుకుపోతున్నారు, వాటిని రైతులు మరలా కొనుక్కోలేకపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. ప్రభుత్వమే పోల్ వైర్స్ సప్లై చేసి, మోటార్లు ఇచ్చేవిధంగా ఒక నిర్ణయం తీసుకోవాలి. ఓవర్‌లోడ్ అయినచోట సబ్‌స్టేషన్లను మంజూరుచేయాలి. తద్వారా మెట్ట ప్రాంతాల్లో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి రైతులను ఆదుకోవాలి.

పొల్యూషన్ గురించి ఒక మాట చెప్పాలి. మా నియోజకవర్గంనుండి వచ్చేప్పుడు సిటిలోకి ఎంటర్ అయిన తరువాత క్వార్టర్‌కు రావటానికి గంట, రెండు గంటలు పడుతుంది. సిటి బయటనుండి సిటి లోపలికి ప్రవేశించి కొద్ది సమయం తరువాత తుమ్మినట్లయితే నల్లగా పడే పరిస్థితి ఉంది. ఇటువంటి ఘోరమైన పరిస్థితి ఉంది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలి. మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌కు కనీసం ఎస్.సి., ఎస్.టి.లకైనా 90% సబ్సిడీ ఇవ్వండి. తద్వారా వారిని ఆదుకోండి. హార్టీ కల్చర్ మాత్రమే కాదు, టేకు చెట్లు పెట్టుకునే వారికి కూడా అవకాశం కల్పించాలని కోరుతూ ఈ అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.
మ 1.00

శ్రీ టి.జి. వెంకటేష్ (కర్నూలు): అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు విప్లవాత్మకమైన మార్పులతో క్యాప్టివ్ పంపిణీ, బిల్లింగ్ విధానాన్ని ఎలక్ట్రిసిటీ బోర్డులో ప్రవేశపెట్టి దాన్ని దేశానికి ఒక ఆదర్శప్రాయంగా తయారుచేశారు. దీంట్లో కొన్ని లోపాలున్నాయి, ఆ లోపాలకు ఎవరు కారణమన్న విషయాన్ని కూడా నేను వివరంగా చెప్పదలుచుకున్నాను. అలాగే మన మంత్రివర్యులు కూడా చాలా ఆనెస్ట్‌గా, చక్కగా ఒక పద్ధతిలో ఈ ట్రాన్స్‌కో, జన్‌కో ఆర్గనైజేషన్స్‌ను నడుపుతున్నారు. వారు కొన్ని స్కీములను ఏర్పాటు చేసినందువల్ల రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో పవర్ ప్రాజెక్టులు రావడం, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్టులు రావడం, ఫిక్స్‌డ్ కాస్ట్ కూడా చాలా తక్కువగా తొంభై, తొంభై అయిదు పైసలకు ఫిక్స్ చేయడం జరిగింది. దాని వల్ల చాలా తక్కువ ధరలో పవర్‌ను ప్రొడ్యూస్ చేసే పవర్ ప్రాజెక్టులు గల రాష్ట్రంగా మన రాష్ట్రానికి పేరు రావడమే గాకుండా, ఇది రాష్ట్రానికి ఆర్థికంగా చాలా ప్రయోజనకరంగా వుంటోందని నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అయిదారు రకాల రా మెటీరియల్‌తో పవర్ ప్రాజెక్టులలో పవర్ ఉత్పత్తి అవుతుంది.

శ్రీ ఎం . ధర్మారావు(హన్మకొండ): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అతి తక్కువ ధరలో విద్యుదుత్పత్తి జరుగుతోందని అన్నారు. అతి తక్కువ ధరలో ఉత్పత్తి అయిన పవర్‌ను ఎక్కువ ధరలకు వినియోగదారులకు ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి లాభాలు ఎక్కువగా వస్తున్నాయా? లేదా? ఈ విష యం గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. జి. వెంకటేష్ : ఆవిషయం గురించి కూడా తప్పకుండా చెబుతాను. పవర్ పవర్ ప్రాజెక్టులలో ఫిక్స్‌డ్ ఛార్జెస్ రెండు విధాలుగా వుంటుంది. ఒకటి ఫిక్స్‌డ్ కాస్ట్, ఇంకొకటి ఫ్యూయల్ రీయాంబర్స్‌మెంట్. ఫిక్స్‌డ్ కాస్ట్ అంటే గవర్నమెంట్

ప్రాజెక్టు యొక్క ఇన్వెస్ట్‌మెంటుకు సంబంధించి లెక్కలు వేసి యూనిట్ ధరను ఫిక్స్ చేస్తారు. ఈ ఫిక్స్‌డ్ కాస్ట్ దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా లోయస్ట్ రేటు మీద ఇక్కడ చేస్తున్నారని నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ఎపిజిపిసిఎల్ కు సంబంధించిన ఫిక్స్‌డ్ రేటును కూడా చెప్పండి.

శ్రీ టి.జి. వెంకటేష్ః అది కూడా మన రాష్ట్రంలో మన నాయకులు పెట్టిందే కదా. అందులో పవర్‌ను ప్రొడ్యూస్ చేసి ఫిక్స్‌డ్ కాస్ట్ తక్కువ పెట్టి, ప్రైవేటు పార్టీలకు పోటీగా దాన్ని మన నాయకులు పెట్టారు. వేరే రాష్ట్రాలలో ఫిక్స్‌డ్ కాస్ట్ రూ. 1.50 పైసలుంటే,, మన రాష్ట్రంలో 90 పైసలే ఫిక్స్ చేయడం జరిగింది. ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటే మన ఫిక్స్‌డ్ కాస్ట్ సుమారు వాటిల్లో 70 నుంచి 100 శాతం లోయస్ట్ వుందని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

నాఫ్తా బేస్డ్ పవర్ ప్రాజెక్టులు ఆంధ్రరాష్ట్రంలో రావడం జరిగింది. అయితే గ్యాస్ ఎలోకేషన్ రావడం వల్ల ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ నాఫ్తా ప్రాజెక్టులను గ్యాస్ బేస్డ్‌గా మార్చడంతో రాష్ట్రానికి కొన్ని వేల కోట్ల రూపాయలను మిగిల్చారని గర్వంగా చెబుతున్నాను. అలాగే కొన్ని థర్మల్ పవర్ ప్రాజెక్టులు కూడా కొన్ని మన రాష్ట్రానికి రావడం జరిగింది. ఎన్‌టిపిసి ద్వారా థర్మల్ పవర్ ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. అలాగే రాయలసీమలో చైనా ప్రభుత్వం సహకారంతో చైనాకు చెందిన ఒక ప్రైవేటు పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయబోతున్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు రా మెటీరియల్ కోల్. ఇది కూడా ఖర్చుతో కూడుకున్నది. మన సింగరేణి కాలరీస్ వాళ్లు కోల్ యొక్క క్వాలిటీని ఇంప్రూవ్ చేస్తే చీపెస్ట్ పవర్‌ను ఉత్పత్తి చేసే అవకాశాలు వుంటాయని తెలియజేస్తున్నాను. ఇక హైడల్ ప్రాజెక్టుల గురించి చెప్పాల్సి వస్తే, గతంలో డ్యాముల నిర్మాణం జరిగినందు వల్ల హైడల్ పవర్ జనరేషన్ చక్కగా వుండేది. అయితే గత రెండు సంవత్సరాల నుంచి కొన్ని కారణాల వల్ల డ్యాములు రాకపోవడం, కెనాల్స్ డ్యామేజీ కావడం వంటి లోపాల మూలంగా హైడల్ ప్రాజెక్టులు రావడం లేదు. హైడల్ ప్రాజెక్టులకు సంబంధించి ఒకసారి క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంటు డెప్రిషియేట్ అయిన తర్వాత ఆల్‌మోస్ట్ పవరంతా కూడా జీరో కాస్ట్‌తో వస్తుంది. హైడల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి వున్న టెక్నికల్ ఇబ్బందులను తొలగించడానికి త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈవిషయంలో తాత్సారం చేయకుండా త్వరగా నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఎందుకంటే దాని ద్వారా మనకు పవర్ జీరో కాస్ట్‌తో వస్తుంది గనుక .

ఇకపోతే విండ్ పవర్ ప్రాజెక్టుల గురించి చెప్పాలి. విండ్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్న ఇండస్ట్రియలిస్టులకు గుజరాతు రాష్ట్రంలో సేల్స్ ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వడం జరుగుతోంది. మన రాష్ట్రంలో కూడా విండ్ పవర్ ప్రాజెక్టులు పెట్టే వారికి సేల్స్‌ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇవ్వడానికి సంబంధించి ఒక జీ.ఓ. జారీ చేసి వెంటనే ఒక మాసంలోపల దాన్ని విత్‌డ్రా చేశారు. విండ్ పవర్ ప్రాజెక్టులు కేపిటల్ ఓరియంటెడ్ ప్రాజెక్టులు కాబట్టి సేల్స్‌ట్యాక్స్ ఏదైనా మినహాయింపు ఇస్తే తప్ప అవి రావు.. విండ్ పవర్ ప్రాజెక్టులో ఫ్యూయల్ ఖర్చు ఏమీ వుండదు ఒక్క గాలి తప్ప . It is not only a national saving, but also global saving. స్టార్టింగ్‌లో ఎక్కువ ఇన్వెస్ట్‌మెంటు వుంటుంది, కనీసం సబ్సిడీస్ అయినా ఇస్తే బాగుంటుంది. గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి హైడల్ ప్రాజెక్టులు ఏమీ రావడం లేదు రాష్ట్రంలో, for name's sake, ఒకటో రెండో వస్తున్నాయి. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు చర్యలు తీసుకోవాలని ఈ సభాముఖంగా కోరుతున్నాను.

రాష్ట్రంలో ఇండస్ట్రీస్ నడవడానికి క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టులు చాలా ఇంపార్టెంట్. మన రాష్ట్రంలో ఎక్కడా దేశంలో లేని విధంగా క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టులు రావడానికి అవకాశాలు ఎక్కువగా వున్నాయి. దీని వల్ల ఇండస్ట్రీస్‌కు పవర్ తక్కువ ధరలో లభ్యం అయ్యే అవకాశం వుంది. అయితే ఈ ప్రాజెక్టుల విషయంలో బ్యూరోక్రసీ కొన్ని బ్రేకులు వేస్తోంది. ఈ ప్రాజెక్టులను అడ్డుకుంటే తీవ్రంగా నష్టపోవలసి వుంటుంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నేషనల్ కాంపిటీషన్ వల్ల, లిబరలైజేషన్ వల్ల విదేశీ వస్తువులు

చాలాచౌకగా లభ్యం అవుతున్నాయి. ఆ దేశాలలో పవర్ కాస్ట్ చాలా తక్కువగా వుంటోంది. క్యాప్టివ్ పవర్ ప్రాజక్టులకు బ్రేక్ వేయడం వల్ల మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ కుప్పకూలిపోయే ప్రమాదం వుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో స్పీడ్ బ్రేకర్స్‌ను బ్యూరోక్రసీ అప్లై చేస్తోంది. వాళ్లు ఉత్పత్తి చేసిన పవర్‌నే కొనాలి, వేరే వాళ్లు ఉత్పత్తి చేసిన పవర్‌ను తక్కువకు కొనరాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి ముఖ్యమంత్రిగారు, పవర్ మినిస్టర్‌గారు ఏవైనా మార్గాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మ.1.10

పవర్ చీప్‌గా ప్రొడ్యూస్ చెయ్యడానికి మార్గాలను ఏర్పాటు చేశారు. ఎక్కడయినా లూప్‌హోల్స్ ఉంటే వాటిని కట్ చేసి, పవర్‌ని అందచేయడం బ్యూరోక్రసీ వంతు. దానిని వారు పాటించకుండా బ్యూరోక్రసీ క్యాప్టివ్ పవర్ అనే బ్రహ్మాస్త్రం ఉపయోగించారు. ఎంత రేటయినా సరే, ఎలక్ట్రిసిటీ బోర్డ్ నుంచే పవర్ కొనాలి అని క్యాప్టివ్ పవర్ ప్లాన్స్‌ని బ్రేక్ చేశారు. దాని వల్ల రాష్ట్రంలో క్రొత్తగా పవర్ ఇండస్ట్రీస్ పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. క్యాప్టివ్ పవర్ ప్లాంట్స్ రెగ్యులేటరీ అథారిటీ వల్లనే క్లియర్ చేస్తామంటున్నారు. దానికి ఫ్యూయెల్ కొనడానికి ఎంట్రీ ట్యాక్స్ పెట్టారు.ఫ్యూయెల్ కాస్ట్ పెంచారు. క్యాప్టివ్ పవర్ ప్లాంట్స్ కు ఫ్యూయెల్ కాస్ట్ చీప్‌గా ఉంటే ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లోని ట్రాన్స్‌కో నుండి పవర్ ఎవరూ కొనరని దాని కాస్ట్‌ను పెంచేశారు. క్యాప్టివ్ పవర్ కాస్ట్ పెంచాలని సేల్స్‌ట్యాక్స్ ఎగ్జంప్షన్ విత్‌డ్రా చేశాయి. దాని వల్ల రు. 100 ఉండే సేల్స్ ట్యాక్స్ రు. 400 అయింది. అంటే 400 శాతం క్యాప్టివ్ పవర్ ప్లాంట్స్ మీద భారం పడినట్లు అయింది. బ్యూరోక్రసీ ఈ రకంగా చాలా చెడుగా, వక్ర మార్గాలను ఎడాప్ట్ చేస్తున్నారు. దీనిని పవర్ మినిస్టర్‌గారు దృష్టిలో పెట్టుకోవాలి. దీని వల్ల అల్టిమేట్‌గా ఇండస్ట్రీస్ కొలాప్స్ అవుతాయి. ఇండస్ట్రీస్ కొలాప్స్ అయితే రాష్ట్రానికి ట్యాక్స్ రూపంగా వచ్చే బెనిఫిట్స్ రావు. రాష్ట్రంలో ఇల్లీగల్‌గా పవర్ వాడడం జరుగుతున్నందున, రైతులకు సంబంధించి కొన్ని లక్షల మీటర్లను సప్లయ్ చేస్తున్నారు. రెవెన్యూ ఇంప్రూవ్ చెయ్యడానికి ముఖ్యమంత్రిగారు చక్కగా ఈ విధానం అమలు చేస్తే, దురదృష్టవశాత్తు కొన్ని మీటర్లు సరిగ్గా లేవు. ఎలక్ట్రానిక్ మీటర్స్‌కు ఒక లైఫ్ పీరియెడ్ ఉంటుంది. ఫారిన్ కంట్రీస్‌లో ఎలక్ట్రానిక్ మీటర్స్‌ను 5 సంవత్సరాలనో, 10 సంవత్సరాలనో లైఫ్ పెడతారు. రీప్లేస్‌మెంట్ విధానం ఉంటుంది. దురదృష్టం, ఇక్కడ అటువంటి విధానం లేదు. ఎన్ని సంవత్సరాలయినా అదే వాడుతూ ఉంటారు. మీటర్లు తప్పుగా చూపిస్తే, కన్స్యూమర్స్ మీదనే భారం పడుతుంది. మీటర్ రీప్లేస్ చెయ్యమంటే బ్యూరోక్రసీ తమ చుట్టూ వినియోగదారులను తిప్పుకుంటారు. కోర్టుకు పొమ్మంటారు. కోర్టుకు పోవడం అంటే బరియల్ గ్రౌండ్‌కి పోవడం అనే ప్రొవర్బ్ కూడా ఉంది. కొనిన సంవత్సరాల పాటు తిరగాలి. మనిషి తయారు చేసే ఎక్విప్‌మెంట్‌కు సర్టెన్ పీరియడ్ వరకూ లైఫ్ ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆ మీటర్లను రీప్లేస్ చెయ్యకపోతే, కన్స్యూమర్‌ను నానా హింసలు పెట్టడమే అవుతుంది. గత కొన్ని సంవత్సరాల క్రితం ఎన్.టి.పి.సి ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంట్రోల్‌లో పవర్ ప్రాజెక్ట్స్ వచ్చేవి. ఎందుకో అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల, మిగతా రాష్ట్రాలకు కూడా అక్కడి నుండి కోటా పోతున్నది. మన రాష్ట్రంలో గ్యాస్, ఫ్యూయెల్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అడ్వాంటేజ్‌గా తీసుకుని, ఆ అడ్వాన్‌టేజ్‌ని మిగతా రాష్ట్రాలకు కూడా పంచుతున్నది. మిగతా సౌత్ ఇండియాకు వాటా పోతుంది. తమిళనాడులో కూడా గ్యాస్ ఎవైలబిలిటీ ఉంది. కానీ అక్కడ నుంచి మనకు కోటా రావడం లేదు. ఇక్కడ ఉన్న సింగరేణి కాలరీస్ నుంచి కానీ, మిగతా పవర్ ప్రాజెక్ట్స్ నుంచి కానీ అంతకు ముందు ప్రభుత్వాలు ఒప్పుకోవడం వల్ల చాలా చీప్‌గా మిగతా రాష్ట్రాలకు పవర్ పోతోంది. దీనికి హద్దులు నిర్ణయించవలసిన అవసరం ఉంది. ఎక్కడ ప్రొడ్యూస్ అయ్యే పవర్‌ను అక్కడే సప్లయ్ చేసే విధంగా కేంద్రం నిర్ణయించాలి. ఏదో 10 శాతం 20 శాతం అంటే ఇవ్వవచ్చు కానీ మెజారిటీ పవర్ పోతోంది కనుక స్మాల్ క్వాంటిటీ మనకు ఇవ్వడం భావ్యం కాదు. దీనిని రెగ్యులేట్ చేస్తే ఎంతో పవర్ సేవ్ అయ్యే అవకాశం ఉంటుంది.

కెనాల్స్ గురించి డీప్‌గా మిత్రులు చెప్పారు. కొన్ని ఇర్రెగ్యులారిటీస్ ఉన్నవి మాత్రమే చెప్పదలుచుకున్నాను. వందల సంవత్సరాల క్రితం కట్టిన కెనాల్స్ ఉన్నాయి. హంద్రీ నది మీద ఆ రకంగా కట్టింది ఎప్పుడు పడిపోతుందోననే భయం ఉంది. కెనాల్ బ్రీచ్ అయితే ఎంతో పంట నష్టపోతాము. పంట నష్టమే కాకుండా కొన్నివేల మంది జనం కూడా చనిపోతారు. కెనాల్స్ బ్రీచ్ కావడం

ఎక్కువగా ఉంటోంది. కెనాల్స్ బ్రీచ్ అయితే పంట నష్టం చూస్తారు. ఒక్కొక్కసారి  నాలుగు నుండి అయిదు అడుగుల వరకూ మెట్ట పడుతుంది. ఇటీవల కర్నూలులో సుమారు 200 ఎకరాల నుండి 300 ఎకరాల వరకూ మెట్ట పడింది. దానికి కాంపెన్‌సేషన్ ఉండదు. రూల్స్ అప్లయ్ కావని ఇరిగేషన్ మినిస్టర్‌గారు అంటారు. ఫ్యాక్టరీల నుండి పొల్యూషన్ వస్తే కాంపెన్‌సేషన్ ప్రభుత్వం ఇవ్వాలని ఉంది. కెనాల్ బ్రీచ్ అయి, మెట్టపడితే రైతులకు కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. కెనాల్స్‌కు సరైన కన్‌స్ట్రక్షన్ లేక , కెనాల్ బ్రీచ్ అయితే కాంపెన్‌సేషన్ ఇవ్వకపోతే, రైతులు ఉరివేసుకునే పరిస్థితి వస్తుంది. కెనాల్స్ ద్వారా ట్రాన్స్‌పోర్టేషన్ విధానంకూడా అవలంభిస్తే బాగుంటుంది. కొనిన వందల, వేల సంవత్సరాల క్రితం కూడా కెనాల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఉండేది. ఈ విధానం చీప్ పడుతుంది. ఆ రకమైన పద్ధతులు చూడాలి. ఫ్యూయెల్ కంటే ఇది జీరో కాస్ట్ కనుక దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. తెలంగాణా నాయకులు తెలంగాణా గురించే ఎక్కువగా మాట్లాడతారు. మా కర్నూలు స్టేట్ క్యాపిటల్‌గా ఉండేది. హైదరాబాద్‌కు షిఫ్ట్ కావడం వల్ల, హైదరాబాద్ ప్రజలకు సకల సదుపాయాలు వచ్చాయి. ఏ ప్రాజెక్ట్ కావాలన్నా తెలంగాణాకు ప్రిఫరెన్స్ వస్తోంది. రాయలసీమలో శ్రీశైలం పవర్ ప్రాజెక్ట్ ఉంది. దాని నుంచి వచ్చే పవర్ మూడు నెలలు వచ్చేది రాయలసీమకయితే సంవత్సరం పాటు వస్తుంది. రాయల సీమ పవర్ రిక్వైర్‌మెంట్ ఒక్క శ్రీశైలం పవర్ ప్లాంట్ ద్వారా వచ్చేదే సరిపోతుంది. పవర్ కాస్ట్ కూడా ఆల్‌మోస్ట్ జీరో కాస్ట్ – రెండు పైసలు, మూడు పైసల కంటే రేటు ఉండదు. అటువంటి బెనిఫిట్ లేకుండా పోతుంది. ఎప్పుడూ తెలంగాణా గురించే మాట్లాడతారు. రాయలసీమను కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

(ఇంటరప్షన్)

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, ఆయన తెలంగాణా అంటూ చెప్పారు. .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వారి అభిప్రాయం వారు చెప్పారు. మంత్రిగారి సమాధానం తరువాత మీరు అడగండి.

శ్రీ డి. నాగేందర్ః చిన్న క్లారిఫికేషన్. పేజ్ 16 ఎనర్జీ డిమాండ్‌లో చూడండి. వారు తెలంగాణాకు సంబంధించిన ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. 1650 మెగావాట్లతో శంకరపల్లిలో ప్రాజెక్ట్‌కు ల్యాండ్ ఎక్వైర్ చేసుకున్నారు. 221 ఎకరాల ల్యాండ్. రు. 4.5 కోట్లు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో డిపాజిట్ చేశారు. ఇప్పటి వరకూ ఆ ప్రాజెక్టు లేదు. దానిని హైజాక్ చేసి విజయనగరం తీసుకుపోయారు. శంకర పల్లిలో ఆ ప్రాజెక్టు వస్తుందా, లేదా స్పష్టంగా చెప్పమనండి. తెలంగాణా అంటూ ఉసురెందుకు పోసుకుంటారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మంత్రిగారు వారి సమాధానంలో చెబుతారు. కుర్చోండి.  రాజయ్య గారూ మాట్లాడండి.

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ఈ రోజున మన దేశంలో కానీ రాష్ట్రంలో కానీ 70 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో నీటి వనరుల ప్రాజెక్టులు లేవు. వెనుకబడిన ప్రాంతం. నీటి వనరుల ప్రాజెక్టులను త్వరగా అమలు చెయ్యడంలో కాలయాపన జరుగుతోంది. ముఖ్యంగా మా ఖమ్మం జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతం ముఖ్యంగా గిరిజన ప్రాంతం. ఇక్కడ సాగునీటి వనరులు లేక చాలా ఇబ్బందిగా ఉంది.
మ.1.20

ముఖ్యంగా మోడెకుంట, కృష్ణాపురం దగ్గర, వాజేడు మండలం వద్ద ఎప్పుడూ బడ్జెటులో పెట్టి ఇస్తాము అంటారు.  35 గ్రామాలకు సంబంధించి 13 వేల ఎకరాలకు సాగులోకి ఉపయోగం అయ్యేది.  ఎందుకంటే పుచ్చలపల్లి సుందరయ్య గారు ఆంధ్రదేశంలో సమగ్ర నీటి పథకాలు అన్న అంశం పైన 35 సంవత్సరాల నాడు కాలి నడకన తిరిగి సర్వే చేసిన ప్రాజెక్టు.

మోడెకుంట వాగు, పాలెంవాగు, వెంకటాపురం అదే విధంగా గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం దుమ్ముగూడెం వద్ద అని ప్రభుత్వం చెబుతోంది. కాని గోదావరి నదిపై ఎత్తిపోతల పథకం దానికి సంబంధించి చూస్తే నా నియోజక వర్గం భద్రాచలం లో గోదావరి దగ్గర దుమ్ముగూడెం వద్ద ఎత్తిపోతల పథకం ప్రభుత్వం చేపడితే ఆ ప్రాంతం నుంచి గిరిజన రైతాంగానికి, ఇతర ప్రజలకు సాగునీటిని ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. గోదావరి నదిపై దుమ్ముగూడెం వద్ద ఎత్తిపోతల పథకం చేపడితే దుమ్ముగూడెం మండలంలో ఉన్న లోతట్టు గిరిజన ప్రాంతాలకు, పేద ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతాలకు, మొత్తం సాగు నీరు ఇచ్చిన తరువాత మిగతా చోట్ల ఇస్తే బాగుంటుంది. పెట్టిన పేరు దుమ్ము గూడెం. పోయేది
కృష్ణా జిల్లా సత్తుపల్లి ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేస్తున్నది ప్రభుత్వం. నా ప్రాంతంలో ముందు సాగు నీరు అందించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా సీలేరు నదిపై నేలకోట వద్ద ప్రాజెక్టు కట్టాలని సర్వే జరిగింది. మన రాష్ట్రానికి విద్యుత్తు సరఫరా చేసే పవర్ ప్రాజెక్టు ఉన్నటువంటి మోతుగూడెం హైడల్ ప్రాజెక్టు సాగునీటికి కడితే బాగుంటుందని ఆనాడు చింతూరు మండలం, నేలకోట దగ్గర సీలేరు నదిపై ప్రాజెక్టు కడితే చింతూరు, వి.ఆర్. పురం, కూనవరం మూడు మండలాల్లో రైతాంగానికి 27 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రయత్నం ఆనాడు జరిగింది. ఆనాటి నుంచి ఈనాటి వరకు అది జరగలేదు. అది కూడా ఈ బడ్జెటులో పెట్టాలని కోరుతున్నాను. అలాగే గుండ్ల వాగు ప్రాజెక్టు వాజేడు మండలంలో రు.9.00 కోట్లతో 15 సంవత్సరాల నాడు అక్కడ ప్రాజెక్టు చేపట్టారు. రు.9.00 కోట్లు వెచ్చిస్తే 9 సెంట్ల భూమి కూడా నీరు తడపలేని పరిస్థితి ఉంది. ఇప్పుడు నిధులు వెచ్చించారు. త్వరితగతిని గుండ్లవాగు ప్రాజెక్టు, మోడెకుంట వాగు ప్రాజెక్టు గాని, అదే విధంగా పాలెం వాగు ప్రాజెక్టు కాని, దుమ్ముగూడెం వద్ద ఎత్తిపోతల పథకం కాని నిర్మిస్తే ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకునే విధంగా ఉపయోగపడుతుంది. సీలేరు నదిపై నేలకోట వద్ద ఈ నాడు సర్వే చేసిన దానికి త్వరితగతిన అయ్యేదానికి చేయాలి.

గత సంవత్సరం నీరు మీరు దానిలో దుమ్ముగూడెం మండలంలో బోసివాగు ప్రాజెక్టుకు మొత్తం జిల్లా అధికార యంత్రాంగం సమస్తం ప్రయోగం చేసింది. బోసివాగు ప్రాజెక్టు కడితే దుమ్ముగూడెం మండలం, లచ్చిగూడెం ప్రాంతంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో సబరి, సీలేరు, చోకులేరు, గోదావరి నదిపైన అపారమైన నీటివనరులు మా భద్రాచలం ప్రాంతంలో ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయి. శాశ్వత నీటి వనరులు లేక రైతాంగం, గిరిజనలు, ఇతర ప్రజలు ఆర్థిక పరిపుష్టి లేని పరిస్థితిలో ఉన్నందున దానిని తీసుకోవలసిన అవసరం ఉంది.

విద్యుత్తు సమస్య. ఏ గంటలో కరెంటు ఉంటుందో, ఎప్పుడు పోతుందో ఏ రోజు ఉంటుందో ఏదీ గ్యారంటీ లేని పరిస్థితి ఉంది. ఇంటర్మీడియెట్, టెన్త్ క్లాసు పరీక్షలు జరుగుతున్నాయి. మొన్న ఆదివారం నా నియోజక వర్గంలోని ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ విజిట్ చేసినప్పుడు కరెంటు లేదు ఎట్లా చదువుకోమంటారు అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో కరెంటు పోతే ఏ రోజు వస్తుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. గ్యారంటీ లేని పరిస్థితి. మండల్ హెడ్ క్వార్టర్సులో సాయంత్రం 6 గంటలకు పోతే 9 గంటలకు ఇచ్చే పరిస్థితి ఉంటే – మండల్ హెడ్ క్వార్టర్సులో కూడా కరెంటు లేని పరిస్థితి. గిరిజన ప్రాంతాలలో వారం, పది రోజుల పాటు కరెంటు ఉండదు. విద్యుత్తు అధికారులు అక్కడకు పోయి పరిశీలించి కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. విద్యుత్ శాఖ మొత్తం అస్తవ్యస్తంగా ఉంది. విద్యుత్ సరఫరాను మెరుగుపరచే దానికి మండల్ హెడ్ క్వార్టర్స్‌లో సబ్‌స్టేషన్స్ కట్టి రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేయాలి. ఏజెన్సీ ప్రాంతాలకు, గిరిజన ప్రాంతాలకు ఇతర అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించడానికి శాశ్వతమైన నీటి ప్రాజెక్టులు చేపట్టాలని మీ ద్వారా మంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి:– అధ్యక్షా, ఈ ఇరిగేషన్ డిమాండ్స్ ద్వారా మా వెనుకబడిన రాయలసీమ ప్రాంతాల గురించి మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు రాయలసీమలో సాగునీటి వసతి సరిగా లేదు. రైతులకు ప్రతి సంవత్సరం ప్రతి కూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. చాలా వెనుకబడి ఉన్నారు. ఈ రోజు రాయలసీమలో ఫ్యాక్షనిజం పోవాలంటే, వెనుకబాటు తనం పోవాలంటే అక్కడ సాగునీటికి వసతులు ఎప్పుడు కల్పిస్తే అప్పుడే

రాయలసీమలో ఉన్న వెనుకబాటు తనం పోతుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా ఈ ఇరిగేషన్‌లో మా కర్నూలు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు ప్రభుత్వం ఎప్పుడైతే సత్వరమే పూర్తి చేస్తుందో అప్పుడే కృష్ణా జిల్లాతో సమానంగా మా రాయలసీమ జిల్లాలు ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు కర్నూలు జిల్లాలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు కెసి కెనాల్, తెలుగు గంగ, ఎస్ఆర్‌బి సి, హంద్రీ నీవా, గాలేరు-నగరి ఇలాంటివి ఉన్నాయి. ఏవీ కూడా ఇంకా పూర్తి స్థాయిలో రైతాంగానికి అందుబాటులోకి రాలేదు. ముఖ్యంగా మా ప్రాంతానికి అంతటికీ ఉపయోగపడేది కెసి కెనాల్. కెసి కెనాల్ క్రింద దాదాపుగా రెండు లక్షల ఎకరాలకు ఆథరైజ్డ్ నీళ్లు ఇస్తున్నాము. దాదాపు 60 వేల ఎకరాలకు అనాథరైజ్డ్‌గా రైతాంగం ఈ నీటిని వాడుకుంటూ ఉంది అన్న సంగతి మన అందరికీ తెలుసని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు కెసి కెనాల్ మోడరనైజేషన్ కోసం మొదట రు.550 కోట్లు మంజూరు చేసి జెబిసి సహాయంతో ఆళ్లగడ్డలో శంకుస్థాపన చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు దానికి రు.550 కోట్లతోబాటు అదనంగా రు.150 కోట్లు జత చేయడం జరిగింది. దాని ద్వారా 70 వేలఎకరాలకు ఏది టైలెండ్ ఉన్నదో కెసి కెనాల్ ద్వారా దానికి నీరు అందించాలని ఈ పథకం చేపట్టడం జరిగింది. మీకు జెబిసి వారు టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం పూర్తి చేయాలని చెప్పారు. దాని ప్రకారం పూర్తి చేస్తే మాకు ఎంతో ఉపయోగపడుతుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. దాని గురించి ఇప్పటికి కేవలం రు.280 కోట్లు మాత్రమే మనం ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా దాదాపుగా రు.753 కోట్లు ఖర్చు పెట్టవలసిందిగా మీ ద్వారా తెలియజేస్తున్నాను. దానితోబాటు ఈ రోజు ముఖ్యంగా రాయలసీమలో కర్నూలు, కడప జిల్లాల్లో ఎక్కువగా ఉపయోగపడేది తెలుగుగంగ పథకం. ఈ తెలుగుగంగ పథకం క్రింద 5 లక్షల 70 వేల ఎకరాలు సాగులోకి తీసుకురావాలని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్.టి. రామారావు గారు 1984 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేయడం జరిగింది. నిజంగా ఈ తెలుగు గంగ సత్వరమే పూర్తి అయితే మాత్రం మా రాయలసీమ జిల్లా అంతా ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడూ కూడా మర్చిపోలేరని తెలియజేసుకుంటున్నాను. తెలుగు గంగ క్రింద మొదటిగా రు.1650 కోట్లతో ఈ ప్రాజెక్టు కాస్ట్ పెట్టి ఆరోజు మొదలు పెడితే అదే ప్రాజెక్టు ఈ రోజు రు.2835 కోట్లకు పెరిగిపోవడం జరిగింది. ఇప్పటికి కేవలం రు.1450 కోట్లు మాత్రం ఖర్చు పెట్టామని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. కేవలం రు.1450 కోట్లు ఖర్చు పెట్టి ఇప్పటికి 41 వేల ఎకరాలకు నీరు అందించగలిగాము. ప్రతి సంవత్సరం కూడా బడ్జెటులో అతి తక్కువ డబ్బు కేటాయించడం వల్ల కేవలం 41 వేల ఎకరాలకు మాత్రం సాగునీరు అందిస్తున్నాము. 2002-2003 సంవత్సరంలో రు.24 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఆ రు.24 కోట్లు కేటాయించడంలో కూడా 39 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం బడ్జెటులో కేటాయించారు. ఇది నిజంగా చాలా అన్యాయం. కేవలం రు.24 కోట్లు అంటే అందులో కూడా డిస్ట్రిబ్యూటరీస్‌కు వచ్చేసరికి కేవలం 26 వేల ఎకరాలకు మాత్రమే వస్తుంది కాబట్టి నేను మంత్రి గారిని అడుగుతున్నాను. సంవత్సరానికి 40 వేల ఎకరాలు సాగులోనికి తెచ్చిన కూడా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలంటే ఇంకో 10, 15 సంవత్సరాలు పడుతుంది. అప్పటికి గాని ఈ ప్రాజెక్టు పూర్తి కాదు. కాబట్టి కనీసం సంవత్సరానికి ప్రతి బడ్జెటులో లక్ష ఎకరాలు సాగులోకి తీసుకు వచ్చే విధంగా నిధులు కేటాయించి ఈ ప్రాజెక్టును త్వరితంగా పూర్తి చేయాలని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

మ. 1-30

దీనితో బాటుగా ఎస్.ఆర్.బి.సి. వున్నది. అ రోజు ఎస్.ఆర్.బి.సి. ప్రాజెక్ట్ కాస్ట్ రూ. 1,979 కోట్లు అయితే ఇప్పటికి రూ. 979 కోట్లు ఖర్చు పెట్టినా, ఇప్పటి వరకు ఒక్క ఎకరానికి కూడా సాగు నీరు అందించ లేక పోతున్నందున అక్కడి ప్రజలు మాత్రం చాలా ఆందోళనగా వున్నారు. ముఖ్యంగా అక్కడ గోరుకల్లు రిజర్వాయర్ కట్టక పోవడం వల్ల ఈ ప్రాబ్లంను మనం ఎదుర్కోవలసి వస్తున్నది. మంత్రిగారికి కూడా దీని గురించి క్షుణ్ణంగా తెలుసు. దీని క్రింద ఔక్ రిజర్వాయర్ , గోరుకల్లు రిజర్వాయర్ వున్నాయి. ఔక్ రిజర్వాయర్ పనులు జరుగుతూ వున్నాయి. గోరుకల్లు రిజర్వాయర్‌ను కూడా సత్వరమే పూర్తి చేసి అక్కడి రైతాంగంలో వున్న అనుమానాలు తొలగించాలి. మీరు రిజర్వాయర్ ద్వారా గాకుండా బైపాస్ ద్వారానే నీరు ఇస్తాము

అంటున్నారు కాబట్టి ముందుగా రిజర్వాయర్ కడితే అక్కడ రైతాంగానికి ఉపయోగంగా వుంటుంది. బైపాస్ ద్వారా నీరు ఇస్తే అది కేవలం శ్రీశైలం డ్యామ్‌లో నీరు ఓవర్ ఫ్లో అయినప్పుడు మాత్రమే దాని ద్వారా నీరు వస్తుంది కానీ మిగతా టైమ్‌లో రైతాంగానికి నీరు వచ్చే అవకాశం లేదు కాబట్టి రిజర్వాయర్ పని సత్వరమే పూర్తి చేయవలసిందిగా కోరుకుంటున్నాను. అదే గాకుండా రాయలసీమలో వున్న హంద్రీ-నీవా, గాలేరు-నగిరి ప్రాజెక్టు పనులు సత్వరమే పూర్తి చేయాలి. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ఇంతవరకు సాగు నీటి వసతి లేదు. హంద్రీ-నీవా, గాలేరు-నగిరి ప్రాజెక్టు పనులు చేయడం వలన చిత్తూరు జిల్లా ప్రాంతానికి కూడా సాగు నీరు అందించిన వారవుతారని మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్‌తో బాటుగా మేజర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కుకుడా బడ్జెట్‌లో కొంత కేటాయించవలసి వున్నది. ఈ రోజు మైనర్ ఇరిగేషన్‌కు రూ. 236 కోట్లు పెట్టారు. దానిలో రూ. 194.13 కోట్లు వర్క్సుకు పెట్టారు. మిగతాది ఎ.పి.ఎస్.ఐ.డి.సి.కి, రూ 10 కోట్లు, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌కు మిగతా ఎమవుంట్ కేటాయించారు. మైనర్ ఇరిగేషన్ ఈ రోజు చాలా ముఖ్యం. సాగు నీరు కెనాల్స్ లేని చోట్ల ఈ మైనర్ ఇరిగేషన్ ద్వారా రైతులు ఉపయోగ పడుతున్నారు కాబట్టి దీనికి కూడా ఇంకా కొంత బడ్జెట్‌ను కేటాయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా కర్నూలు జిల్లాలో 150 మైనర్ ఇరిగేషిన్ ట్యాంక్స్ వున్నాయి. దానిలో ఎ.పి.ఆర్.పి. క్రింద ఇంకా ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. ఎ.పి.ఆర్.పి. క్రింద చేరని 28 ట్యాంక్స్ ఇంకా వున్నాయి కాబట్టి ఆ 28 ట్యాంక్స్‌ను కూడా ఎ.పి.ఆర్.పి. క్రింద చేర్చి వాటికి కూడా నిధులు మంజూరు చేయాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో ఒక్కిలేరు వున్నది. దీనికి రూ. 50,00,000 మేరకు నిధులు మంజూరు చేసి దీని మీద ఆనకట్ట కట్టి చెక్‌డ్యామ్స్ కట్టడం వలన దాదాపు 3 వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం వున్నది. దానితో బాటుగా అహోబిళం దగ్గర మఠంవారి చెరువు వున్నది. దానిని కూడా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద టేకప్ చేస్తే దానికి ఇంకా 2 వేల ఎకరాలు అదనంగా చేరే అవకాశం కూడా వున్నది కాబట్టి వీటన్నిటి మీద దృష్టి పెట్టవలసిందిగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎర్ర నారాయణ స్వామి(తాడేపల్లిగూడెం):- అధ్యక్షా, నీటి పారుదల డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నీటి విలువను కాపాడవలసిన అవసరం ఎంతైనా వున్నది. ప్రతి నీటి బొట్టుకు ఈ నాడు విలవ పెరిగింది. ప్రకృతిలో మార్పులు రావడం వలన వర్షాలుతగ్గి రైంతాంగానికి చాలా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా 1480 టి.ఎం.సి. గోదావరీ నదీ జలాలను మన ఆంధ్ర రాష్ట్రానికి కేటాయిస్తే అందులో 500 టి.ఎం.సి.ల నీటినే మనం సద్వినియోగం చేసుకుంటున్నాము. సుమారుగా 1000 టి.ఎం.సి. నీరు సముద్రంలోనే వృధాగా పోతున్నందున ఆ నీటిని కూడా మనం సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ సందర్భంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు గోదావరీ వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అథారిటీతో బాటు గోదావరి నది మీద రిజర్వాయర్ లేక పోవడం వలన గోదావరీ నదీజలాలన్నీ బే ఆఫ్ బెంగాల్‌లో కలిసిపోతున్నాయి. వృధాగా సముద్రంలో కలిసే ఈ గోదావరీ నదీ జలాలను సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. పోలవరం ప్రాజెక్టును నేషనల్ ఎయిడెడ్ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టాలని గౌరవనీయ ఇరిగేషన్ శాఖా మాత్యులుగారికి మనవిచేస్తున్నాను. స్వతంత్రం వచ్చిన తరువాత భాక్రానంగల్ ప్రాజెక్టు తప్ప అక్కడ ఏ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా శాంక్షన్ చేయలేదు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కట్టినా, పోలవరం ప్రాజెక్టు కట్టినా సరిపడ్డ నీరు గోదావరిలో వున్నది. రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో ఏ విధంగా అభివృద్ధి కాని ప్రాంతాలు వున్నాయో అదే విధంగా విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా ఈ నాలుగు వెనుకబడిన జిల్లాలు. ఈ వెనుకబడిన జిల్లాలలో సుమారుగా 7,50,000 ఎకరాలకు నీరు ఇవ్వడానికి ఈ పోలవరం ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. ఇదే గాకుండా 720 మెగావాట్స్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి ఎంతో అవకాశం వున్నది. దీనిని ప్రధాంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచంచాలి. 720 మెగావాట్స్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందంటే ఈ హైడల్ ప్రాజెక్టు వలన తక్కువ ఖర్చుతో

ఎక్కువగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవకాశం వున్నది. మనకున్న అన్ని వనరుల కన్నా ఈ హైడల్ ప్రాజెక్టు చేపట్టినట్లయితే 720 మెగావాట్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే అవకాశం వున్నది. 1998-99వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు సాధన సమితికి నేను కన్వీనర్‌గా వున్న సందర్భంగా అనేకసార్లు రిప్రజెంటేషన్ చేసినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే బచావత్ అవార్డ్ 2000 సంవత్సరానికి పూర్తి అవుతుంది కాబట్టి 2000 సంవత్సరానికి ముందు పోలవరం ప్రాజెక్టు చేపట్టినట్లయితే కృష్ణా జలాలు వున్న మన నీటిని 35 టిఎంసి కి తగ్గించే అవకాశం వున్నది.

మ.1.40

2000 సంవత్సరం తరువాత పోలవరం ప్రాజెక్టును మనం టేకప్ చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. రెండువేల సంవత్సరం అయిపోయింది, బచావత్ కాలపరిమితి కూడా అయిపోయింది. అందువల్ల పోలవరం ప్రాజెక్టును వెంటనే కేంద్రప్రభుత్వపు ఎయిడెడ్ ప్రాజెక్టుగా చేపట్టడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు కృషిచేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రధానంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, కృష్ణా జిల్లాలలోని మెట్టప్రాంతాలకు నీరు యివ్వడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్ట్ రైట్ కెనాల్ ద్వారా పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు నీరు యివ్వడానికి వీలవుతుంది. కృష్ణా జిల్లాకు 80 టియంసి నీరు యివ్వడానికి వీలవుతుంది. తెలంగాణా ప్రాంతంలోని యిచ్చంపల్లి ప్రాజెక్టును టేకప్ చేయవలసిన అవసరం వుంది. దానితోబాటు పోలవరం ప్రాజెక్టును చేపడితే పై న పేర్కొన్న నాలుగు జిల్లాలలోని మెట్టప్రాంతాలకు నీరు యివ్వడానికి వీలుపడి, ఆ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు మధ్య వున్న కొల్లేటి సరస్సు ఆక్రమణలకు గురి కావడం వల్ల , అక్కడ చేపల చెరువులను యధేచ్ఛగా తవ్వడం వల్ల , ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించి పెద్ద పెద్ద చేపల చెరువులను తవ్వడం వల్ల కొల్లేటి నీరు కలుషితం అవుతోంది. కొల్లేటికి వున్న ఛానల్స్‌ను, మురుగు కాల్వలను తవ్వవలసిన అవసరం వుంది.

// బెల్ //

అందువల్ల కొల్లేరులోకి తమ్మిలేరు, బుడమేరు, రామిలేరు మొదలైనవి వచ్చి, కొల్లేరు నుండి ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలిసే అవకాశం వుంది. కొల్లేరు దగ్గర చేపల చెరువులను యధేచ్ఛగా త్రవ్వడం వల్ల ముంపు వచ్చే ప్రమాదం వుంది. ఆ ప్రమాదాన్ని నివారించడం కోసం యిరిగేషన్ ఛానల్స్, మురుగుకాల్వలు తవ్వవలసిన అవసరం వుంది. ఆ ప్రాంతంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంపై వుందని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఇంకా మాట్లాడవలసిన వారు చాలా మంది వున్నారు. నేను హౌస్‌ను రేపటికి వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి మరునాడు అనగా 15.3.02 న ఉదయం గం. 8. 30 ని. లకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం గం.1. 43 ని. లకు వాయిదాపడింది. )